ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

22-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 292, పేజీలు : 10+4 వెల : 6.50

స్టేషన్‌లోకి దూసుకొచ్చిన గూడ్స్ రైలు, ముగ్గురి మృతి 5లో
ప్రియురాలిని చంపి ముక్కలు చేసిన శాడిస్టు



మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

# 'పెద్దల'పై ఇడి వల

## ఇంకా తొలగని 'చీకట్లు'!

### క్యాసినో కేసులో మంత్రి తలసాని పిఎ హరీష్, ఆడిటర్ బుచ్చిరెడ్డిని ప్రశ్నించిన అధికారులు


బుచ్చిరెడ్డి


హరీష్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ వాసి చీకోటి క్యాసినో వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణ కొనసాగు తూనే వుంది. నాలుగు నెలల క్రితం ఒక దఫా విచారణ చేబట్టిన ఈడీ మలిదఫా విచారణ వారం రోజుల క్రితం మొదలు పెట్టడం తెలిసిందే. మలిదఫాలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు మహేష్ యాదవ్, ధరేంద్ర యాదవ్‌లతో పాటు టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, నిర్మాత చార్మీ కౌర్‌లను ఈడీ విచారించింది. దీని తరువాత టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణకూడా విచారణకురాగా ఆయన ఈడీ కార్యాలయానికి రాగానే తీవ్ర అస్వస్థతకు లోనవడంతో ఆసుపత్రిలో చేరారు. ఇక ఈ విచా రణలో భాగంగా సోమవారంనాడు ఈడీ విచారణకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిఎ హరీష్‌తో పాటు వ్యాపార వేత్త, ఆడిటర్ బుచ్చిరెడ్డిలు హాజరయ్యారు. ఇందులో హరీష్‌ను ఏడు గంటల గంటల పాటు విచారించిన ఈడీ బుచ్చిరెడ్డిని ఐదు గంటల పాటు అనేక అంశాలపై ప్రశ్నించారు.

చీకోటి క్యాసినో వ్యవహారంలో ఈడీ విచారణ ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. గత జూలై నెలలో ఈ వ్యవహారం వెలుగు చూడగా దీనిపై వెంటనే రంగంలో దిగిన ఈడీ మొదట చీకోటి ప్రవీణ్‌ను ఆ తరువాత అతని మిత్రుడు వ్యాపారి మాధవరెడ్డిలను, వారి అనుచరులను విచారించడం తెలిసిందే. ఈ సందర్భంగా వీరందరి బ్యాంకు ఖాతాలను, వ్యాపార లావాదేవీలను, వ్యాపారాల వివరాలను ఈడీ అధికారులు పరిశీలించారు. ఈ విచారణ అప్పట్లో రెండు వారాల పాటు సాగింది. దీని తరువాత క్యాసినో వ్యవహారంలో ఈడీ విచారణ ఆగింది. దీంతో ఈ విచారణ ముగిసిందని అందరు అనుకుంటున్న తరుణంలో వారం రోజుల క్రితం రెండవ దఫా విచా రణ మొదలయ్యింది. మలిదఫా విచారణలో ఈడీ అధికారులు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను టార్గెట్ చేసినట్లుగా కనిపిస్తోంది. మొదట ఆయన సోదరులను ఆ తరువాత పిఎను విచారించడం ఇందులో భాగంగానే కనిపిస్తోంది, తలసాని సోదరులను తొమ్మిది గంటల పాటు విచారించగా సోమవారం నాడు ఆయన పిఎ హరీష్‌ను ఏడు గంటల పాటు విచారించారు. హరీష్‌విచారణలో ఈడీ అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించినట్లు సమాచారం. ఉదయం 11 గంటలకు విచారణకు వె ళ్లిన హరీష్ సాయంత్రం ఆరు గంటలకు ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు. ≫2


సోమవారం సిఎస్ సోమేష్‌కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు రేవంత్, భట్టి తదితరులు

# ధరణి వద్దు.. పాత పద్ధతే ముద్దు

### పోడు భూములకు పట్టాలివ్వాలి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్

**హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధరణిని రద్దు చేసి పాత పద్ధతి తీసుకురావాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌తో టి కాంగ్రెస్ నేతలు భేటి అయ్యారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు సీతక్క, వర్కింగ్ ప్రసిడెంట్‌లు అంజన్‌కుమార్ యాదవ్, మహేష్‌కుమార్‌గౌడ్, అజారుద్దిన్, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, మాజీ మంత్రులు నాగం జనార్థన్‌రెడ్డి, చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, ప్రసాద్‌కుమార్, మాజీ ఎంపిలు బలరాం నాయక్, మల్లురవి, రాములు నాయక్‌లతో పలు వురు నేతలు పాల్గొన్నారు. నిషేదిత జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల సమస్య పరిష్క రించాలన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. అసైన్డ్ భూములకు అర్హులకు పట్టాలు ఇవ్వాలన్నారు. కౌలురైతుచట్టాన్ని అమలు ≫2



## 26న శశిధర్ బిజెపిలోకి

**బేగంపేట నవంబరు 21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసారని, పార్టీ కోసం పని చేస్తున్న వారిని పట్టించుకునే వారే లేరని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రిశశిధర్ రెడ్డి అన్నారు.సోమవారం బేగంపేట లోని తన కార్యాలయంలో నియోజవర్గానికి చెందిన సీనియర్లు,మైనారిటీ నేతలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తాను కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరేందుకు ఎందుకు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో ఆయన వారికి వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్‌ను ఢీ కొనే సత్తా భారతీయ జనతా పార్టీకే ఉందని మర్రిశశిధర్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఢిల్లీ వెళ్లిన ≫2

## సిట్ విచారణపై తొలగిన ఆంక్షలు

### ఫాంహౌస్ కేసులో లాయర్ శ్రీనివాస్‌ను సుదీర్ఘంగా విచారించిన అధికారులు

### హాజరుకాని బిఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిల మధ్య రాజకీయంగా యుద్దానికి దారితీసిన మొయినాబాద్ ఫాం హౌస్ కుట్ర కేసులో సోమవా రం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిట్ నుంచి నోటీసులు అందుకున్న నలుగురిలో కరీంనగర్‌కు చెందిన న్యాయవాది పోలీసుల విచారణకు హాజరు కాగా మిగతా ముగ్గురు బిఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్‌లు గైర్హాజర్ అయ్యారు. కాగా న్యాయవాది శ్రీనివాస్‌ను సిట్ అధికారులు ఎనిమిది గంటలకు పైగా విచారించారు. మంగళవారం కూడా విచారణకు రావాలని సిట్ అధికారులు శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణకు సంబంధించి సిట్‌పై హైకోర్టు విధించిన ఆంక్షలను సుప్రీం కోర్టు సోమవారం కొట్టివేసింది. సిట్ విచారణకు ఎలాంటి ఆంక్షలు వుండబోవని, హైకోర్టు పర్యవేక్షణలో సాగుతుందని పేర్కొంది. మరోవైపు ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను కూడా సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది.
రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణ వేగం పుంజుకుంది. గత నెల 26వ తేదీన శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎం ఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డికి ≫7

# ఇండోనేసియాలో భారీ భూకంపం



### 160 మంది పైగా మృతి

### కుప్పకూలిన వేలాది ఇళ్లు

### 13 వేల మందిని తరలించిన అధికార యంత్రాంగం

**జకార్తా, నవంబరు 21:** ఇండోనేషియాను భారీ భూకంపం వణికించింది. తీవ్రస్థాయిలో చెలరేగిన భూప్రకంపనలు వందలమందిని పొట్టనపెట్టుకున్నాయి. వెయ్యిమందివరకూ గాయాలపాలయ్యారు. ఒక్కసారిగా ఇండోనేసియా మొత్తం భూకంపం ధాటికి వణికిపోయింది. భూప్రకంపనల కారణంగా మృతుల సంఖ్య పెరుగుతోంది. 162 మంది చనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉంది. మరో 326 మందికి తీవ్రగాయాలయ్యాయి. అనధికారిక లెక్కలప్రకారంచూస్తే వెయ్యిమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొంతమంది ఇళ్ల శిథిలాలకిందనే కొట్టుమిట్టాడుతున్నారు. భూకంపం ధాటికి వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. జావా సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. జావాలో భూకంప తీవ్రత 5.6గా నమోదయింది. భూకంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ మృతులసంఖ్య ఒక్కసారిగాపెరిగిపోయింది. క్షతగాత్రుల సంఖ్యకూడా అధికంగానే ఉందని ఉపద్రవ నివారణ సంస్థ చీఫ్ జావా గవర్నర్ రిద్వాన్ కమిల్ వెల్లడించారు. సియంజురును భూకంప కేంద్రంగా గుర్తించారు. కొద్ది రోజుల క్రితమే ఇండోనేషియాలోని బాలి ప్రావిన్స్‌లో జి-20 సదస్సు జరిగిది. ఇప్పుడదే ఇండోనేషియా రాజధాని జకార్తాలో భూకంపం కారణంగా విధ్వంసం జరిగింది. పలు భవనాలు నేలమట్టమయ్యాయి.
భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇండోనేషి యాలో కీలకపట్టణాలైన జావా, సియంజురు శిథిలాల దిబ్బగా మారిపోయాయి. వందలు కాదు, వేల సంఖ్యలో భవనాలు నేలమట్టం అయి నట్లు చెబుతున్నారు. దీంతో ఎటు చూసినా గాయపడ్డవారే కనిపిస్తున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడడానికి సహాయక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గత ఫిబ్రవరిలో కూడా ఇండోనే షియాలో భూకంపం వచ్చింది. అప్పుడు 6.2తీవ్రత నమోదయింది. ≫2





సోమవారం నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధనలో వార్త సిఎండి డా.గిరీష్ కుమార్ సంఘీకి జ్ఞాపికను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు

# వైశ్యులు అన్నిటా ముందంజ

- రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు
- వైశ్య ఉపకులాలన్నీ సంఘటితం కావాలి
- వైశ్య మహిళలు విద్యారంగంలో మరింత ఎదగాలి
- రోశయ్య వంటి మాజీ సిఎంలు వైశ్యులే
- నందిగామ సభలో 'వార్త' సిఎండి డా. గిరీష్ కుమార్ సంఘీ

**నందిగామ (విజయవాడ), నవంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో అత్యంత పటిష్టమైన నిర్ణాయాత్మకశక్తిగా ఆర్యవైశ్య జాతి ఉందని అఖిల భారత వైశ్య సమాఖ్య అధ్యక్షుడు,వార్త దిన పత్రిక ఎండీ,మాజీ ఎంపీ గిరీష్‌కుమార్ సంఘీ వ్యాఖ్యానించారు. వైశ్యులు ఒక కులం కాదని సనాతన ధర్మాన్ని అనుసరించి నాలుగు వర్ణాల్లో అత్యంత శ్రేష్ఠమైన జాతి అన్నారు.ఏ రంగంలో నైనా వైశ్యులు విజయవంతం కాగలరన్నారు. ధైర్య సాహసాల్లోను వారు సమర్థవంతులన్నారు.స్వాతంత్ర్యోద్యమంలో వైశ్యులు క్రియాశీలంగా,ధైర్యవంతులు మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.వైశ్యజాతిలో ఉన్న 400కులాలు ఒక్కటిగా సంఘటితం కావాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల 102వ కార్తీక వనసమారాధనలో అంతర్జాతీయంగా జరిగిన శతాధిక సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన కుంచం లక్ష్మీనారాయణ,పారేపల్లి సాయిబాబా అధ్యక్షతన వ్యవహరించిన సభలో ఉత్తేజపూరిత ప్రసంగం చేస్తూ తనకు ఈ ఉత్సవంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. హైదారాబాద్‌లో లభించని సంప్రదాయక భోజనాన్ని ఈ వనసమారాధనలో తిన్నందుకు ఆనందంగా ఉందన్నారు.రాజకీయాల్లో వైశ్యులు వెనుకబడుతున్నారన్నది నిజం కాదన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడీనుంచి బ్రిటన్‌ప్రధాని వరకు వైశ్య జాతికి చెందిన వారెనన్నారు.కేంద్ర మంత్రులు అమిత్‌షా, పియూష్ గోయిల్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో సహా పలువురు వైశ్యజాతివారు రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీని వైశ్యునిగా అంగీకరించామని,ఆయన వైశ్య ఉప కులమైన గాంధీకు చెందిన వారన్నారు.ఆర్థిక రంగాల్లో వైశ్యులు యుక్తిగా వ్యవహరిస్తారన్నారు.రూపాయిస్తే రెండు రూపాయలు చేస్తారన్నారు.వైశ్యులు ఒక ప్రణాళికను అనుసరించి ఆర్థిక వ్యవస్థను నిర్వహిస్తారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా 16 ఏండ్లు వైశ్యజాతి రత్నమైన రోశయ్య పనిచేశారన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించారన్నారు.ఈ రంగానికి నువ్వు పనికిరావని వైశ్యులంటే ఆ రంగంలో వారు రాణించి చూపిస్తారన్నారు. తాను వార్త దిన పత్రిక పెట్టినప్పుడు అనేక మంది వెనక్కిలాగారన్నారు.తన మిత్రుడైన నిబద్ధత,నిజాయితీ కలిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో పాదయాత్ర చేస్తే యాత్రకు ఆరంభం నుంచి చివరివరకు తామే అండగా నిలిచి ముందుకు నడిపించామన్నారు. రాజకీయాల్లో డైనమిక్ లీడరును రాజశేఖరరెడ్డిలో చూసానన్నారు. ఆయన మరణం దురదృష్టకరమన్నారు.చంద్రబాబు తనకు మిత్రుడేనన్నారు.వైశ్యులు తాము ఎవ్వరికీ తక్కువ కాదనే భావనతో ,కొన్ని అంశాల విషయంలో ధైర్యంగా వ్యవహరించాలన్నారు ఇది రిస్క్ అనుకునే అంశాల్లోను వైశ్యులు ముందుకు రావాలన్నారు.వైశ్యులు జీవితంలో దెబ్బతిన్నప్పుడు అవసరమైతే పల్లెటూరుకు వెళ్లి కిళ్లీ కొట్టు పెట్టుకుని జీవిస్తారన్నారు.నందిగామకు తాను బిజి షెడ్యూల్‌లో రావడానికి గల కారణంగా స్థానిక శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండి తోక అరుణ్‌కుమార్ అన్నారు.వైశ్యులు ఆడపిల్లలు విద్యారంగంలో రాణించాలన్నారు.ఒక ఇంట్లో ఒక ఆడపడుచు చదువుకుంటే ఆ ఇంటిలోని మారుతుందన్నారు. క్రీడా రంగంలోను వైశ్యులు రాణించాలన్నారు.దీని వలన మనలో సమర్థవంతంగా రిస్క్ చేయగలమన్నారు. క్రీడల వైపుకు వైశ్యుల పిల్లలను ఆకర్షింప చేయాలన్నారు.వైశ్యులు బంగారంపై పెట్టుబడి ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారన్నారు.దానికి బదులు భూమి మీద పెట్టాలన్నారు.తాను సంఘీనగర్‌లో రూ.అయిదు వేలకు కొన్న భూమి రూ.50 కోట్లు పలుకుతుందన్నారు.కొంతకాలం కితం బంగారం తులం ధర రూ.500లపైన ఉంటే ఇపుడు రూ.50000 ఉందన్నారు.ఇది పెద్దగా పెరిగిన పెట్టుబడి కాదన్నారు.అదే భూమిపై పెట్టుబడి ఉంటే రూ.కోట్లు పలికేదన్నారు.ఈ విషయంలో వైశ్య ఇంటి ఆడపడుచులు తమ భర్తలచేత భూమిపై పెట్టుబడి పెట్టించాలన్నారు.ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి అయిదారు ఎకరాల భూమి ఉండాలన్నారు.ఆయా కీలక పదవుల్లో ఉన్న వారు వైశ్య ఉపకులాల వారితో లింక్ పెట్టుకుంటున్నారు. వైశ్య ఉపకులాలన్నీ ఒక వేదికపైకి రావాలన్నారు. వైశ్యులు సామాజిక సేవారంగాల్లో అత్యంత ఉదారతతో వ్యవహరిస్తారన్నారు.వారు దాన ధర్మాలకు వెనుకంజ వేయరన్నారు.ఈ విషయాన్ని పురాణాలు,ఇతిహాసాల్లో వైశ్యధర్మాన్ని ప్రస్తుతంగా వివరించారన్నారు.నందిగామ ఆర్యవైశ్యహాస్టల్ పునర్ నిర్మాణానికి తద్వారా వైశ్య విద్యార్థులకు విద్యారంగం మంచి జరగడానికి తగిన సహకారం అందిస్తానన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అభ్యర్థనను అనుసరించి నందిగామ వైశ్య హాస్టల్ నిర్మాణానికి సహకరిస్తానని పునరుద్ఘాటించారు.శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్‌ను ఆయన విశిష్ట వ్యక్తిగా అభివర్ణించారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ వైశ్యులు రాజకీయాల కతీతంగా సంఘటితంగా ఉండాలన్నారు.నందిగామ ఎంఎల్ఏ,ఎంఎల్‌సిల అభ్యర్థనను అనుసరించి స్థానికంగా వైశ్య అతిథిగృహ నిర్మాణం,ఇతరాలల్లో సహకరిస్తానన్నారు. ఎంఎల్‌ఎలు మద్దాలి గిరిధర్‌రావు,ఎంఎల్‌సి పోతుల సునీత భర్త పోతుల సురేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీరాంరాజగోపాల్(తాతయ్య),ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్,సమాచార చట్టం కమీషనర్ రేపాల శ్రీనివాసరావు,పర్యావరణశాఖ చైర్మన్ గుబ్బాచంద్రశేఖర్,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్,అన్నదాత(ప్రాస)సమితి,పూర్వపు ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య,చలనచిత్ర నటులు పృథ్వీ, నూరు శ్రీనివాస్, కవిత, సుహాసిని,సినీ నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ,సముద్రాల మధు,పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షుడు రామారావు సీతారామ్,ఆర్యవైశ్య సంఘం నాయకులు అనుమోలు పార్థసారధి,సూరే రాంబాబు,వల్లా వెంకటనర్సయ్య, తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో గిరిష్‌సంఘీని ఉత్సవ నిర్వాహకులు బాలత్రిపుర ఆర్యవైశ్య సంఘం పక్షాన డిప్యూటీ స్పీకరు కొలగట్ల వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. సంబరాల సందర్భంగా పలు కళా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** రాష్ట్రంలో రోజురోజుకు చల్కితీవ్రతపెరుగుతున్నది. రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలితో వణికిపోతున్నారు. సోమవారం తెల్లవారుజామునఉమ్మడి మెదక్ జిల్లాలో 8.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అడవుల నిలయమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్‌లో 9.3 డిగ్రీలు,ఆదిలాబాద్‌లో 9.4,మంచిర్యాల 13.4,నిర్మల్ జిల్లాలో 13.5 డిగ్రీలఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 9డిగ్రీలునమోదైంది. రానున్న రెండు రోజుల్లో రాత్రిపూట చలి మరింత పెరుగుతుందని వాతా వరణ శాఖ వెల్లడిచింది. ఆదిలాబాద్,నిర్మల్,నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రత 10 డిగ్రీలలోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నం. SE/TW/HYD/17 to 19/2022-23 తేదీ: 18.11.2022
పనుల సంఖ్య (3). పనిపేరు: నాగర్‌కర్నూల్‌లో పాడర (గ్రా & మం) వద్ద ZPHS మరియు MPPS కు మేజర్ మరియు మైనర్ మరమ్మతులు, విద్యుద్దీకరణ, త్రాగునీరు, భోజనశాల వగైరాలకు మన ఊరు మన బడి కార్యక్రమం ప్రత్యేక మరమ్మతులు. మెదక్‌లో TTWRS బాలుర నర్సపూర్ (గ్రా & మం) స్కూల్ బ్లాక్ GF మరియు FF వద్ద టాయిలెట్ బ్లాక్‌కు మరమ్మతుల ఏర్పాటు. మొత్తం ధర : రూ.52.33 లక్షలు. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 22.11.2022 మరియు ముగింపు తేదీ: 30.11.2022 మ.3.00గం.వద్ద. తదుపరి వివరాలు @https://tender.telangana.gov.in// ఫోన్ నం. 9492770365.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు.
DIPR.No.2347-DP/CL/Advt/1/2022-23 తేదీ: 21.11.2022

# పాత పద్ధతే ముద్దు

≫ చేసి, కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. టైటిల్ గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భూమి, వ్యవసాయం, రైతుల సమస్యలపై సిఎస్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రైతుల కష్టాలను సిఎస్‌కు వివరించామన్నారు. కూర్చోవడానికి సచివాలయం లేదు, కలవడానికి సిఎం లేదు అన్నారు. వివిధ సామాజిక వర్గాల సమస్యలపై కొట్లాడుతున్న సంఘాలకు ఎనిమిదేళ్లుగా సిఎం దర్శనం కలగలేదన్నారు. సిఎం ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్నది ప్రభుత్వం కాదన్నారు. సిఎం ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు కంపెనీలకు ధారదత్తం చేశారన్నారు. వ్యక్తులు ఆస్తుల వివరాలు సమచారం రహస్యంగా ఉంచాలన్నారు. కానీ ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు చేతుల్లోకి వెళ్లి దుర్వినియోగం అవుతుందన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని సిఎస్‌కు వివరించామన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావాలన్నారు.

# బిజెపిలోకి

≫ మర్రి శశిధర్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమీత్ షా తో భేటి అయిన విషయం తెల్సిందే.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది లేదన్నారు. టిఆర్ఎస్‌ను ఎదుర్కోవాలంటే బలమైన జాతీయ పార్టీ బిజెపినే అని ఆయన అన్నారు. ఈ నెల 25 లేదా 26 వ తేదీల్లో తాను ఢిల్లీలో బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు.తన నిర్ణయాన్ని ప్రజలకు వివరించడం కోసం తార్నాకలోని తన నివాసంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.



గోవాలో జరుగుతున్న 'ఇఫి' చిత్రోత్సవాలలో సోమవారం కళాకారులను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# 'పెద్దల'పై ఇడి వల

≫విచారణ సమయంలో హరీష్ బ్యాంకు లావాదేవీలను ఈడీ అధికారులు తెప్పిం చుకుని పరిశీలించినట్లు తెలిసింది. ఇదే సమయంలో చీకోటి శ్రీనివాస్, మాధవ రెడ్డిలతో వున్న పరిచయాల గురించి కూడా ప్రశ్నించినట్లు సమాచారం. తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు వారి సోదరులతో వున్న పరిచయాలు, వారితో కలిసి ఏదైనా వ్యాపార లావాదేవీలు నిర్వహించారా...? అనే విషయాలను కూడా హరీష్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. ఈడీ అధికారుల ప్రశ్నలకు హరీష్ కూడా ఎలాంటి బెరుకు లేకుండా తనదైనశైలిలో సమాధానాలు చెప్పారని తెలిసింది. విచారణ తరువాత హరీష్ ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చినా ఎవరితో మాట్లాడకుండా వెళ్లిపోయారు.కాగా హరీష్‌ను విచారించిన సమయంలోనే ఈడీ అధికారులు ఇదే కేసులో వ్యాపారవేత్త, ఆడిటర్ బుచ్చిరెడ్డిని విచారించారు. చీకోటి ప్రవీణ్, మాధవ రెడ్డిలకు బుచ్చి రెడ్డి చాలా సన్నిహితుడు కావడం గమనార్హం. ఇంతకు ముందు ఒకసారి బుచ్చిరెడ్డికి తాఖీదులు ఇచ్చి వాంగ్మూలం తీసుకున్న ఈడీ అధికారులు తాజాగా సోమవారం ఆయనను కార్యాలయానికి రప్పించి అనేక అంశాలపై ప్రశ్నలు గుప్పించారు. గత జనవరి నెలలో నేపాల్‌లో జరిగిన క్యాసినో వ్యవహారంలో చీకోటి ప్రవీణ్‌తో పాటు బుచ్చిరెడ్డి వెళ్లిన ట్లు ఈడీ గుర్తించింది. ఇక్కడ జరిగిన లావాదేవీలలో బుచ్చిరెడ్డికి ఐదు శాతం వాటా వుందని ఈడీ గుర్తించింది. దీనిపై ఈడీ అధికారులు బుచ్చిరెడ్డిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డికి సంబంధించిన ఆరేళ్ల కాలం వరకు బ్యాంకు స్టేట్‌మెంట్లను హుటాహుటిన తెప్పించుకున్న ఈడీ అధికారులు వీటి ఆధారంగా ఆయనను విచారించినట్లు సమాచారం. చీకోటి క్యాసినో వ్యవహారంలో బుచ్చిరెడ్డి కూడా కీలక భాగస్వామిగా ఈడీ గుర్తించింది.

**మంత్రి తలసాని కుమారుడికి తాఖీదులు...? ఎలాంటి నోటీసులు అందలేదన్న సాయికిరణ్**

ఇదిలావుండగా ఇదే కేసులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయికిరణ్‌కు కూడా ఈడీ తాఖీదులు జారీ చేసిందనే వార్తలు సోమవారం గుప్పుమ న్నాయి. అయితే దీనిపై సాయికిరణ్ స్పందించారు. తనకు ఈడీ నుంచి ఎలాంటి తాఖీదులు అందలేదని, ఇవన్నీ అవాస్తవాలని ఆయన ఖండించారు.

# ఇండొనేసియాలో భారీ భూకంపం

≫ఇప్పుడు వచ్చింది 5.6 తీవ్రతే అయినా నగరానికి సమీపంలో రావడంతో పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించింది. మధ్యాహ్నం సంభవించిన భూకంపం పశ్చిమజావా సమీపంలోని సియాంజూర్‌కేంద్రంగా సంభవించిందిన అమెరికా భూగర్భసర్వేశాఖ వెల్లడించింది. ఇప్పటికీ అనేకమంది శిథిలాలకింద చిక్కుకున్నారు. మరికొందరు మృతిచెంది ఉంటారని, మరింతగా గాయపడిన వారి సంఖ్య పెరిగేప్రమాదం ఉందని అధికారులు వెల్లడించారు. మృతుల్లో అత్యధికంగా భవనాలు కుప్పకూలడం వల్లనే చనిపోయారని అధికారులు ధృవీకరించారు. భూకంపసమయంలో స్థానికంగా ఉన్న సాయాంగ్ ఆసుపత్రిలో విద్యుత్ లేదని, దీనితో వైద్యులు తక్షణమే బాధితులకు సేవలందించడంలో జాప్యం జరిగిందని తేలింది. రోగులసంఖ్య పెరుగుతుండటంతో హెల్త్‌వర్కర్లుకూడా అదనపు సంఖ్యలో అవసరంఅయింది. గవర్నర్ కామిల్ మాట్లాడుతూ లెక్కకుమించిన భూచరియలు విరిగిపోయి రోడ్డును రెండుగా చీల్చాయని, కొన్ని ప్రాంతాల్లో బుల్‌డోజర్ల సాయంతో రోడ్లపై పడిన అడ్డంకులను తొలగిస్తున్నట్లు తెలిపారు. వేలాదిగా ఇళ్లు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. సియాంజూర్‌పట్టణంలో వందలాది భవనాలు పైకప్పులుకూడా ధ్వంసం అయ్యాయి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనివారిని అక్కడినుంచి తరలించలేదు. ఇండోనేసియా ఉపద్రవ నివారణ చీఫ్ సుహార్యాంతో మాట్లాడుతూ ఇప్పటికీ మృతులు, గాయపడిన వారిసంఖ్యపెరుగుతూనే ఉందన్నారు. 2200 వరకూ ఇళ్లు దెబ్బతిన్నాయి. 5300 మందికిపైగాప్రజలునిరాశ్రయులయినట్లు రిద్వాన్ వెల్లడించారు. అయితే ఆయన అంచనాలప్రకారం 13 వేలమంది నిరాశ్రయులయినట్లు చెపుతున్నారు. సియాంజుర్‌లో ఏర్పాటుచేసిన వివిధ సురక్షిత కేంద్రాలకు వీరందరినీ తరలించారు. ప్రస్తుతం విద్యుత్‌సరఫరానిలిచిపోయింది. కమ్యూనికేషన్ వ్యవస్థ స్తంభించిపోయింది. విరిగిపడిన చరియలతో కొన్నిచోట్ల సహాయ కార్యక్రమాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆసుపత్రుల్లోని పార్కింగ్ ప్రాంతాల్లోనే బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు. కొన్నిచోట్ల షామియానాలు వేసారు. ఇప్పటికీ ఆసుపత్రులవద్దకు అంబులెన్సులు మోతమోగుతున్నాయి. భూకంపం పదికిలోమీటర్ల లోతున సంభవించిందని భూగర్భశాస్త్రవేత్తల అంచనాగా ఉంది. భూకంపం తర్వాతకూడా 88 సార్లు ప్రకంపనలు వచ్చాయని, భారీ వర్షాలకారణంగా మరిన్ని భూచరియలు విరిగిపడ్డాయని గవర్నర్ రిద్వాన్ వెల్లడించారు. ఇదే తరహా భూకంపం ఇండోనేసియాలోని సులవేసి ద్వీపంలో సంభవించింది. 2021 జనవరిలోసంభవించిన ఈ భూకంపం 6.2 రిక్టర్‌స్కేలుపై ప్రభావితంచేసింది. అంతేకాకుండా వేలాదిమంది నిరాశ్రయులు కావడంతోపాటు వందమందికిపైగా చనిపోయినట్లు అప్పట్లో ప్రభుత్వమే ప్రకటించింది. ఇండోనేసియాను పసిఫిక్ రింగ్ఆఫ్‌ఫైర్‌గా ప్రకటిస్తారు. భౌగోళికంగా తీవ్రత కలిగిన ప్రాంతంగా నమోదయింది. తరచూ ఇక్కడ భూకంపాలు, అగ్నిపర్వతాలు బద్దలయి లావాలు ప్రవహిస్తుంటాయి. 2004లో వచ్చిన భూకంపం రిక్టర్‌స్కేలుపై 9.1 అయస్కాంతశక్తిని ప్రభావితంచేసింది,. సుమత్రా దీవిలో సంభించిన ఈ భూకంపం 14 దేశాలపై ప్రభావంచూపించింది. మొత్తం 2.26 లక్షలమంది ఈ సునామి ధాటికి చనిపోయారు. హిందూమహాసముద్ర తీరప్రాంతంలోని జనాభాపై తీవ్ర ప్రభావంచూపించింది.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:21/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 455837
2nd Prize Rs.7000/- 73415
3rd Prize Rs.3500/-
05542 18505 45601 46545 53788
57464 67487 77179 92066 95954
4th Prize Rs.200/-
0384 3367 5451 6317 6402 7301 8957
9091 9810 9979
5th Prize Rs.100/-
0600 0893 1031 1079 1182 1286 5989
6733 7254 9773
6th Prize Rs.50/-
0029 1968 3499 4957 6241 7262 8794
0130 2099 3590 5080 6318 7543 8851
0176 2411 3698 5097 6434 7544 9011
0317 2503 3833 5373 6442 7550 9457
0325 2593 3861 5520 6539 7600 9478
0365 2599 3897 5521 6584 7939 9523
0567 2756 3951 5604 6586 7960 9739
0568 2851 4017 5608 6604 8006 9740
0806 2860 4104 5653 6623 8072 9777
0878 2966 4201 5712 6649 8222 9848
1016 2967 4395 5823 6730 8281
1109 3058 4438 5984 6830 8366
1504 3254 4567 6045 7006 8494
1540 3403 4737 6099 7047 8555
1565 3408 4897 6142 7099 8719

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 953526
2nd Prize Rs.7000/- 92103
3rd Prize Rs.3500/-
33116 36020 40288 40776 43787
47725 53291 76844 93225 95044
4th Prize Rs.200/-
0026 1647 3808 3901 4871 5158 6895
7317 8065 9096
5th Prize Rs.100/-
4975 6836 7281 7479 7542 7697 7883
7976 8722 9467
6th Prize Rs.50/-
0122 1890 3320 4715 7142 8260 9268
0155 1909 3545 4889 7170 8328 9287
0183 2000 3599 5292 7459 8348 9295
0329 2052 3641 5389 7533 8413 9333
0566 2100 3646 5400 7687 8768 9350
1021 2120 3700 5494 7769 8841 9604
1088 2261 3919 5568 7780 8899 9655
1284 2267 4026 5659 7816 9027 9702
1338 2345 4316 5729 7926 9056 9708
1416 2531 4320 5783 7990 9065 9711
1444 2532 4350 6287 8099 9079
1653 2697 4459 6330 8133 9120
1723 2779 4520 6591 8187 9175
1854 2936 4563 6622 8207 9217
1870 2948 4672 6764 8253 9244

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:21/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 243185
2nd Prize Rs.7000/- 09612
3rd Prize Rs.3500/-
16333 27455 27553 33006 36597
39669 42809 62221 68275 77007
4th Prize Rs.200/-
0980 2634 3344 3790 3930 5887 6560
8817 8843 9656
5th Prize Rs.100/-
1108 2061 3097 3491 6562 6741 7777
8307 8410 9543
6th Prize Rs.50/-
0027 1482 2552 4412 6293 7912 9009
0037 1589 2553 4426 6352 7916 9032
0105 1683 2656 4427 6474 7925 9175
0243 1785 2854 4530 6480 7956 9188
0307 1826 2898 4592 6544 7985 9376
0389 1872 2968 4703 6548 8146 9438
0586 2030 3084 4874 6589 8259 9882
0687 2049 3229 5202 6600 8462 9907
0747 2063 3258 5556 6805 8470 9977
0754 2069 3377 5670 6922 8688 9978
0856 2100 3658 5682 7056 8726
1013 2173 3733 5702 7075 8762
1020 2239 3768 5952 7425 8812
1207 2275 4003 6039 7426 8902
1454 2539 4203 6167 7463 8943

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 615642
2nd Prize Rs.7000/- 68082
3rd Prize Rs.3500/-
08878 20078 28611 37805 60998
69621 70156 79372 84315 86653
4th Prize Rs.200/-
0305 0376 1671 2360 2747 3061 3295
5019 7080 9792
5th Prize Rs.100/-
0064 2944 3315 3339 3559 4614 4759
6222 7068 7168
6th Prize Rs.50/-
0099 1870 3094 4192 5357 6833 8655
0349 1908 3142 4204 5371 7297 8920
0416 2162 3143 4220 5687 7352 9280
0522 2224 3209 4393 5758 7362 9344
0546 2233 3409 4403 5849 7413 9729
0567 2417 3452 4497 5875 7511 9735
0880 2438 3585 4565 5888 7686 9846
0893 2479 3759 4603 6091 7954 9903
0894 2516 3803 4781 6199 8075 9921
0966 2572 3973 4943 6209 8176 9933
1082 2580 4034 4950 6667 8240
1316 2674 4056 4988 6726 8347
1570 2941 4100 5041 6769 8370
1819 2973 4144 5048 6806 8525
1833 3055 4182 5314 6812 8580

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:21/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 382314
2nd Prize Rs.7000/- 73502
3rd Prize Rs.3500/-
11807 13638 20053 21068 31950
34507 46888 52137 77157 88729
4th Prize Rs.200/-
3483 4398 5176 6240 6558 6682 7467
7583 8707 8943
5th Prize Rs.100/-
0024 0487 0873 1776 3366 4136 5245
6175 8211 8345
6th Prize Rs.50/-
0138 2043 4007 5076 6059 6881 8972
0152 2075 4026 5080 6061 6988 9021
0185 2102 4085 5091 6101 6992 9058
0228 2288 4336 5158 6274 7026 9190
0254 2380 4344 5449 6281 7061 9599
0354 2595 4492 5659 6302 7509 9613
0369 2691 4622 5660 6338 7657 9726
0456 2744 4674 5670 6344 7708 9872
0742 2764 4745 5691 6600 7742 9919
0793 3067 4759 5769 6608 7969 9948
0853 3353 4789 5827 6639 8009
1073 3427 4845 5848 6720 8121
1322 3755 4852 5864 6747 8149
1361 3788 4936 5942 6780 8172
1528 3838 4969 5983 6822 8332

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 584639
2nd Prize Rs.7000/- 38236
3rd Prize Rs.3500/-
04384 30050 33409 45364 46109
47190 73529 74068 74769 95452
4th Prize Rs.200/-
1633 3932 4194 4895 5230 5251 7399
7795 8368 9614
5th Prize Rs.100/-
1110 2907 3065 4588 5326 6177 6706
7334 8865 9347
6th Prize Rs.50/-
0002 1083 2506 4091 5170 7431 9226
0052 1106 2519 4242 5864 7706 9280
0236 1211 2527 4255 6015 7726 9304
0406 1216 2762 4285 6160 7764 9416
0434 1240 2988 4411 6166 7835 9558
0480 1319 3060 4436 6460 7882 9791
0528 1691 3071 4496 6541 7886 9821
0554 1795 3083 4583 6578 8095 9882
0656 1906 3264 4699 6582 8102 9883
0683 2002 3369 4778 6643 8181 9943
0703 2033 3437 4933 6699 8188
0854 2130 3480 5029 6945 8795
0979 2226 3780 5038 7000 8901
1024 2370 3939 5100 7163 9083
1061 2430 4056 5136 7172 9101

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:21/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 417190
2nd Prize Rs.7000/- 69833
3rd Prize Rs.3500/-
12586 12778 18769 19313 20951
73770 85936 86714 86919 92147
4th Prize Rs.200/-
0542 0545 0722 0883 2433 4262 4772
5505 6106 6267
5th Prize Rs.100/-
0108 1393 2855 3076 3793 4188 4373
6061 6674 6925
6th Prize Rs.50/-
0293 2328 3878 5041 6756 8169 9457
0485 2422 3918 5093 6767 8205 9473
0524 2886 3955 5213 6771 8231 9513
0658 2903 4049 5289 6840 8287 9599
0762 2981 4199 5623 6900 8484 9623
0922 3028 4256 5796 7024 8681 9658
1046 3044 4265 5817 7177 8694 9758
1223 3298 4271 5844 7223 8870 9944
1369 3349 4521 5941 7323 8874 9960
1539 3391 4661 6125 7434 8908 9996
1654 3578 4674 6312 7634 9081
1666 3642 4789 6377 7916 9155
2096 3792 4807 6594 7942 9187
2232 3851 4901 6649 7976 9271
2322 3867 5039 6696 8119 9371

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 726577
2nd Prize Rs.7000/- 05350
3rd Prize Rs.3500/-
05125 11316 15624 19301 34575
39879 46298 91900 92641 96725
4th Prize Rs.200/-
1894 4684 5110 5668 6362 7512 7683
7691 7754 9016
5th Prize Rs.100/-
3936 4062 4246 6156 6192 6262 6309
7244 7595 9710
6th Prize Rs.50/-
0097 1231 2856 4403 5905 8151 9267
0232 1273 3041 4471 6469 8232 9408
0326 1278 3307 4577 6689 8322 9511
0330 1326 3325 4612 6874 8527 9541
0390 1428 3722 4619 6908 8572 9550
0399 1528 3841 4718 6909 8833 9591
0506 1537 3965 4846 7066 8844 9693
0577 1562 4025 4892 7250 8869 9714
0614 1891 4032 5067 7700 8935 9768
0735 1972 4051 5147 7735 9001 9894
0809 2086 4060 5167 7813 9042
0823 2092 4100 5174 7854 9060
0974 2270 4161 5352 7877 9108
1069 2373 4189 5509 7900 9226
1157 2768 4341 5773 8044 9262

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:21/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 336570
2nd Prize Rs.7000/- 23363
3rd Prize Rs.3500/-
01779 11041 26798 30533 44635
63552 95138 95775 96138 98734
4th Prize Rs.200/-
0219 1534 2357 2592 4207 4593 7812
7897 8195 9752
5th Prize Rs.100/-
0798 1204 2602 2807 4305 4583 4659
4926 7722 9276
6th Prize Rs.50/-
0060 1294 2757 4632 6208 7340 9137
0199 1581 2771 4683 6360 7499 9210
0239 1617 2837 4734 6384 7572 9237
0318 1655 3181 4766 6396 7893 9303
0350 1724 3265 4822 6461 7925 9305
0374 1807 3424 5005 6486 7958 9596
0447 1853 3440 5076 6508 7977 9660
0527 1866 3596 5097 6581 8137 9737
0543 2142 3605 5174 6624 8261 9918
0566 2257 4109 5177 6672 8413 9938
0618 2374 4143 5493 6870 8424
0700 2379 4387 5799 6995 8599
0945 2403 4469 5897 7025 8887
1032 2409 4470 5982 7096 8996
1059 2492 4576 6204 7191 8999

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 232949
2nd Prize Rs.7000/- 62372
3rd Prize Rs.3500/-
18148 33569 36148 38039 41765
43031 52817 74633 81288 88238
4th Prize Rs.200/-
0482 0669 0921 2054 2182 3643 5462
5844 6783 8963
5th Prize Rs.100/-
0021 0413 2045 2595 2749 3882 5996
7002 9963 9985
6th Prize Rs.50/-
0126 1894 3705 5175 6523 8050 9014
0603 2131 3789 5204 7013 8062 9129
0632 2348 3811 5297 7345 8227 9316
0759 2390 3934 5408 7462 8252 9373
0857 2542 3963 5439 7491 8395 9493
0902 2640 4212 5484 7493 8445 9494
1008 2693 4228 5838 7571 8452 9508
1032 2813 4239 5867 7595 8488 9897
1075 2964 4263 5909 7615 8537 9921
1317 2978 4435 5918 7707 8540 9974
1396 3142 4515 6078 7730 8667
1439 3197 4566 6147 7733 8710
1507 3232 4879 6256 7735 8723
1679 3631 5069 6280 7776 8795
1724 3687 5144 6501 7975 9008

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:21/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 139227
2nd Prize Rs.7000/- 52904
3rd Prize Rs.3500/-
17746 28516 39436 39784 41603
52502 63220 74744 85614 96333
4th Prize Rs.200/-
3370 4026 4766 5361 6398 7127 7622
8726 9264 9558
5th Prize Rs.100/-
0520 0797 2079 5090 5489 6420 7088
8541 9157 9924
6th Prize Rs.50/-
0348 2220 3250 4639 6002 7928 9145
0533 2297 3282 4708 6155 7963 9190
0564 2358 3335 4773 6192 8178 9234
0712 2418 3344 4777 6229 8224 9373
0859 2577 3351 4809 6289 8428 9490
0957 2675 3540 4812 6709 8497 9748
1134 2917 3685 4828 6762 8512 9875
1175 2976 4032 4921 6788 8581 9891
1213 3029 4253 4922 6813 8608 9939
1232 3091 4349 4966 6836 8795 9983
1315 3127 4377 5015 6941 8836
1322 3159 4450 5022 7410 8931
1442 3167 4465 5395 7411 8940
1498 3225 4548 5484 7668 8946
1962 3237 4593 5627 7753 8991

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 527903
2nd Prize Rs.7000/- 49334
3rd Prize Rs.3500/-
16245 27523 38653 49843 51166
62294 73524 84120 84704 95312
4th Prize Rs.200/-
0558 1727 2215 5228 5811 6129 6543
6666 9384 9576
5th Prize Rs.100/-
0316 0899 2387 3958 4928 5427 5757
7065 9754 9810
6th Prize Rs.50/-
0034 1550 2727 3930 5286 7061 9032
0054 1559 2859 3946 5722 7109 9162
0062 1585 2908 3974 5896 7122 9619
0282 1645 2950 4024 5907 7273 9668
0287 1760 3115 4337 5949 7323 9703
0525 1767 3134 4477 5998 7658 9744
0822 1824 3311 4531 6016 7905 9762
0836 2012 3398 4589 6024 7965 9914
0869 2191 3404 4637 6066 8000 9919
1053 2298 3548 4733 6204 8163 9941
1157 2305 3665 4850 6263 8355
1196 2309 3739 4870 6617 8448
1218 2328 3789 4930 6667 8499
1260 2343 3798 5043 6679 8599
1300 2519 3853 5179 6951 8809

## వారం - వర్జ్యం

22-11-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
త్రయోదశి ఉ.06-35; త.చతుర్దశి తె.05-40
స్వాతి రా.10-34
వర్జ్యం తె.04-02 ల 05-35
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వృధా ఖర్చులుంటాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కన్య:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**తుల:** స్త్రీలకు శుభ యోగం. ధార్మిక చింతన అలవడుతుంది. ఆకస్మిక ప్రయణ సూచన.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**ధనుస్సు:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ప్రారంభించిన పనులు పూర్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్థాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.32 కోట్లు
మరణాలు-66.26 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 406
మరణాలు - 12

**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0




## ప్రపంచ విత్తన భాండాగారంగా తెలంగాణ

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రపంచ విత్తన భాండాగారంగా తెలంగాణ ఎదుగుతోందని వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. భారత విత్తన పరిశ్రమకు సేవలు అందించేందుకు అత్యాధునిక సాంకేతికతతో విత్తన పరీక్ష ల్యాబ్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఐదు రోజుల పాటు జరుగుతున్న అంతర్జాతీయ విత్తన పరీక్ష వర్క్‌షాప్ తొలి రోజు సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనాన్ని ఒక ప్రముఖ అంశంగా భావించి, దీన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న విత్తనాలు దేశంతో పాటు, ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. విత్తనోత్పత్తిదారులు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇటువంటి వర్క్‌షాప్‌ల్లో ఇచ్చే శిక్షణతో విత్తన రంగం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అంతర్జాతీయ విత్తన నిపుణుడు ఎడ్డీ గోల్డ్ శాగ్ మాట్లాడుతూ తెలంగాణలో నాణ్యమైన విత్తనోత్పత్తికి మంచి అవకాశాలు, సదుపాయాలు, ప్రభుత్వ సహకారం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇష్టా అధ్యక్షులు కేశవులు, సెక్రటరీ జనరల్ అండియాస్ వైస్ ఎక్కోహార్డ్ షోడర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 9 సీట్లపై కేంద్రీకరణ

- అందులో ఖమ్మం జిల్లాలోనే 4 సీట్లు
- ఎన్నికలప్పుడు పొత్తుల విషయం నిర్ణయిస్తాం
- రాష్ట్ర కార్యదర్శి పోటీ చేయకూడదనేది సిపిఎం నిర్ణయం
- మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, నవంబరు 21, ప్రభాతవార్త:** టీఆర్ఎస్‌తో పొత్తుపై ఒక క్లారిటీ లేదని, మునుగోడు ఎన్నికల వరకే టీఆర్ఎస్‌తో తమ బంధమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో టీఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులతో కలిసి ప్రయాణం చేయాలని అభిప్రాయపడుతుందన్నారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే పార్టీలను స్వాగతిస్తున్నామన్నారు. సీపీఎంగా మేమెప్పుడూ మా విధానాలను మార్చుకోలేదని, మొదటి నుంచి బీజేపీ వల్ల దేశానికి, ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి చెబుతున్నామని, టీఆర్ఎస్ ఆలస్యంగానైనా తెలుసుకొని మాతో కలిసి వస్తున్నందుకు సంతోషిస్తున్నామని తమ్మినేని అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా సీపీఎం కార్యాలయం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కూడా బీజేపీ వ్యతిరేక పోరాటంలోనూ, ఎన్నికల్లో తమతో కలిసి ప్రయాణం చేయాలని భావిస్తున్నారని అన్నారు. మునుగోడు ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాలు కొంత వేడెక్కాయని, బీజేపీ ప్రమాదం ముంచుకొస్తుందని, ప్రయత్నంలో భాగంగా కవులు, కళాకారులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన వారితో సదస్సులు, సమావేశాలు నిర్వహించామని తమ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, కేంద్రమైన, రాష్ట్రమైనా ప్రజా సమస్యల పరిష్కారంలో ఉపేక్షిస్తే సహించేది లేదన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీఎం కేసీఆర్‌కు వివరించామని ఆయన సానుకూలంగా స్పందించారని తమ్మినేని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎంరాష్ట్రంలో 9 అసెంబ్లీ సీట్లపై దానికి అడ్డుకట్ట వేసేందుకు సీపీఎం చేయగలిగినన్ని ప్రయత్నాలన్నీ చేస్తుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టే


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

కేంద్రీకరించిందని, అందులో ఖమ్మం జిల్లాలోనే 4 సీట్లు ఉన్నాయన్నారు. పొత్తులు లేకపోతే రాష్ట్రంలో 9 సీట్లలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల వరకే టీఆర్ఎస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీచేయాలని అంటుందని, అందువల్ల ఎన్నికల నాటికి పొత్తులపై ఒక రూపం వస్తుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికల గురించి ఆలోచించడం తొందరపాటు అవుతుందని, ఒక ప్రశ్నకు సమాధానంగా ఇచ్చారు. పాలేరులో ఎర్రజెండా ఎగురవేస్తామని అంటున్నారు కదా.? అని విలేఖరులు ప్రశ్నించగా ఇప్పుడే కాదు అనేక సార్లు అన్నాం... ఇక్కడే కాదు ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరవేస్తామని అంటున్నాం ఎర్రజెండా ఎగరాలనేదే మా తపన అన్నారు., ఎన్నికల్లో మీరు పాలేరు నుంచి పోటీ చేయబోతున్నారా.? అని ప్రశ్నించగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల్లో పోటీ చేయకూడదు, ఎవరు పోటీ చేస్తారనేది పార్టీ నిర్ణయిస్తుందని, అంతేకాని వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని తమ్మినేని అన్నారు. అసలు పొత్తులు ఉంటాయా.? ఉంటే ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందనే దానిపై చర్చించలేదని అన్నారు. మీడియా సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, వీరభద్రం, విక్రంలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు పాస్ మెమోలు

### పాఠశాలలకు చేరిన ఒరిజినల్ సర్టిఫికెట్స్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి పాసైన విద్యార్థులకు నేటి(మంగళవారం) నుంచి ఒరిజినల్ మెమోలను జారీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి విద్యార్థులు టెన్త్ ఒరిజినల్ మెమోలను జారీ చేయనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని స్కూల్స్‌కి టెన్త్ ఒరిజినల్ మెమోలను పంపిం చామని.. విద్యార్థులు సంబంధిత స్కూల్ హెడ్మాష్టర్స్ నుంచి ఒరిజినల్ మెమోలను తీసుకో వచ్చని సూచించారు. విద్యార్థులకు మెమోలు జారీ చేసే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి ఇవ్వాలని ప్రాధానోపాధ్యాయులకు సూచిం చారు. ఒరిజినల్ మెమోలకు సంబంధించిన ప్రింటింగ్ ప్రాసెస్ ను పూర్తి చేసిన అధికారులు.. ఒరిజినల్ సర్టిఫికెట్లను పాఠశాలలకు పంపించారు. ఈ ఏడాది ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలు జూన్ 1 నుంచి 10 వరకు నిర్వ హించారు. ఆ తరువాత నిర్వహిం చాల్సిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఆగస్టు 1 నుంచి 10 వరకు నిర్వహించి.. సెప్టెంబర్ 1న ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను విడుదల చేసి రెండున్నర నెలల తరువాత ఇప్పుడు విద్యార్థులకు ఒరిజినల్ మెమోలను జారీ చేయనున్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి
### బదిలీలు, పదోన్నతులు కల్పించాలి
### సిఎంకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యారంగంలో ప్రస్తుతం ఉన్న సమస్యలను పేర్కొంటూ.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ నర్సిరెడ్డి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు లేఖ రాశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని.. ప్రత్యక్ష నియామకాల కోసం ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. పండిట్, పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, పదోన్నతుల ద్వారా ఎంఈవో, డైట్ లెక్చరర్స్, బీఈడీ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. బదలీల షెడ్యూల్ ప్రకటించి .. బదలీలు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని.. కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు డీఈవో పోస్టులను, మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులు పేరును ప్రిన్సిపాల్‌గా మార్చాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి కోరారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలల్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్థాయిలో అన్ని హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలలో సీఆర్‌టీ, టేకర్ పోస్టును మంజూరు చేయాలన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు మోడల్ స్కూల్స్ హాస్టల్స్ అదనపు బాధ్యతలు తొలగించాలని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కోరారు.

## చార్మినార్‌కు ఉత్తుత్తి బాంబు బెదిరింపు

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 21, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో ఉత్తుత్తి బాంబు బెదిరింపు కలకలం రేపింది. చారిత్రక చార్మినార్‌కు సోమవారం మధ్యాహ్నం బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని, పోలీసులు తనిఖీలు చేస్తున్నారని వార్త సామాజిక మాధ్యమాలలో గుప్పుమంది. ఈ విషయాన్ని చార్మినార్ పోలీసులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు తీవ్రంగా ఖండించారు. చార్మినార్‌కు ఎటువంటి బెదిరింపు కాల్ రాలేదని, ఇదంతా తప్పుడు ప్రచారమని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడు తెలిపారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలో సాధారణ తనిఖీలు జరిగాయని ఆయన తెలియజేశారు. చార్మినార్‌కు బాంబు బెదిరింపు వచ్చినటు మాకు ఎటువంటి సమాచారం అందలేదని చార్మినార్ కట్టడం డిప్యూటీ కన్జర్వేటర్ రాజ్యలక్ష్మీ తెలిపారు.

## ఆదివాసీల భూముల్ని పారిశ్రామికవేత్తలకు ఇవ్వాలని బిజెపి చూస్తోంది : రాహుల్‌గాంధీ



**మహువా, నవంబరు 21:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం తొలిసారిగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార బిజెపిపై ఘాటు విమర్శలు చేశారు. ఆదివాసీల భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు ఇవ్వాలని బిజెపి చూస్తోందని ఆయన ఆరోపించారు. భారత్ జోడో యాత్రకు విరామమిచ్చిన రాహుల్..సూరత్ జిల్లాలోని మహువా ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివాసీలే ఈ దేశానికి తొలి యజమానులు. కానీ, బిజెపి వారిని వనవాసులుగా పిలుస్తోంది. గిరిజనులు నగరాల్లో ఉండాలని, వారి పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆ పార్టీ కోరుకోవట్లేదని రాహుల్ అన్నారు. బిజెపి ఇలాగే అధికారంలో కొనసాగితే..వచ్చే 5..10 ఏళ్లలో అడవులన్నీ ఇద్దరు, ముగ్గురు పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్తాయని, ఇక్కడ ఉండటానికి గిరిజనులకు చోటు కూడా మిగలదని రాహుల్ అన్నారు. ఈ దేశ ప్రజల్ని ఐక్యం చేయడానికే తాను భారత్ జోడో యాత్ర చేపట్టానని రాహుల్ తెలిపారు. యాత్రలో తాను ఎంతోమంది రైతులు, యువకులు, ఆదివాసీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నానని రాహుల్ అన్నారు.

## ఎంపి అర్వింద్ ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు పిహెచ్‌డి విద్యార్థులు

### రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు పేర్కొన్న పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** బిజెపి నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటిపై దాడి ఘటనలో పోలీసులు కీలక విషయాలను బయటపెట్టారు. రిమాండ్ రిపోర్టు వివరాలను మీడియాకు వివరించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అర్వింద్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగానే దాడి జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. కవితపై ఎంపీ అర్వింద్ పదే పదే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, ప్రెస్ మీట్‌లు పెట్టి మరీ టార్గెట్ చేశారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. సోషల్ మీడయాలో కూడా ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా ప్రచారం చేయడంతో బిజెపి ఎంపీ అర్వింద్ ఇంటిపై దాడి జరిగిందని తెలిపారు. ఎంపీ ఇంటిపై దాడి చేసిన వారిలో ఇద్దరు పిహెచ్‌డీ విద్యార్థులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎంపీ ఇంటి దగ్గర పూర్తి స్థాయిలో బందోబస్తు లేకపోవడంతో మొత్తం 9 మంది ఇంట్లోకి చొరబడి దాడి చేశారని వివరించారు. ఇంట్లోని హోల్, పూజ గదులను ధ్వంసం చేయడంతో పాటు పలు వస్తువులను నాశనం చేశారని తెలిపారు. ఇంటి ముందు పార్క్ చేసిన కారుపైనా దాడి చేశారన్నారు. ఎంపీ ఇంటి ఆవరణలో టిఆర్ఎస్ జెండాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ కేసులో నిందితులకు వెంటనే బెయిల్ దొరకడాన్ని ప్రస్తావిస్తూ... 41 సీఆర్‌పీసీ నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం వల్లే నిందితులకు బెయిల్ మంజూరు అయిందని పోలీసులు తెలిపారు. కాగా, రిమాండ్ రిపోర్టులో జాగృతి నవీనాచారి, జాగృతి కన్వీనర్ రాజీవ్‌సాగర్ పేర్లు కనిపించలేదు.

## నేను కాంగ్రెస్‌లోనే ఉంటా: మహేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** తాను పార్టీ మారడం లేదని, కాంగ్రెస్‌లోనే ఉంటానని, కాంగ్రెస్ నాయకులను పంపించి తెలంగాణ ఆఫీస్‌ని ఖాళీ చేద్దామనుకుంటున్నారా? అని ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో మా కాంట్రిబ్యూషన్ ఉంది. పార్టీ నుంచి మమ్మల్ని వెళ్లగొట్టాలని ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు? కాంగ్రెస్ నుంచి అందరినీ పంపించి పార్టీని ఏం చేద్దామనుకుంటున్నారు? నేను పార్టీ మారుతున్నానని ప్రచారం చేయడం ఎవరి కుట్ర? అని మండిపడ్డారు. తాను హానెస్ట్‌గా కాంగ్రెస్ పార్టీ కోసం చెమట, రక్తాన్ని దారపోస్తున్నానని, ఏనాడూ పదవి అడగలేదన్నారు. బిజెపి నేతలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలకు ఇంతవరకు షోకాజ్ నోటీసులు ఇవ్వలేదన్నారు. మర్రి శశిధర్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు. పైగా ఆయనకు ఏఐసిసి షోకాజ్ నోటీసులు ఇవ్వాలి గానీ, రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసు ఇవ్వడానికి వీల్లేదన్నారు.

## ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపికి ఉచ్చు బిగుస్తోంది: టిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నం కేసులో బిజెపికి తప్పకుండా ఉచ్చు బిగుసుకుంటుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ పాత్ర లేదంటున్న ఆ పార్టీ నేతలు కోర్టు గడప ఎందుకు తొక్కారని ప్రశ్నించారు. స్వామీజీల పేరుతో తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసి బిజెపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిందని పేర్కొన్నారు. సోమవారం ఆయన టిఆరెసెల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాలను ఎలా కూలగొట్టాలని బిజెపి మూడు రోజుల శిక్షణా శిబిరాల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి గురించి చెప్పి ఓట్లడిగే పరిస్థితి బిజెపికి లేదని సుధీర్‌రెడ్డి ఆరోపించారు. తాము రాజ్యాంగం10వ షెడ్యూల్ ప్రకారం టిఆర్ఎస్ శాసనసభా పక్షంలో విలీనమయినట్లు తెలిపార. మాణిక్కం ఠాగూర్ సమన్లకు చట్టపరంగా బదులిస్తానని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు కాలానుగుణంగా అదృశ్యమవుతాయని అందులో కాంగ్రెస్ పార్టీ ఒకటని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను నడిపించే సమర్థ నేత ఎవ్వరూ లేరని సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### ఫెమా ఉల్లంఘన కేసు

## ఇడి విచారణకు గ్రానైట్ వ్యాపారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** ఫెమా నిబంధనల ఉల్లంఘణ కేసులో గ్రానైట్ వ్యాపారులు ఈడీ కార్యాలయానికి హాజరయ్యారు. సీనరేజీ ఎగ్గొట్టేందుకు ఎగుమతి చేసిన గ్రానైట్‌ను తక్కువగా నమోదు చేశారని... 2013లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పటి ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. సుమారు రూ.124 కోట్ల పన్ను ఎగొట్టారని గ్రానైట్ కంపెనీలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. గత కొద్ది రోజుల క్రితం దాదాపుగా 8 గ్రానైట్ కంపెనీల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. తనిఖీల ఆధారంగా వ్యాపారులను విచారణకు పిలిచారు. దీనిలో భాగంగా పలు కంపెనీల కాంట్రాక్టర్లు ఈడీ ముందుకు హాజరయ్యారు. గ్రానైట్ ఎగుమతుల్లో జరిగిన అక్రమాలను అధికారులు గుర్తించారు. అలాగే అనధికారిక ఎగుమతులకు సంబంధించిన చెల్లింపుల కోసం ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తుల పేర్లతో బినామీ ఖాతాలు తెరిచారని, విదేశాల నుంచి ఆయా ఖాతాల్లో పెద్ద మొత్తంలో డబ్బులు జమ అయినట్లు ఈడీ సోదాల్లో బయటపడింది. గత పదేళ్లుగా జరుగుతున్న ఇలాంటి అక్రమాలకు సంబంధించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నామని ఈడీ అధికారులు తెలిపారు.

# డబ్బింగ్ చిత్రాలను బ్యాన్ చేస్తామన లేదు

### తెలుగు సినిమాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నాం
### స్పష్టం చేసిన తెలుగు ఫిల్మ్ ప్రొడ్యుసర్స్ కౌన్సిల్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** సంక్రాంతి, ఉగాది పండుగల నేపథ్యంలో విడుదలయ్యే సినిమాల విషయంలో తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ (తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి) తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమై యావత్ చిత్ర పరిశ్రమ ముఖ్యంగా తమిళ చిత్ర పరిశ్రమ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. తమిళనాడులో తెలుగు చిత్రాలను ప్రదర్శించకుండా నిలుపు దల చేస్తామని హెచ్చరించిన ఈ నేపథ్యంలో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి వివరణ ఇచ్చింది. ఈ మేరకు సోమవారం తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ వివరణ ఇచ్చారు. 'వచ్చే 2023 సంవత్సరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని థియేటర్లలో సినిమాల రిలీజ్ విషంలో తొలి ప్రాధాన్యం తెలుగు చిత్రాలకేనని పేర్కొంటూ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఓ ప్రకటన విడుదల చేసింది. మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకు ఇవ్వాలని, తదుపరి మిగిలిన థియేటర్లను డబ్బింగ్ చిత్రాలకు కేటాయించాలనేది అందులో సారాంశం. అంతేకాని డబ్బింగ్ సినిమాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాన్ చేస్తామని ఎక్కడా అనలేదని స్పష్టం చేశారు. అలాగే డబ్బింగ్ సినిమాలను ఆడనీయమని ఆ ప్రకటనలో ఎక్కడా చెప్పలేదు. మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేసిన చాలా రోజుల తర్వాత ప్రేక్షకులను ఉద్వేగానికి గురి చేసేలా పలువురు వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమ చిత్రాలను విడుదల చేయకపోతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తమ చిత్రాలను విడుదల చేయకపోతే తెలుగు చిత్రాలను తమిళనాడులో విడుదల కానివ్వమనడం ఆ రాష్ట్ర చిత్ర పరిశ్రమలోని కొందరు వ్యాఖ్యానించడం అర్థరహితం. సినిమా అనేది అందరికీ సంబంధించినది. కాబట్టి అందరూ లివ్ అండ్ లెట్ లివ్ అనే విషయాన్ని గ్రహించాలి' అని ఆయన పేర్కొన్నారు. కాగా తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న ఈ నిర్ణయంపై ఇప్పటికే తమిళ చిత్ర పరిశ్రమ మండిపడుతోంది. తెలుగు రాష్ట్రాల్లోని థియోటర్లలో తమ సినిమాలను ప్రదర్శించక పోయినట్లయితే తెలుగు చిత్రాలను తమిళ చిత్ర పరిశ్రమలో నిలుపుదల చేస్తామని హెచ్చరించడంతో టాలీవుడ్, కోలీవుడ్ మధ్య రచ్చ ప్రారంభమైంది.

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## శరత్‌చంద్రారెడ్డి, బినోయ్ బాబులకు రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్టు చేసిన అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినో య్ బాబులకు ఢిల్లీలోని రోస్ అవెన్యూ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. మనీ లాండరింగ్ కేసు విచారణలో వున్నందున వీరి బెయిలు పిటిషన్‌ను కోర్టు తిర స్కరించింది. ఈడీ అధికారుల అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. జైలులో ఇ ద్దరు నిందితులకు ఇంటి భోజనం తెప్పించుకునే వెసులుబాటును కోర్టు కల్పిం చింది. దీంతో పాటు రెండు జతల బట్టలు, చలి దుస్తులు, అవసరమైన మందులు వాడేందుకు కోర్టు అనుమతించింది. దీనిపై తదుపరి విచారణను డిసెంబర్ ఐదవ తే దీకి వాయిదా వేసింది. కాగా ఇదే కేసులో శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్ బాబులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై విచారణను ఈ నెల 24వ తేదీకి కోర్టు వాయిదా వే సింది. కాగా ఇదే కేసులో విచారణను కొన్ని మీడియా సంస్థలకు దర్యాప్తు సంస్థలు లీక్ చేస్తుండడంపై ఢిల్లీ హైకోర్టు తీ వ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇదంతా సరికాదని కోర్టు పేర్కొంది. దర్యాప్తు సంస్థలు మీడియాకు ఎలాంటి లీకులు ఇవ్వరాదని ఆదేశించింది,

## తెలంగాణకు కేసీఆర్ చేసిందేమి లేదు

### వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**రేగొండ, నవంబరు 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా రెండు సార్లు గెలిచి ఎనిమిది సంవత్సరాల పూర్తి చేసుకున్న కేసిఆర్ తెలంగాణకు చేసిందేమి లేదని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్థానం పాదయాత్రలో భాగంగా 3300కిలోమీటర్లు పాదయాత్ర చేసి రేగొండ మండలానికి వచ్చిన సందర్భంగా మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర ప్రారంభించారు. రూపురెడ్డిపల్లి శివారులోని చలువాగు నుండి మడుత్తపల్లి వరకు పాదయాత్ర సాగింది. ఈసందర్భంగా షర్మిల మాట్లాడుతూ..వైఎస్ఆర్ తెలంగాణలో 44లక్షల ఇండ్లు కట్టించారని, వృద్ధాప్య ఫెన్షన్, ఆరోగ్యశ్రీ, 108, 104వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలికిన ఘనత వైయస్సార్‌దేనని కొనియాడారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వెళ్లాయని అలాంటి రోజులు మళ్లీ రావాలని వైఎస్ఆర్ టిపిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాలు తెలంగాణలో మళ్లీ రావాలంటే వైఎస్ఆర్ టిపిని ఆదరించాలని అన్నారు. రెండు సార్లు ప్రభుత్వం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణకు చేసిందేమి లేదని ఆరోపించారు. నిధులు నియమకాల పేరుతో తెలంగాణను దోచుకుతింటున్నాడని ఆరోపించారు. ఈప్రాంతంలో నిధులు దోచుకోవడానికే కొంతమంది టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రజాప్రతినిధులు పని చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగుర వేయడానికి అందరూ సహకరాం కావాలని, అందరూ ఆదరించాలని అన్నారు. పాదయాత్రలో భాగంగా కూలీలను, హామాలీలను కలిసి మాట్లాడారు. చిన్న పిల్లలలను ఎత్తుకొని అందరినీ ఉల్లాసపరిచారు.

## డిమోషన్ నిర్ణయాన్ని వెంటనే విరుమించుకోవాలి:

### బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార:** ట్రాన్స్ కో, జెన్ కో సంస్థల్లో అధికారుల్ని డిమోట్ చేయడం సిఎం కెసిఆర్ తుగ్లక్ పాలనకు నిదర్శనం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిఎం కెసిఆర్ అనాలోచిత నిర్ణయం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. తెలంగాణ అధికారుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకోం అన్నారు. కెసిఆర్ చేసిన తప్పులకు అధికారులకు బలౌతున్నార న్నారు. బకాయిలు చెల్లించకుండా కెసిఆర్ విద్యుత్ సంస్థలను నష్టాల పాలు చేస్తున్నారన్నారు. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన కొత్త పే రివిజన్ ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. అయినా కూడా ఉద్యోగులు కష్టపడి సంస్థలను కాపాడుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు ఇవ్వమని అడిగితే ఉన్న ఉద్యోగుల్ని తొలగిస్తున్నారు.

# చెరకు ట్రాక్టర్‌ను ఢీకొన్న గరుడ బస్సు

### డ్రైవర్, క్లీనర్‌సహా ముగ్గురు మృతి, 10 మందికి గాయాలు

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 21, ప్రభాతవార్త:** గాఢనిద్రలో ఉండి భయంకరమైన శబ్దం రావడంతో చుట్టూ చూస్తే చిమ్మ చీకటి అరుపులు, కేకలు కాపాడండి కాపాడండి అంటూ కేకలు వేస్తూ ఆర్తనాదాలు వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని ముమ్మళ్లపల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి చెరుకు ట్రాక్టర్ ను గరుడబస్సు ఢీ కొట్టింది. ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని మియాపూర్ ఒకటో డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 48 మంది ప్రయాణికులతో బెంగుళూరు కు బయలు దేరింది ముమ్మళ్లపల్లి గ్రామ సమీపాన రాగానే ముందు వెళ్తున్న చెరుకు ట్రాక్టర్ ను బలంగా ఢీ కొట్టింది దీంతో గరుడబస్సు డ్రైవర్ ఆంజనేయులు (36)క్లీనర్ సందీప్(25) ప్రయాణికుడు వడ్డె శ్రీను(45) వారు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో మరో 10మందికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో హైవే 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదంలో గాయపడిన వారిలో అనిల్‌దాస్, సురేష్ కుమార్, చంద్రాణి, మన్యం, రవి, పద్మ, జమున, శ్రీరాం, సంధ్య, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మానస, ప్రశాంత్ తో పాటు మరికొందరు ప్రమాదంలో గాయపడ్డారు.

గాయపడ్డ వారు చికిత్సలు చేయించుకొని డిశ్చార్జ్ అయ్యారు. భారీ రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడంతో జాతీయ రహదారిపై పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. 4గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నాగేశఖర్ రెడ్డి సంఘటన స్థలంలో ట్రాఫిక్ క్లియర్ చేసి రాకపోకలు కొనసాగించారు.


ప్రమాదంలో ధ్వంసమైన గరుడ బస్సు, ఇన్‌సెట్ బస్సు డ్రైవర్ ఆంజనేయులు (ఫైల్)

వార్త

సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ, తమ అభిప్రాయాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# రాజకీయ అవినీతే అసలు సమస్య!


అవినీతి,అభివృద్ధి కలిసిపయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధిపనులు,సంక్షేమకార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు.అలాని సంక్షేమ ప్రభుత్వాలుప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలైన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు.అయితేఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగంకాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత అటు పాలకులకు, ఇటు అధికారగణంపైనే.కానీ అందులో అటు పాలకులు ఇటు అధికారగణం విఫలమవుతున్నారనే విషయం చెప్పకతప్పదు.చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి సరికదా పొగమంచులా అవినీతి సర్పం విస్తరించిపోతున్నది. అందులోనూ కీలక బాధ్యతలు నిర్వహించే పాలక పెద్దలే అవినీతిలో కూరుకుపోతున్నారు. కంచె చేను మేసినట్లుగా ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పెద్దలే అవినీతి బకాసురులుగా అవతారం ఎత్తుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న రాజకీయ పెద్దలు ఈ అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కేసుల దర్యాప్తుపేరుతో ఏళ్లతరబడి కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో కూడా చాలీచాలని సిబ్బంది, తదితర కారణాలుగా దశాబ్దాల తరబడి కేసులు కొనసాగుతున్నాయి.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో ఆమె మరణించిన తర్వాత తీర్పురావడంతో ఆమె పేరు తొలగించి అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళతోపాటు మరో ఇద్దరికి పదికోట్ల రూపాయల జరిమానా, నాలుగేళ్ల జైలు శిక్షలు అత్యున్నత న్యాయస్థానం విధించింది. ఒక్క తమిళనాడులోనే కాదు దేశంలోని అనేక మంది నాయకులు, ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతికేసులు ఎదుర్కొంటున్నవారిలో ఎందరో ఉన్నారు.గడ్డికుంభకోణం ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యాన్ని, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయుల నియామకంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌పార్టీ ఓంప్రకాశ్ చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. 2013లో ఓంప్రకాశ్ చౌతాలతో పాటు ఆయన కుమారుడిని,మరికొందరిని దోషులుగా నిర్ధారించింది.అంతకుముందు కర్ణాటక గనుల కేటాయింపులో అప్పటి ముఖ్యమంత్రిపై కూడా ఆరోపణలు వెలువడ్డాయి. అయితే కేసు రుజువు కాకపోవడంతో కొట్టివేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలకు విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ ముఖ్యమంత్రి మధుకోడపై కూడా బొగ్గు గనుల కేటాయింపులో ఆరోపణలు ఎదుర్కొని జైలుపాలయ్యారు. మొన్న తాజాగా అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలకనేత పార్థా ఉపాధ్యాయుల నియామకంలో భారీఎత్తున ముడుపులు వసూలు చేశారని అరెస్టు అయ్యారు. ఆయన ఇంకా జైలులోనే ఉన్నారు. అయితే మొన్న తాజాగా ఆయనకు జైలులో అందుతున్న సౌకర్యాలపై విడియో ఒకటి బయటకు రావడంతో కలకలం రేపింది. ఇవి కేవలం బయటపడిన రాజకీయ అవినీతి కేసులు మాత్రమే. ఇక వెలుగుచూడని కుంభకోణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం.ఇటీవల కాలంలో ఇది శృతి మించిపోతున్నది. మొన్న తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనుగోలుకు వందల కోట్లు చెల్లించేందుకు సిద్ధమైన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. ఏదిఏమైనా దేశంలో రాజకీయ అవినీతి రానురాను పరాకాష్ఠకు చేరిపోతున్నది. ఇందుకు ముఖ్య కారణం కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే దురాశ పెరగడమేకావచ్చు.కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు,మరికొందరు రాజకీయనాయకులు, దళారులు ఈ దురాశకు అతీతులు కాకపోవడం వల్లనే ఈ దుష్ప్రభావం సమాజంపై పడుతున్నది. దీనికితోడు రాజకీయాలు అత్యంత ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా రూపాంతరం చెందాయి. మొన్న మునుగోడు ఎన్నికల్లో కేవలం యేడాదిలోపే ఉండే కాల పరిమితికి ఏకంగా అందరూ కలిసి ఐదు వందల కోట్ల రూపాయలకుపైగా ఖర్చుపెట్టారంటే ప్రజాస్వామ్యం ఎంతగా వర్ధిల్లుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని కట్టడి చేస్తే కిందిస్థాయిలో నియంత్రించడం అంత పెద్ద కష్టంకాకపోవచ్చు. అమెరికా, జపాన్ లాంటి దేశాల్లో లంచాల కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. చైనాలో లంచగొండినేతలకు అధికారులకు భారీ జరిమానాలతో పాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. ఒక్కటి మాత్రం వాస్తవం. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా వేల, లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా అవినీతిని అదుపుచేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.



బ్లెస్సింగ్‌టన్

యుద్ధ కాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ

## ప్రజావాక్కు



### రాహుల్ అసందర్భపు వ్యాఖ్యలు

కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీ తనభారత్ జోడో యాత్రలో స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్ అండమాన్ జైలు శిక్ష తగ్గింపు కొరకు బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాడంటున్న అసందర్భ వ్యాఖ్యలుసరికాదు. ప్రజలకు సంబంధం లేనిసమస్యలను వదిలి పాతచరిత్రలు తవ్వకుంటే లాభమేమిటి? సిద్ధాంతాలను, వివాదాలను పక్కన పెడితే వీర సావర్కర్ స్వాతంత్ర్య పోరాట యోధుడే గాని నేరస్తుడు కాదు. ఆనాటి జైళ్ల నరకానికి నకళ్లు.ఇప్పటిలాపరపతిని బట్టి సకల సౌకర్యాలు పొందే అవకాశాలు లేవు. కొంత ఛాందస భావాలున్నా సామాజిక సేవా కార్య క్రమాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా ఆసంస్థ తనవంతుసేవలు అందిస్తూనేఉంది. ఇక లౌకికవాదులు ఉమ్మడి పౌర చట్టం,హిజాబ్ వంటి విషయాల్లోనూ హిందూ వ్యతిరేకులుగా కనిపిస్తారు.ఫలితంగా నేడు సామాన్య హిందువులు సైతం బిజెపిని తమ మద్దతుదారుగా భావిస్తుంటే మైనార్టీలు కూడా బిజెపిని గుడ్డిగా ద్వేషించడం లేదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ఇదీ ఒక గెలుపేనా?

మునుగోడు ఉప ఎన్నికలలో గెలిచినందుకు టి.ఆర్.ఎస్ శ్రేణులు గ్రాండ్‌గా విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. వారి సంబరాలు అంబరాన్నిఅంటాయి.అయితే న్యాయంగా, ధర్మంగా గెలిస్తే వాళ్లు పండగ చేసుకోవడంలో తప్పు లేదు కానీ అధికార దుర్వినియోగం,అక్రమాలకుపాల్పడి ఓటర్లకి డబ్బులు, మద్యం, మాంసం పంచి పెట్టి, టి.ఆర్.ఎస్ చేసిన పనులన్నీ బిజెపికూడా చేసింది.ఎలాగైనా గెలవాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఈ ప్రయత్నాలకు మునుగోడులో రాజగోపాల రెడ్డికి గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజల ప్రేమ,అభిమానం,తోడవడంతో ఆయనకి 86 వేలకుపైగా ఓట్లు పోలయి రెండోస్థానం దక్కింది.అయితే ఏడాదిభాగ్యం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు వారు ఇంత కష్టపడడం ఎందుకో అర్థం కావడం లేదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### వివరాలు చెప్పడానికి ఇబ్బంది ఎందుకు?

మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో అనుమతించిన మొత్తంకంటే అధికంగా అప్పుతీసుకోగా,రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నిరాష్ట్రాలు అప్పు చేస్తున్నాయని సమర్థించుకుంటున్నారు.అలా అయితే తీసుకువచ్చిన అప్పు వివరాలు గోప్యంగా ఉంచవల్సిన అవసరం ఏముంది? కేంద్ర తనిఖీ సంస్థ కాగ్ అడిగిన సమాచారం కూడా సమగ్రంగా ఇవ్వకుండా దాయడమెందుకు? అభివృద్ధి కార్యక్రమాల జాడలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### విచారణ ప్రక్రియ వేగవంతం కావాలి!

హెటిరో,అరబిందో సంస్థలకు జెడ్చర్ల ఎస్.ఈ.జడ్‌లో భూకేటాయింపుల్లో క్విడ్ ప్రోకోజరిగిందని సుప్రీంకోర్టు తాజాగా వెల్లడించిన తీర్పులో చెప్పడం జరిగింది.ఈ కేటాయింపులు జరిగి పది సంవత్సరాలైనా కేసులు ఇంకా విచారణ దశలోనే ఉండటం మన న్యాయవ్యవస్థ బలహీనతకు అద్దం పడుతు న్నది. మరో వైపు ప్రధానమంత్రి అవినీతిపరులను వదలొద్దని నొక్కివక్కాణిస్తుంటే అవినీతి ఆరోపణలనెదుర్కొంటున్న వారు తమ అక్రమ సంపాదనతోమరింత బలవంతులుగా ఎదిగి వ్యవస్థలనే శాసిస్తున్నారు. ఇప్పటికైనా వివిధ న్యాయస్థానాల్లో జడ్జీల పోస్టులు పూర్తిగా భర్తీ చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులకేసులను సత్వరమే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గంలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడం అదే మార్గంలోకార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లోరోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వెకిలి వ్యాఖ్యలు అవసరమా?

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటనలకు వస్తున్న స్పందన చూసి పాలక పక్షనేతలు చాలా ఒత్తిడికి గురవుతున్నారు. చంద్రబాబు మాటలుప్రజలునమ్మరని,ఆయననైరాశ్యంలో ఉన్నారని మంత్రులు ఏవేవో వెకిలి, చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే నిజమైతే ఆయన పర్యటనలను అడ్డుకోవడమెందుకు? ఆయనపై రాళ్లు వేయించడమెందుకు? మూడున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసినమేలు,రాష్ట్రాభివృద్ధికి ఏమిచేశారోచెప్పుకోలేక ముఖ్యమంత్రి మెప్పు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇలాంటి పోకడలతో ప్రజలకు మరింత దూరం అవుతున్నారు!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# మిడ్ డే మీల్స్‌కు నిధుల కొరత!

**మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లోఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషిచేయాలి.వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి.**



వాసిలి సురేష్

విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజన సదుపాయం కలిపించే ప్రభుత్వ విధానాన్ని మధ్యాహ్న భోజన పథకం అంటారు. పేద బాలబాలికలు, పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్లడం మానివేయ కూడదనే ఉద్దేశంతో అన్నిరాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్రప్రభుత్వ పథకం ఇది.పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని మరో అయిదేళ్లు కొనసాగించాలని ప్రధాని మోడీ నేతృత్వంలో సెప్టెంబర్‌లో సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. 2021-22 నుంచి 2025-26 వరకు ఇది కొనసాగుతుంది. ఇందుకోసం కేంద్రప్రభుత్వం రూ. 54,061.73 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 31,733.17 కోట్లు ఖర్చు చేయనున్నాయి. కేంద్రం ఆహార ధాన్యాలపై అదనంగా రూ.45వేల కోట్లు వెచ్చించింది. దీంతో అయిదేళ్ల కాలానికి ఈ పథకంపై ప్రభుత్వాలు చేసే మొత్తం ఖర్చు రూ. 1,30,794.90 కోట్లకు చేరనుంది. ఈ పథకం కింద అయిదేళ్లపాటు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు పిల్లలకు తాజాగా వండిన వేడివేడి భోజనం అందిస్తారు. దేశవ్యాప్తంగా 11.20లక్షల పాఠశాలల్లో చదివే 11.80కోట్ల మంది పిల్లలకు దీనివల్ల ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలుపుతోంది. మధ్యాహ్నభోజనం ఇకపై పిఎం పోషణ్‌శక్తి నిర్మాణ్ స్కీమ్ (పిఎం పోషణ్)గా కొనసాగనుంది.ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడిచే పూర్వప్రాథమిక, బాలవాటికల్లో చదివే పిల్లలకూ దీన్ని వర్తింపచేస్తారు. 'తిథి భోజనం' పేరుతో స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి ప్రత్యేక సందర్భాలు,పండుగల సమయంలో పిల్లలకు ప్రత్యేక భోజనం అందించేలా చూస్తారు. పాఠశాలల్లో పోషకాహార పంట తోటలను అభివృద్ధిచేస్తారు. విద్యార్థులకు తోటల పెంపకంతోపాటు, ప్రకృతితో మమేకమయ్యే విధానాన్ని ప్రోత్సహిస్తారు. ఈ తోటల నుంచి వచ్చే ఆకుకూరలు, కూరగాయల ద్వారా పిల్లలకు మరిన్ని సూక్ష్మ పోషకాలు అందించడానికి వీలవుతుందని ప్రభుత్వం పేర్కొంది.ఇప్పటికే మూడు లక్షల పాఠశాలల్లో ఇలాంటి తోటలు ఉన్నట్లు తెలిపింది. అన్ని జిల్లాల్లో ఈ పథకానికి సామాజిక ఆడిట్ను తప్పనిసరి చేసింది. రక్తహీనత సమస్య అధికంగా ఉన్న జిల్లాలు, ఆకాంక్షిత జిల్లాల్లో పిల్లలకు అనుబంధ పోషకాలు అందిస్తారు. సంప్రదాయ వంటకాలు, స్థానికంగా అందుబాటులో ఉండే దినుసులు, కూరగాయలతో సరికొత్త వంటకాలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వంటల పోటీలు నిర్వహిస్తారు. పథకం అమలులో రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తారు. స్థానిక,ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చేందుకు స్థానిక సంప్రదాయ వంటకాలను ప్రోత్సహిస్తారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన విద్యార్థులు, రీజినల్



ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్,డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్)కు చెందిన ట్రెయినీ టీచర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఈపథకం అమలు తీరును పరీక్షించనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు పిఎం పోషణ్-జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నది. కుకింగ్‌కాస్ట్ 1 నుండి ఐదు తరగతుల వారికి ఐదు రూపాయల 88 పైసలు, యూపి, హైస్కూల్ విద్యార్థులకు ఎనిమిది రూపాయల 57 పైసలు చెల్లిస్తున్నారు. ఐదురూపాయలు, ఎనిమిది రూపాయలకు ఎలా భోజనం వండిపెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం ఆలోచనచేయాలి. కుకింగ్ కాస్ట్ పెంచాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్నభోజనం కుకింగ్ కాస్ట్, గౌరవ వేతనాలు చెల్లింపులో జాప్యం జరుగుతున్నది. మూడు నెలల నుంచి ఆరు నెలల వరకూ చెల్లింపుల్లో ఆలస్యమవుతున్నది. దీంతో మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు, నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో పిల్లలకు భోజన మెనులో మార్పులు చేస్తున్నది. పిల్లలు తినేందుకు ఇష్టపడని కిచిడీ పెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకూ మెనూలో వారంలో ఒకరోజు కిచిడీ ఉండగా దాన్ని పూర్తిగా తొలగించింది. మెనూలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మెనూ ప్రకారం పాఠశాలల్లో సోమవారం పొంగళి, ఉడికించిన గుడ్డు లేదా వెజ్ పలావు, గుడ్డుకూర, చిక్కీ. మంగళారం పులిహోర, టమాటా లేదా, దొండకాయ చట్నీ ఉడికించిన గుడ్డు. బుధవారం వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా ఉడికించిన గుడ్డు, చిక్కీ. గురువారం సాంబారన్నం, ఉడికించిన గుడ్డు. శుక్రవారం అన్నం, ఆకుకూర, పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ. శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, పొంగలి పెట్టాలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షించడానికి విద్యాశాఖ అధికారులతోపాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.దీంతో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి లోటుపాటులు లేకుండా జరుగుతున్నది. పరిశీలకులు భోజనాన్ని స్టాక్ రూమ్‌ను పరిశీలిస్తున్నారు. చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడని విధంగా పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నారు. పట్టిక ప్రకారం రోజువారీ మెనూను సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షిస్తున్నారు. మెనూ అమలుపై వివరాలను, ఫొటోలను జగనన్న గోరుముద్ద యాప్‌లో స్కూళ్ల హెచ్ఎంలు అప్‌లోడ్ చేస్తే ఆ వివరాలు సిఎం డ్యాష్‌బోర్డులో కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. వాటి ఆధారంగా పథకం అమలును అధికారులు సమీక్షిస్తున్నారు. అయితే మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషి చేయాలి. వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి. ●

# ఆదర్శరహిత రాజకీయాలే అనర్థహేతువులు

ఒబ్బిని సన్యాసిరావు

మనం జాతీయ రహదారిలో ఉన్నాం. వాతావరణ నరకానికి అని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్స్ ఈజిప్ట్‌లో జరుగుతున్న కాప్-27 సదస్సులో వ్యాఖ్యానించడం జరిగింది. అలాగే పారిశ్రామికీకరణకి ముందున్న ఉష్ణోగ్రతల కన్నా, ఒకటిన్నర సెంటీగ్రేడ్ డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలని ఉండేటట్టు చూడాలని గత సదస్సుల్లో చేసిన వాగ్దానాలు,ఒక్క అంగుళం కూడా ముందుకు సాగలేదన్న అభిప్రాయాలూ వెల్లడయ్యాయి. ప్రపంచమంతటా, ఈ విధమైన మానవ ప్రస్థానంలో, ఆదర్శ రాజ్యమన్నదే అగుపడదా అన్న వాస్తవం సామాన్య మానవుడికి కలిగే ప్రథమ సందేహం. ఇన్నితరాల, ఇన్ని యుగాల సంచిత నాగరికతా జ్ఞానం బతుకు భయాన్ని మాపడం లేదేమిటని సంశయాలతో సతమతమవుతున్నాడు సామాన్యుడు. పురివిప్పిన ప్రగతి అంతాస్వార్థ, వ్యామోహ, లాభాపేక్ష గుణాలతో వ్యవహరించే వ్యక్తుల అన్యాక్రాంతం అవడం చూసి అవాక్కవుతున్నాడు మామూలు మనిషి. అంతరిక్ష యానాలు చేస్తూ, గ్రహాల మీది నివాసాలకోసం పునాదులు వేస్తూ, నేల మీది మనిషిని మాత్రం ఆకలితో అనారోగ్యంతో, అష్టకష్టాలతో పెనుగులాటకు గురి చేయడం చేసి లోకం మీద నమ్మకానికి తిలోదకాలు ఇవ్వాలన్న నిర్ణయానికి కూడా వచ్చేశాడు నేటి మానవుడు. దైనిక బాధల కన్నా మనుష్యబాధలే లోకాన్ని ఎక్కువగా కృంగదీస్తున్నాయని, అందునా రాజకీయాలోని వారేఎక్కువ ప్రమాదకరంగా పరిణమిస్తున్నారని, ఆయుధ, జీవాయుధ యుద్ధాలతోనే కాకుండా సమస్త సంకటాల యుద్ధాలతో సామాన్యుల నడ్డివిరుస్తున్నారని లోకాభిప్రాయం నిశ్చయమైపోయింది. రాజకీయాలకీ, ఆదర్శాలకీ చుక్కెదురు అని వింటూ ఉంటాం. నేటి ప్రపంచ అగ్రరాజ్యాలూ,వాటి ఆధిపతులనూ పరిశీలించినప్పుడు ఇదే విషయం ధృపడుతుంది. శాశ్వత నాయకత్వం ఆపాదించుకోవడం, యుద్ధకాంక్షలతో చెలరేగిపోవడం, ప్రకృతి సంపదని వికృతపోకడలతో విష వాతావరణంగా మార్చడం ప్రథమ వాంఛగా మారిపోయింది. ఇరుగుపొరుగు దేశాలని పరిశీలించినప్పుడు,ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సైనిక పాలన చేపట్టడమూ, అవినీతి, బంధుప్రీతి, అనైతిక చర్యలతో దేశాన్ని అప్పులపాలు చేసి, ఆకలి కేకలకీ గురి చేయడమూ ఇంకోపక్క మత ఛాందస భావాలతో ఆటవిక న్యాయాలకి తెరతీస్తూ, అంతరంగాల వికాసాలని, సంస్కార నాగరికతలని అడ్డుకోవడమూ జరుగుతుంది. ఇక స్థానిక రాజకీయాల వ్యవహారాలకొస్తే చెప్పక్కరనే లేదు. రాజకీయ మీడియా సమావేశాల్లోని సంఘటనలే అందుకు సాక్ష్యం.ఈ మధ్య జరిగిన ప్రముఖ రాజకీయనాయకులు మీడియా సమావేశాల్లో చేతులతో చూపించిన చెప్పులు, మాటల్లో చూపించిన చెప్పులూ సిగ్గుని చిలకొయ్యకి తగిలించే సన్నివేశాలే. ఎంతసేపటికి రెండు వ్యాపార వర్గాలు, రెండూ రౌడీ ముఠాలు ప్రవర్తించినట్లే ఈ రాజకీయులు ప్రవర్తించడం కద్దు. సామాజిక సమస్యలూ, సామాన్యుని సమస్యలూ ఓట్ల రుతువులకే అంకితం చేయడం తప్ప ప్రజల భవిష్యత్తుని ఏ కోణాన దృష్టిలో పెట్టుకోవడం జరగదు.అవసరమైన సమస్యల మీద మీడియా సమావేశాలు ఉండవు. అనవసరమైన సమస్యల మీద, కక్షపూరిత ఎత్తుగడల రాజకీయాలతో ప్రజలని హింసిస్తూ గంటల తరబడి మెదళ్లని తొలిచేస్తుంటారు.మానసిక రోగులని చేస్తుంటారు. అంతెందుకు ఏయే తిట్లతో తమ మాతృభాషలో అనర్గళంగా ఎదుటి పక్షాలని సమర్థవంతంగా తిట్టగలుగుతున్నారో ఆ భాషే వాళ్ల మాతృభాష అస్తిత్వ సమస్యని ఎదుర్కొంటున్నా, కనుమరుగైపోతున్నా, పట్టించుకునే నాథుడే లేడు. జాతి మూలాలు,పునాదులు, సంస్కృతికి తర్పణాలు వదిలేస్తున్నారు. ప్రతిపక్షాల గొంతులకి ఎన్నిగాట్లు పెట్టాలో అన్ని గాట్లు పెడుతుంటారు.అధికార దుర్వినియోగంలో ఆర్థిక, దుర్వినియోగంతో తాజాగా జరిగిన ఉప ఎన్నికలో సరాసరి ఓటుకు తొమ్మిదివేలు లెక్కనచెల్లించి కోట్లాది రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఓ ప్రజాసంస్థ కేంద్ర ఎన్నికల సంస్థకి ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.ఇక వాతావరణ సమస్యని తీసుకుంటే ఇప్పుడిప్పుడే ఢిల్లీ తేరుకుని స్వచ్ఛవాయువుని పీలిస్తుంది అని వార్తలు చూస్తున్నాం. తీవ్రమైన వాయు కాలుష్యం బారినపడి. తద్వారా జనజీవనం ఎలా స్తంభించిందో మనంచూశాం.బడులు మూసేయడం దగ్గర నుంచి రోజు తప్పించి రోజు వాహనాల నియంత్రణవరకూ. ఇదంతా రాజకీయ దూరదృష్టి లేకపోవడమే. వికేంద్రీకరణ సమస్యని తప్పుడుభాష్యాలతో, పాక్షిక నిర్వచనాలతో చూసి, ప్రజలని తిరోగమన దారిపట్టించడంలో మన రాజకీయులది అందెవేసిన చేయి.కాలం సమసమాజ దిశగాప్రయాణం సాగిస్తుంది.అందుకు నిత్యపోరాటాలు జరుగుతుండడం చూస్తూనే ఉన్నాం. మనదేశా నికివస్తే స్వాతంత్ర్యం అనంతరం రాష్ట్రాలుగా వికేంద్రీకరణ జరిగింది. సామాజికంగా రిజర్వేషన్స్ ద్వారా వికేంద్రీ కరణ జరుగుతున్నది. అలాగే రాష్ట్రాల్లో మండలాలు, జిల్లాలు ప్రాతిపదికన మరింత వికేంద్రీకరణ జరుపుతున్నారు. ఇంకా ఆర్థికంగా కూడా వికేంద్రీకరణ అంశంగా విభిన్న పథకాలు రచించి,అమలు చేస్తు న్నారు. అయితే రాజ్యాంగ బద్ధంగా నియమించబడిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు మూడు రాజధానుల వికేంద్రీకరణ అమలుకి సంబంధించి ఎంతరాద్ధాంతం జరుగుతుందో చూస్తూనే ఉన్నాం. ●

# కల్లుగీత వృత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి



కోట దామోదర్

పురాతన కాలం నాటి గ్రంథాలన్నీ తాళపత్రాలే అంటే తాటాకుల మీద రాసినవే. అవి నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే ఆ ఆకులోని వైశిష్ట్యం ఏమిటో తెలుస్తోంది. పురాణాలు, ఇతిహాసాలలో తాటిచెట్టు గురించిఎంతో గొప్పగా వివరించబడింది. అన్నమయ్య కీర్తనలు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం లాంటి అమూల్యమైన విషయాలెన్నో తాళపత్ర గ్రంథాలపైనే రాయబడింది. అలాగే తాటిచెట్టు నుండి లభించే కల్లును ప్రకృతిఔషధంగా పురాణాలలో సురాపానం పేరుతో ప్రస్తావించడం చాలా గొప్ప విషయం. స్వర్గలోకంలో అమృత భాండం ఒలికి జారిన అమృతపు చుక్కభూమి మీదపడి తాళవృక్షమై మొలిచిందట. ఈ మాటలో ఎంత నిజముందో తెలియదుకానీ మానవ జాతి మనుగడలోను కల్లుపాత్ర కీలకమైనది. తాటి చెట్టు అనగానే ఠక్కున గుర్తుకొచ్చేది కల్లు. అది మానవుని నుంచి ఆధునిక మానవుని వరకు కల్లుసేవించడం ఆనవాయితీగా వస్తుంది. తాటికల్లు అత్యంత ఆరోగ్యదాయకమైన ప్రకృతి సిద్ధమైన పానీయం. ఒకప్పుడు ప్రజలు పొద్దున్న నుండి సాయం కాలం వరకు చేసిన శ్రమ నుండి ఉపశమనం పొందడానికి కల్లుని సేవించేవారు. ఒకప్పుడు ఇంటికి బంధువులొస్తే కల్లు,గుగ్గిలతో మర్యాద చేసేవారు. శ్రమ జీవులకు, కల్లుకు విడదీయరాని బంధం ఉండేది. అలాంటిది కాలక్రమేపి నేడు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహంతో లిక్కర్, బ్రాందీ, విస్కీ,రమ్ము, శీతలపానియాలు (థమ్స్అప్, కోకోకోలా, స్ప్రైట్, మాజా) అనేకం రావటంవలన కల్లు తాగేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. అందు ఫలితంగా దీనిపై ఆధారపడ్డ లక్షలాది మంది గీతకార్మికుల బతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అందుకు కారణం ప్రభుత్వమే. ఎందుకంటే ప్రైవేట్ సంస్థలు శీతలపానీయాల మీద టీవీలలో అడ్వర్టైజ్‌లు ఇచ్చి ఆకట్టుకుంటుంటే ప్రభుత్వం మాత్రం కల్లు ఆరోగ్యానికి ఏవిధమైన మేలు చేస్తుందో ప్రజలకు అడ్వర్టైజ్ రూపంలో చెప్పకపోవడం ఇందుకు ముఖ్యకారణం అనేచెప్పాలి. నేటి యువత మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత కల్లుకు ఇవ్వకపోగా దానిని చులకన చేసి చూడటం అత్యంత బాధాకరమైన విషయం. అంతేగాక వ్యవసాయం వంటి ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కల్లుగీత వృత్తిలో ఎలాంటి అధునిక పద్ధతులను, విధానాలను తీసుకురాకపోవడంతో ఆ వృత్తి దెబ్బతింటోంది.ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ గౌడన్న తన సంప్రదాయ వృత్తిని బతికించుకోవడానికి ఎంతో ప్రయాసపడుతున్నాడు. పూటగడవడం కోసం గౌడన్న పొద్దుపొద్దుగాల కత్తుల పొదితో మోకేసుకొని తాళ్లల్ల ప్రత్యేక్షమవుతాడు. సుమారు 10 నుండి 18



మీటర్ల ఎత్తున చెట్లని తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అవలీలగా ఎక్కడంతోపాటు పెద్దపెద్ద కల్లుకుండలను వెదురుబద్దల సహాయంతో ఎర్రటిఎండలో ఒంటినిండా చెమటతో వాటినిమోయగలిగే అసలైన బహుబలి అంటే గౌడన్నే, వెదురుబద్దతో కుండలను మోయడం కేవలం గౌడన్నకే సాధ్యం. చెట్టెక్కిన తరువాత ఏదైనా అకస్మాత్తుగా సంభవిస్తే ఇక తన ప్రాణాలు గగనమే. తాటి చెట్టుపైన కొన్ని విషపూరితమైన పాములు, తేలు, ఉడుములు వంటి ప్రమాదకరమైన జీవులతో పోరాడుతాడు. అనుకోకుండా అవి కాటేస్తే కిందకు దిగేవరకు తాను బతికే అవకాశం ఉండదు. అడవిలో అప్పటికప్పుడు చికిత్స అందించేవారు కూడా ఉండరు. ఇలాంటివృత్తిని ఎంతో ధైర్యంతో కొనసాగిస్తున్న గౌడన్నని అభినందించాల్సిందే. నిజానికి వీరి వృత్తిచావుతో పోరాటమే అనటంలో అతిశయోక్తిలేదు. కల్లుగీత కార్మికుల పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఎన్నోఉన్నాయి. తెంగాణ ఏర్పాటు తర్వాత గౌడన్న చెట్టుపై నుండి పడిచనిపోతే వారి కుటుంబానికి ఐదు లక్షల నష్టపరిహారం అందచేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మేము బతుకున్నప్పుడే మంచి మార్గాన్ని చూపే పథకాలుంటే బాగుంటుంది అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వం వీరిని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి వృత్తికి సరిపడా నూతన పరికరాల కోసం అధ్యయనం చేసి వృత్తి కొనసాగించే విధంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా తెలంగాణలోని గ్రామాలలో శుభకార్యాలకే గాక అన్ని రకాల కార్యాలకు, వేసవి కాలంలో కల్లుసేవించేవారి సంఖ్యఎక్కువ. విందు, వినోదాలకు స్నేహితులతో కలిసి తాళ్లల్ల ముచ్చటిస్తూ కల్లుతాగే మధురమైన జ్ఞాపకాలు పల్లెవాసులు ఎన్నటికీ మరువలేనవి మరువురానివి. గ్రామాలలో కల్లు మాత్రమే కాకుండా తాటి ఆకులను వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తుంటారు. పేదవాడిగూటికి పైకప్పుగా ఈ తాటికమ్మలు వాడేవారు. వేసవికాలంలో విలాసవంతమైన భవంతులకంటే పూరిగుడిసెల్లో వేడి తీవ్రత తక్కువ. పెళ్లిపందిరికి, చాపలు, బుట్టలు, సంచులు, విసనకర్రలు, టోపీలు, గొడుగులు, తయారుచేసుకోవడానికి తాటాకులు ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో తాటి మొద్దులతో ఇళ్లనిర్మాణం సర్వసాధారణం. అంతేగాక వేసవిలో తాటిముంజలు అమితమైన చలవనివ్వడంతోపాటు తక్షణ శక్తిని, దాహార్తిని తీర్చడానికి బాగా ఉపయోగపడతాయి.ఇది ప్రకృతి సిద్ధమైన సహజ పానీయం.నీరాలో ఉండే ప్రోబయాటిక్స్ రోగనిరోధక శక్తిని పెరగడానికి దోహదం చేస్తుంది. లీవర్ లేదా కాలేయసంబంధిత వ్యాధులకు నివారిణిగా పనిచేస్తుంది. కిడ్నీలో రాళ్లను నివారించడంతోపాటు అప్పటికే ఏర్పడిన రాళ్లను కరిగిస్తుంది. తాటిబెల్లం, తాటి పంచదారవల్ల కూడా మంచి ప్రయోజనాలున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తాటిచెట్లు కనుమరుగవుతున్నాయి. కొందరి స్వార్థప్రయోజనాల కోసం చెట్లని నరికేస్తున్నారు. ఇలాంటి కల్పతరువు వంటి తాటిచెట్లు కనుమరుగు అవుతుంటే గ్రామీణ ప్రాంతాల ప్రజల మనుగడ ప్రశ్నార్థకమవుతుందనే ఆవేదన నెలకొంది. వంద సంవత్సరాలకుపైగా జీవించే తాటిచెట్టు పేదవాడి కల్పతరువు. గౌడన్నల బతుకుతెరువు. ఈ విషయం ప్రభుత్వం గుర్తిస్తే గౌడన్నలకు ఆదరువు. ●

## మహాత్ముడి హత్యకోసం

# గాడ్సేకు తుపాకీ సమకూర్చింది సావర్కరే

### గాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు21:** వినాయక్ దామోదర్ సావర్కర్ కొందరి దృష్టిలో వీర సావర్కర్..మరికొందరి దృష్టిలో పిరికివాడు. ఏది నిజమో తెల్చుకునేందుకు నేటి తరానికి అయోమయం కలిగిస్తోన్న కథనాలు.. ఇటీవల సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన విమర్శలపై ఓవైపు దుమారం రేగుతుండగా..మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ మరో సంచలన ఆరోపణ చేశారు. గాంధీని చంపేందుకు గాడ్సేకు తుపాకీని సమకూర్చింది సావర్కరేనని తుషార్‌గాంధీ ఆరోపించారు. సావర్కర్ బ్రిటీష్‌వారికి సహకరించడమేకాదు, గాంధీని చంపేందుకు నాథూరాం గాడ్సేకు తుపాకీ సమకూర్చడంలో సహకరించారని తుషార్‌గాంధీ ట్వీట్ చేశారు. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు వరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదని అన్నారు. తాను చేస్తోంది ఆరోపణ కాదని, చరిత్రలో ఈ విషయం నమోదైందని తుషార్‌గాంధీ పేర్కొన్నారు. పోలీస్ రికార్డుల ప్రకారం 1948 జనవరి 26, 27 తేదీల్లో గాడ్సే, వినాయక్ ఆప్టేలు సావర్కర్‌ను కలిశారు. అప్పటివరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదు. తుపాకీ కోసం ముంబయి అంతా ఆయన వెతికారు.

ఆ తర్వాత ఢిల్లీకి..అటు నుంచి గ్వాలియర్ వెళ్లారు. అక్కడ ఆయనకు తుపాకీ లభ్యమైంది. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు ఇది జరిగింది.

ఇందులో కొత్తగా నేను చేస్తున్న ఆరోపణలేమీ లేవని తుషార్‌గాంధీ పేర్కొన్నారు.



# పనిమనిషిని హింసించినందుకు

### ఎన్ఆర్ఐ మహిళకు శిక్ష ఖరారు

**సింగపూర్, నవంబరు 21:** భారతీయ మూలాలున్న 64 ఏళ్ల మహిళ తన కుమార్తెవద్ద నియమితులయిన పనిమనిషిని చని పోయేంతవరకూ కొట్టడంపై దాఖలయిన కేసులో ఆమెకు ఇపుడు శిక్ష ఖాయం అన్నట్లుగా ఉంది. సోమవారం ఆమె తాను నిర్దయగా వ్యవహరించానని, తనకుమార్తె పనిమనిషిపట్ల తాను అలా వ్యవహరించడం తప్పేనని కోర్టు ముందు అభ్యర్థించింది. ప్రేమా ఎస్ నారాయణసామి అనే ఈ మహిళ నేరం రుజువయింది. ఆమెపై 48 అభియోగాలు నమోదయ్యాయి. ఆమెకుమార్తెవద్ద పనిచేస్తున్న ప్యాంగ్‌ఎన్‌గైడాన్‌ను ఉద్దేశ్యపూర్వకంగానే కొట్టి గాయపరిచిందని, దీనితో ఆమెకు మెదడుపై తీవ్ర గాయం అయి రక్తంకూడా స్రవించిందని అలాగే ఆమెకు మెడవద్దకూడా తీవ్ర గాయం అయిందని దర్యాప్తులో నమోదయింది. 2016 జులై 26వ తేదీ ఈ సంఘటన జరిగిందని, ఈ మధ్యకాలంలో పదేపదే ఆమెను కొట్టి గాయప రిచిందని కూడా అభియోగాలున్నాయి. ఆమెపై నీళ్లుపోసి, తన్ని, గుద్ది, కొట్టడంచేసిందని, మెడపట్టుకుని గుంజడం, ఆకలితో అలవ టించేలా చేయడం వంటివిచేసిందని తేలింది. అంతేకాకుండా ఆమెజుట్టుపట్టుకుని ఈడ్చుకు వెళ్లేదని సిసిటివి ఫుటేజిలో నమోదయింది. ఇంట్లో ఉన్న సిసిటివికెమేరా ఫుటేజిలను తీసుకున్న సిబ్బంది ఆమె ఉద్దేశ్యపూర్వకంగానే ఈనేరాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. ప్రేమ కుమార్తె గాయత్రి మురుగాయన్ ఒక పోలీస్ అధికారి భార్య అయితే ఆమెకు 2021లో 30 ఏళ్లపాటు జైలుశిక్షను విధించారు. ఇపుడు 41 ఏళ్ల గాయత్రి పై 28 అభియోగాలు రుజువుకాగా మరో 87 అభియోగాలను కూడా కోర్టు పరిశీలిస్తోంది. పనిలోచేరే సమయానికి ఆమె ఇంట్లో ఉన్న పనిమనిషి నాంగైడాన్ 39 కిలోల బరువు ఉండేదని, ఆమె చనిపోయానాటికి ఆమె 24 కిలోలకు తగ్గిపోయిందని కోర్టుకు దర్యాప్తు అధికారులు నివేదించారు. హైకోర్టు న్యాయ మూర్తి సీకే ఊన్ మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వక నేరాల్లో అత్యంతఘోరమైనదిగా ఈకేసును పరిగణించాలని అభిప్రాయపడ్డారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 406, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,69,421

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 406 కేసులు నమోదయ్యాయి. 12 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,69,421కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,32,433 మంది కోలుకోగా 6402 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,586కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,213కి చేరగా, 79,85,998 మంది వరకు కోలుకున్నారు. 1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,270కి చేరింది. అందులో 67,51,899 మంది కోలుకున్నారు. 71, 472మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,789కి చేరింది. అందులో 40,28,933మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,862కి చేరింది. అందులో 35,55,332 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



### కేజ్రీవాల్ రోడ్‌షోలో మోడీ, మోడీ అంటూ నినాదాలు

## నచ్చిన నేతకు జైకొట్టవచ్చని

# సమర్థించిన ఆమ్ ఆద్మీ చీఫ్

**గాంధీనగర్, నవంబరు 21:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వింత అనుభవం ఎదురయింది. రాష్ట్రంలోని పంచమహల్ జిల్లాలోని హాలోల్‌లో కేజ్రీవాల్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకచోట ప్రజలను ఉద్దేశించి కేజ్రీవాల్‌మాట్లాడుతున్నారు. ఒకవైపు ఆయన మాట్లాడుతుంటే కొంతమంది జనం మోడీ, మోడీ అంటూ నినాదాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా కేజ్రీవాల్ వారిని నిలువరించి, వారికి ఇష్టమైన నేతలకు జైకొట్టనివ్వాలని సూచించారు. నినాదాలు చేసేవారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ కొంతమంది మిత్రులు ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేస్తున్నారు. కానీ వారి పిల్లలకు స్కూళ్లు నిర్మించి ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తు ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తుఇచ్చేది ఈ కేజ్రీవాలే అని చెప్పారు. మీకు నచ్చిన నేతకు జైకొట్టండి. మాకు ఎవరిపైనా శత్రుత్వం లేదు. ఏదో ఒకరోజు మీ మనసులను మేం గెలుచుకుంటాం. ఇప్పుడు మోడీ మోడీ అన్నట్లుగానే భవిష్యత్తులో ఒకరోజు కేజ్రీవాల్, కేజ్రీవాల్ అనిపించుకుంటామని ఆప్ చీఫ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీలు ప్రజల దగ్గరికి వస్తున్నాయన్న కేజ్రీవాల్. అందులో ఏ పార్టీ కూడా స్కూళ్లు, ఆసుపత్రులు కట్టిస్తానని చెప్పట్లే దని విమర్శించారు. ఉచిత విద్యుత్తు ఇస్తామని కానీ ఉద్యోగాల కల్పన గురించి కానీ నిరుద్యోగభృతి గురించి కానీ ఏ పార్టీ నేత కూడా మాట్లాడడని వివరించారు. ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే వీటి గురించి మాట్లాడుతుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలకు తను చేసే విజ్ఞప్తి ఒక్కటేనని చెబుతూ 27 యేళ్ల పాటు వేరేవాళ్లకు అవకాశమిచ్చారు, మాకు ఒక్క అయిదేళ్లు అవకాశమిచ్చి చూడండి. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే మరోసారి గుజరాత్ వైపు చూడను అని కేజ్రీవాల్ గుజరాత్ ప్రజలను అభ్యర్థించారు.



## హైవేపై ఒకే ప్రమాదంలో 48 వాహనాలు ధ్వంసం

### 38 మందికి గాయాలు

**పుణె, నవంబరు 21:** పూణెలో రహదారిపై జరిగిన ప్రమాదంలో ఏకంగా 48 వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో 38 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంతో పుణె, బెంగళూరు రహదారి మొత్తం బ్లాక్ అయిపోయింది. దీనికంతటికీ ఓ ఆయిల్ ట్యాంకర్ కారణమైంది. పూణెలోని నవాలే బ్రిడ్జి వద్ద ఈరోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఓ ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి ముందున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. దాంతో ట్యాంకర్‌లోని ఆయిల్ లీక్ అయి రోడ్డు మీద పడింది. దాని కారణంగా మరిన్ని వాహనాలు రోడ్డుపై పట్టుకోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఒకేచోట పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం అవగా 30 మందికి గాయాలయ్యాయి. పలువురికి తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పూణె మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ లారీ బ్రేకులు ఫెయిల్ అవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. చాలా కార్లు వాటి ముందున్న కంటైనర్ల కిందకి చొచ్చుకుపోయి నుజునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదాన్ని చిత్రీకరించిన కొందరు ఆ వీడియోను నెట్ లో షేర్ చేశారు.

## కులాంతర వివాహంచేసుకుందని కుమార్తెను కాల్చి చంపిన కిరాతక తండ్రి

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని మథురా యమునా ఎక్స్‌ప్రెస్‌వే పక్కనే ఒక స్యూట్‌కేసులో యువతి మృతదేహం గుర్తించిన కేసులో ఆమె తండ్రే కుమార్తెను హత్యచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆయుషిచౌదరి తల్లితండ్రులు ఈకేసులో హత్యచేసారన్న అభియోగాలపై అరెస్టుచేసినట్లు మథుర ఎస్‌పి తెలిపారు. నితేష్ యాదవ్ తన కుమార్తెను కాల్చి చంపాడని, తనకు తెలియకుండా తనకు చెప్పకుండా కొద్దిరోజులు బయటికి వెళ్లిందన్న ఆగ్రహావేశాలే ఈ ఘాతుకానికి ఒడిగట్టేలాచేసాయన్నారు. అంతేకాకుండా మరొక కులానికి చెందిన వ్యక్తిని వివాహంచేసుకుందని, దీనివల్ల రాత్రుళ్లు పొద్దుపోయేవరకూ ఇంటికి రావడంలేదని తండ్రికి కోపంగా ఉందని పోలీసులు విచారణలో తేల్చారు. ఆయుషి చౌదరి ఢిల్లీలో బిసిఎ చదువుతోంది. స్యూట్‌కేసును రికవరీచేసిన తర్వాత పోలీసులు ఫోన్లను ట్రాకింగ్‌చేయడం ప్రారంభించారు. సిసిటివి ఫుటేజి, సోషల్‌మీడియా తనిఖీలతోపాటు ఢిల్లీలో కూడా పోస్టర్లను వేసారు. ఈ మహిళ ఎవరన్న అంశంపై విస్తృత ప్రచారంచేసారు. ఒక గుర్తుతెలీని కాల్‌ద్వారా ఆదివారం ఉదయం ఆమె వివరాలు తెలిసాయి. ఆ తర్వాత ఆమె తల్లి, సోదరుడు ఫోటోలద్వారా ఆమెను గుర్తుపట్టారు. దక్షిణఢిల్లీలోని బాదర్‌పూర్‌లో తండ్రి నివసిస్తున్నాడు. ఆతడిని వెంటనే అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. అంతేకాకుండా మృతదేహాన్ని గుర్తించేందుకు కూడా తీసుకెళ్లారు. పోలీసు దర్యాప్తులు ఆయుషి తనకులం కాని వేరొక కులానికి చెంది, ఛాత్రపాల్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకుందని తన కుటుంబానికి తెలియకుండా వివాహంచేసుకున్నట్లు తండ్రినుంచి సమాచారాన్ని రాబట్టారు. ఆమె నిర్లక్ష్య వైఖరి, తరచూ లెక్కలేని తనాన్ని తల్లితండ్రులు భరించలేకపోయారు. ఆమెను తన లైసెన్సు ఉన్న తుపాకితోనే ఆయుషిని కాల్చిన తండ్రి నితేష్‌యాదవ్ ఆమె శరీరాన్ని ఒక సూట్‌కేసులో ప్యాక్‌చేసి మథురాలో విసిరివేసాడు. ఒక పెద్ద ఎర్రటి సూట్‌కేసులో ప్లాస్టిక్‌సంచిలో ప్యాక్‌చేసి యమునా ఎక్స్‌ప్రెస్‌వేవద్ద గుర్తించామని మథుర పోలీసులు తెలిపారు. యుపిలోని గోరఖ్‌పూర్‌కు చెందిన బాలుని గ్రామంలో ఈకుటుంబం నివసించేదని తర్వాత రాజధాని ఢిల్లీకి మకాం మార్చారని, అక్కడే నితీష్‌యాదవ్‌కు ఉపాధి లభించిందని పోలీసులు తెలిపారు.



# పిడిఎస్ కుంభకోణం కేసు బదలీకి

# సుప్రీం ఓకే

### ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ పిటిషన్‌పై విచారణకు సమ్మతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో (పిడిఎస్) అవినీతి కుంభకోణం కేసును బదలీ చేయాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణకు సుప్రీం సమ్మతించింది. చత్తీస్‌గఢ్ వెలుపల చోటుచేసుకున్న ప్రజాపంపిణీ వ్యవస్థలోని అవినీతి కేసు బదలీపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత వ్యంలోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విచారణ చేపట్టనున్నది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ అడ్వొకేట్ కపిల్‌సిబాల్.. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లిలతో కూడిన బెంచ్‌కు విన్నవిస్తూ జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని బెంచ్ ముందుకు సోమవారం ఇడి పిటిషన్ మళ్లీ విచారణకు వచ్చిందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో సోమవారం అదే బెంచ్ ముందుకు పిటిషన్ విచారణకు వచ్చిందో వివరిస్తూ.. దీన్ని తనతోపాటు జస్టిస్ అజయ్‌రస్తోగి, ఎస్. రవీంద్రభట్‌లతో కూడిన బెంచ్ నిర్దేశించిన రోజున విచారణ చేపడతామని సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ఈ అవినీతి కుంభకోణం కేసును జస్టిస్ షా నేతృత్వంలోని ఇద్దరు సభ్యుల బెంచ్ విచారించడం తగదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం పేర్కొన్నదని, దీనిని ముగ్గురు సభ్యుల బెంచ్ విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేయడంతో సిజెఐ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ముందుకు సీనియర్ అడ్వొకేట్ సిబల్ దాఖలుచేసారు. చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేతృత్వంలోని రమణ్‌సింగ్ ప్రభుత్వ హయాంలో 2015 ఫిబ్రవరిలో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చింది. నగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఎఎన్) కార్యాలయాలపై ఎసిబి దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు లెక్కల్లో చూపని నగదు రూ. 3.64 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర రాజధాని నయారాయ్‌పూర్‌లోని రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు, ఇతర అధికారులు బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సేకరణ, రవాణా సందర్భంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆ ఎఫ్ఐఆర్‌లో అభియోగాలునమోదుచేసారు.

## నేతాజీ చరిత్రను వక్రీకరించకుండా

# చర్యలు చేపట్టాలి

### కేంద్రాన్ని ఆదేశించాలంటూ హైకోర్టులో బంధువుల పిల్



**కోల్‌కతా, నవంబరు21:** నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లాంటి నేతల జీవితగాథల్ని వక్రీకరించ కుండా అడ్డుకోవాలని కలకత్తా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేతాజీ సమీప బంధువులైన సౌమ్య శంకర్‌బోస్, చంద్ర కుమార్ బోస్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. సినిమాలు, వివిధ మాధ్యమాల్లో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరించకుండా కేంద్రం చర్యలు తీసుకునేలా దిశానిర్దేశం చేయాలని పిల్‌లో కోరారు. నేతాజీపై కేంద్రం ఇప్పటికే పలు కమిషన్లతో విచారణ చేపట్టి, ఆ నివేదికలను పార్లమెంట్ ముందుం చిందని..కానీ, కొన్ని మాధ్యమాలు తమ లాభార్జన కోసం నిర్ధారణకాని కొత్త విషయాలతో చరిత్రను వక్రీకరిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై వచ్చే వారం విచారణ జరుగుతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. జపాన్ నుంచి అస్థికలు తెప్పించాలి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2016..17లో రహస్య పత్రాలను పరిశీలించిన తర్వాత నేతాజీ 1945, ఆగస్టు 18న అమరుడయ్యారని నిర్ధారించారు. కానీ, కొంతమంది వ్యాపార దృష్టితో నేతాజీ విమాన ప్రమాదం నుంచి బతికి బయటపడ్డారంటూ చరిత్రను వక్రీకరిస్తున్నారని పిల్‌లో పేర్కొన్నారు. కల్పితగాథల్ని కట్టడి చేయాలని, అందుకు కేంద్రం చొరవ చూపాలని కోరారు. అత్యంత క్లిష్ట సమయంలో నేతాజీ దేశం కోసం జీవించారని పిటిషనర్లు గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన చర్యలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉన్న నేతాజీ అస్థికలను స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్లు కోరారు.

## చిన్నదేశాల్లో మహమ్మారిపై పెరుగుతున్న చింత

### 64.32కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 66.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. స్వల్పస్థాయిలో పెరుగుతున్నా చిన్న దేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. వ్యాక్సిన్ అంతగా లేని దేశాలయితే మళ్లీ ఎక్కడ మరోవేవ్‌గా మారుతుందోనన్న ఆందోళన పెరుగుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి 64.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.26 లక్షలమందిచనిపోయారు. మరో 36,118 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.24 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.56 లక్షలమందిచనిపోయారు. మరో 7634 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలో 23.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.87 కోట్లమందికికరోనాసోకి 15.61 లక్షలమంది చనిపోయారు. మరో 7928 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.93 లక్షలవరకూ నమోదుకాగా మరో 64.43 లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,131 మందికి సీరియస్‌గా ఉంది.



# స్టేషన్‌లోకి దూసుకొచ్చిన గూడ్స్ రైలు - ముగ్గురు మృతి

**భువనేశ్వర్, నవంబరు 21:** ఒడిశా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లా కొరాయి రైల్వేస్టేషన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఓ గూడ్స్ రైలు అదుపుతప్పి ప్లాట్‌ఫాం మీదకు దూసుకొచ్చింది. దీంతో 10 బోగీలు బోల్లాపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు బోగీల కిందపడి మరణించారు. ప్రయాణికులు నిరీక్షించే గది సమీపంలో ఈ ప్రమాదం చోట చేసుకోవడంతో రైలు బోగీల కొంద మరికొంతమంది ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంతో రైల్వే స్టేషన్ కూడా దెబ్బతింది. ఘటనా స్థలంలో సహాయక బృందాలు సహాయక చర్యలను ముమ్మకంగా చేపట్టాయి. గాయపడిన పలువురిని సమీపంలోఇన ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్లు తాత్కాలికంగా రద్దయ్యాయి. మరోవైపు ఈ ప్రమాదం కారణంగా రైల్వేస్టేషన్‌లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా కొంతభాగం కూలిపోయింది. రైలు ప్రమాద ఘటనపై ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు.



## ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన శాడిస్టు ప్రియుడు

**ఆజమ్‌ఘర్, నవంబరు 21:** తన స్నేహితురాలిని చంపి ముక్కలుచేసిన కేసులో ప్రియుడు ప్రిన్స్‌యాదవ్ పోలీసులనుంచి తప్పించుకోబోతుండగా ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రిన్స్ యాదవ్‌కు తలలో బుల్లెట్ గాయంతో మృతిచెందాడు. ప్రిన్స్ తన ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన సంఘటనలో ఆమె తలను రాబట్టేందుకు నిందితుడిని స్పాట్‌కు తీసుకునివెళ్లారు. ఆసమయంలో తప్పించుకోబోతున్న ప్రిన్స్‌యాదవ్‌ను పదేపదే హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో కాల్పులుజరపాల్సి వచ్చిందిన పోలీసులు తెలిపారు. దేశవాళీ తుపాకిని ఒకదానిని గుర్తించామని, ఆపిస్టోలుతో పోలీసులను బెదిరించాడని కస్టడీనుంచి తప్పించుకోవాలనిచూసినట్లు పోలీసులుతెలిపారు. ఈనెల 15వ తేదీ కొందరు స్థానికులు పాశ్చిమి గ్రామంలోని ఒక బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలిపారు. ఆరాధన అనే మహిళగా పోలీసులు గుర్తించారు. ఆమెమృతదేహం నగ్నంగా కనిపించింది. రెండు మూడు రోజులుగా బావిలో పడి ఉందని ఎస్‌పి అనురాగ్ ఆర్య వెల్లడించారు. ఢిల్లీలో ఆఫ్తాబ్‌కేసు విచారణకొనసాగుతున్న తరుణంలోనే అదేతరహా కేసు ఒకటి మళ్లీ వెలుగులోకి వచ్చింది. అయితే ఈకేసులో యాదవ్ తన తల్లితండ్రులు, సోదరుడు కుటుంబసభ్యులతో ఆరాధనను చంపాలని నిర్ణయించుకున్నారని ఆమె వేరొకరిని పెళ్లిచేసుకుందన్న కక్షతోనే హత్యచేసినట్లు తేలింది.

## చిక్‌మగళూరులో ఎమ్మెల్యేపై దాడి పరామర్శలకు ఆలస్యంగా వచ్చారని

# గ్రామస్తుల ఆగ్రహాం

**బెంగళూరు, నవంబరు 21:** ఏనుగు దాడిలో జనం ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహించారు. మృతదేహంతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే వచ్చారు. అయితే ఇంత ఆలస్యంగా రావడమేంటని మండిపడ్డ జనం సదరు ఎమ్మెల్యేను తరిమికొట్టారు. పోలీసులు కల్పించుకుని అతికష్టం మీద ఎమ్మెల్యేను జనం బారి నుంచి కాపాడారు. కర్ణాటకలోని చిక్క మగ ళూరులో చోటు చేసుకుందీ ఘటన. చిక్కమగళూరు చుట్టుపక్కల ప్రాంతంలో ఇటీవల ఏనుగుల దాడులు పెరిగిపోయాయి. తరచుగా ఏనుగుల బారిన పడి జనం చనిపోతున్నారు. ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలంటూ గ్రామస్థులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా మరో మహిళపై ఏనుగు దాడి చేసి చంపేసింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్థానిక ఎమ్మెల్యే, బిజెపి నేత ఎంపి కుమారస్వామి గ్రామానికి వచ్చారు. అయితే జనం చనిపోతున్నా పట్టించుకోరా? మృతదేహంతో తాము ఉదయం నుండి ఆందోళన చేస్తుంటే తీరిగ్గా సాయంత్రానికి వస్తారా అని జనం ఎమ్మెల్యేను నిలదీశారు. ఎమ్మెల్యే కూడా అంతే తీవ్రంగా బదులివ్వడంతో మాటా మాటా పెరిగింది. రెచ్చిపోయిన జనం సదరు ఎమ్మెల్యేపై దాడి చేశారు. ఊళ్లో నుంచి తరిమికొట్టారు. ఈ లోపు అక్కడికి చేరుకున్న



# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

## ఉద్యోగాలు సాధించేలా కోర్సులు: విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. విద్య పూర్తికాగానే ఉద్యోగాలను సాధించేలా కోర్సులుండాలన్నదే తమ అభిమతమన్నారు. విద్య ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందాలి అనే అంశంపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి టీసీఎస్ ఐయాన్, టీసీఎస్ ఆన్‌లైన్ సంయుక్తంగా సోమవారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో కాన్క్లేవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మన్ వెంకటరమణ, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీసీఎస్ కంట్రీహెడ్ గోపాలకృష్ణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటి విద్యలు కూటి కొరకే అన్నట్టుగా.. ఎంత చదివినా అంతిమంగా ఉద్యోగాలు సాధించేలా కోర్సులుండాలన్నదే తమ అభిమతమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఏటా లక్షల సంఖ్యలో విద్యార్థులు పట్టాలు చేతిలో పట్టుకొని కోటి ఆశలతో బయటికొస్తున్నారు.. కానీ వారిలో అందరూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని అన్నారు. దీనిని సమూలంగా మార్చాల్సిన అవసరముందన్నారు. కొన్ని కాలేజీల్లో విద్యార్థులు పోటీపడి చేరుతుంటే.. మరికొన్నింటివైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కారణంగానే ఆయా కాలేజీల్లో పోటీపడి చేరుతున్నారని.. రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో విద్యార్థులు పోటీపడి చేరే రోజులు రావాలని మంత్రి సబిత ఆకాంక్షించారు. ఆ దిశగా కోర్సులను రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని.. ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంలో రాష్ట్రం ముందుందని చెప్పారు. గత 8 ఏళ్లల్లో 17వేలకు పైగా పరిశ్రమలు రాగా సుమారు 15 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. కొత్తగా 1500కుపైగా ఐటీ కంపెనీలు రాష్ట్రానికి రాగా.. 7 లక్షల ఉద్యోగులు ఈ రంగంలో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పరిశ్రమలతో విద్యార్థులను అనుసంధానించాలని ఈ దిశగా రోడ్‌మ్యాప్‌ను రూపొందించి అమలు చేయాలని అధికారులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంప్లాయిబిలిటీ కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. బీఎస్సీ బిజినెస్ ఎనలిటిక్స్, బీఎస్సీ డాటా సైన్స్, బీఏ ఆనర్స్, వంటి కోర్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ ప్రస్తుతం మన దగ్గర ఉన్న కరికులం 20 ఏళ్ల క్రితం నాటిదన్నారు. దీనిని పూర్తిగా మార్చే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. టీ హబ్, వీ హబ్ తరహా సెంటర్లను విద్యా సంస్థల్లోనూ ఏర్పాటు చేయాలని సూచించారు.



# పార్టీలో అందరం సహచరులమే

## పిసిసి అనుబంధ సంఘాల నేతలకు రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** పార్టీలో ఒకరు ఎక్కువ,ఒకరు తక్కువ కాదు, అందరం సహచరులమేనని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం టిపిసిసి అనుబంధ సంఘాల నేతలకు దిశా నిర్దేశనం చేశారు. ప్రతి పక్షంగా కాంగ్రెస్ లేకుండా చేయాలని బిజెపి, టిఆర్ఎస్‌లు కుట్రలు చేస్తున్నాయన్నారు. పార్టీలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదని, అందరం సహచరులమే అన్నారు. అప్రమత్తంగా ఉండకపోతే పార్టీ ఉనికి ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రభుత్వంపై పోరాటంలో అనుబంధ సంఘాలది కీలక పాత్రం అన్నారు. గతంలో చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలపై పది రోజుల్లో నివేదిక ఇవ్వాలన్నారు. ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉందన్నారు. అందరం బాధ్యతగా కార్యక్రమాలు చేపట్టి సమస్యలపై పోరాడాలన్నారు. అనుబంధ సంఘాలు అప్రమత్తంగా వ్యవహరించి కార్యాచరణ రూపొందించాలన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రోత్సాహంతో మత్స్య రంగం అభివృద్ధి: మంత్రి తలసాని

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రోత్సహంతో తెలంగాణలో మత్స్య రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ అన్నారు. ప్రంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు కారణంగా రాష్ట్రంలో నీటి వనరుల సంఖ్య పెరిగిందని, వాటికి జియో ట్యాగింగ్ చేస్తూ చేప పిల్లలను వదులుతున్నామన్నారు. 2014లో 1.90 లక్షల టన్నులు ఉండగా, ఇప్పుడు 4 లక్షల టన్నులకు చేపల ఉత్పత్తి పెరిగిందని మత్స్య శాఖ అభివృద్ధికి ఇదే నిదర్శనమని చెప్పారు. వచ్చే ఏడాది నుండి ప్రతీ ఏటా జూన్ 7, 8, 9 తేదీల్లో జిల్లాల్లో ఫుడ్ ఫెస్టివల్ ద్వారా చేపలు, రొయ్యల వంటకాల విక్రయానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్స్యకారుల మధ్య విబేధాలను పరిష్కరించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అన్నిన జిల్లాల్లోనూ మత్స్య సంఘాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. చెరువులు, కుంటలపై దళారుల పెత్తనాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సబ్సిడీపై వాహనాలు, పరికరాలు, ఫిష్ ఔట్ లెట్ వాహనాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, కమిషనర్ భూక్యా లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీర్లకు అన్యాయం జరగకుండా చూడండి

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకభూమిక పోషించిన విద్యుత్ ఉద్యోగులు తర్వాత బంగారు తెలంగాణ కోసం అన్ని వర్గాల వారికి నిరంతరం విద్యుత్ సరఫరాకు రాత్రింబవళ్లు కృషి చేస్తుంటే యాజమాన్యం తమకు తెలియకుండానే ఇంజనీర్లకు రివర్షన్ ఇవ్వాలని చూస్తుందని ..సిఎం కెసిఆర్‌తో మాట్లాడి తెలంగాణ ఇంజనీర్లకు అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కోరింది. ఈమేరకు సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శివాజీ, ప్రధాన కార్యదర్శి రామేశ్వరయ్య శెట్టి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భగా అసోసియేషన్ అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ ఆంధ్రాకు సంబంధించిన 84మంది ఇంజనీర్లకు మాత్రమే పదోన్నతులు ఇవ్వాల్సిందిగా కోర్టు ఆదేశించిన విషయాన్ని యాజమాన్యం పరిగణలోకి తీసుకోవా లన్నారు. ఏడు సంవత్సరాలపాటు ఒక క్యాడర్‌లో పనిచేసిన వారికి తిరిగి అకారణంగా రివర్షన్ ఇచ్చి వెనక్కు పంపడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. ఇరిగేషన్, అర్‌అండ్‌బి, పోలీస్ డిపార్ట్‌మెంట్లలో సర్దుబాటు చేసిన విధంగా నాన్‌క్యాడర్ పోస్టులను క్రియేట్ చేసి సమస్యను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో వెంకట్రామయ్య, నర్సింహ్మారెడ్డి, ప్రవీణ్, రవి, రాజేష్, గోపి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకం చేప పిల్లలు పంపిణీలో దోపిడీ

## మత్స్యకారుల దినోత్సవంలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారులకు నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేసి కొందరు పెద్దలు దోచుకుంటున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఇందిరాభవన్‌లో ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్, మల్లు రవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ సామాజిక వర్గాల వారు ఆత్మగౌరవంతో బతకాలని కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్నారు. కానీ ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో కులవృత్తుల పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. మత్స్యకార సంఘాలు చేప పిల్లలు పంపిణీకి పనికిరావా? అన్నారు. చేప పిల్లల పంపిణీని ఆంధ్రా కాంట్రాక్టర్లకు అప్పగిస్తుందన్నారు. నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేసి కొందరు పెద్దలు దోచుకుంటున్నారు అన్నారు. వీటిపై ప్రభుత్వం విచారణ చేపట్టి తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అందించినట్లే మత్స్యకారులకు కూడా ఐదు లక్షల భీమా పథకం అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మత్స్యకారులకు బిసి డి నుంచి బిసి ఏ గ్రూపులో చేర్చేలా కృషి చేస్తామన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రూ.5,500 నుంచి రూ.20వేలకు పెంచాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లను సంవత్సరానికి రూ.5500 నుంచి రూ.20వేలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం



ప్రసంగిస్తున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

సమావేశం బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలా వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్యమాట్లాడుతూ పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు పెంచాలనని, ప్రస్తుతమున్న స్కాలర్‌షిప్‌లు 5సంవత్సరాల క్రితం నిర్ణయించారనని, పొరుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో 20వేల స్కాలర్‌షిప్ ఇస్తున్నారని,మన రాష్ట్రంలో కేవలం రూ.5500 మాత్రమే ఇస్తున్నారనని, ప్రస్తుతమున్న అవసరాలకు తగ్గట్లుగా రూ.20వేలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, ఎంసిఎ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కళాశాల కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ, ఇబీసీ విద్యార్థులకు కూడా ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఇబీసీ, మైనారిటీ విద్యార్థులు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు రూ.3500 కోట్లు వెంటనే చెల్లించాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, ఇబీసీ విద్యార్థుల ఫీజులు మంజూరు చేయాలనని, కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.20వేల స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ రేటు రూ.1800 నుంచి రూ.15వేలకు పెంచాలని, బీసీ జనాభా ప్రకారం అదనంగా మరో 120 బీసీ గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని, ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు 300 కాలేజీ హాస్టళ్ళను కొత్తగా ప్రారంభించాలని, దరఖాస్తు చేసుకున్న విదేశీ విద్యార్థులందరికీ 20లక్షల 'స్టైఫండ్' మంజూరు చేయాలని, బీసీ కాలేజీ హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఐఐఎం, ఐఐటి కోర్సులు చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలని కోరారు. 'బీసీ బంధు' పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్‌ను రూ.1000 నుంచి రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# ఎఫ్ఎల్ఎన్ అమలులో ఇబ్బందులను పరిష్కరించాలి

**ఏకోపాధ్యాయ పాఠశాలలకు మోడల్ టైంటేబుల్ విడుదల చేయాలి**

**విద్యా శాఖ కార్యదర్శికి గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమికస్థాయి పాఠశాల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని, ఉపాధ్యాయుల్లో బోధన నైపుణ్యాన్ని విద్యాప్రమాణాల మెరుగుదలకు ఉద్దేశించి రూపొందించిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలులో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని తెలంగాణ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కార్యక్రమం అమలుకు తగు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నేతలు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు సోమవారం విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి రాజు గంగారెడ్డి, కోశాధికారి బి తుకారం ఎఫ్ఎల్ఎన్ అమలు కోసం తీసు కోవల్సిన చర్యలపై విద్యా శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. ఎఫ్ఎల్ఎన్ బోధనకు అనుగుణంగా ఏకోపాధ్యాయ, ఇద్దరు లేదా ముగ్గరు ఉపాధ్యాయులతో నడిచే ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేకంగా మోడల్ టైం టేబుల్‌ను విడుదల చేయాలన్నారు. మోడల్ లెసన్ ప్లాన్లను ఎస్‌సీఈఆర్‌టీ వారిచే రూపొందించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఉపాధ్యయల బోధనకు, విద్యార్థుల్లో బిహేవియర్ ఛేంజెస్‌కు కనీసం 6 నెలల సమయం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు నేర్చుకోవడానికి కొంత సమయం పడుతుందని.. దానిని పరిగణనలోకి తీసుకుంటూ పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థుల అసెస్‌మెంట్ టెస్టులను వారి తరగతి స్థాయికి అనుగుణంగా సరిచేయాలన్నారు. ఎన్ఏఎస్‌లో భాగస్వామ్యమైన అన్ని మేనేజ్‌మెంట్లలోని పాఠశాలల్లో కూడా ఎఫ్ఎల్ఎన్‌లను అమలు పరచాలన్నారు. ప్రైవేటు, ఇతర యాజమాన్యాల్లో అమలు పరచకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరచడం వివక్షకు దారి తీస్తుందన్నారు. ఉపాధ్యాయులకు టీఎల్ఎం కొనుగోలు, రూపొందించకోవడానికి రూ. 2000 చొప్పున నిధులు మంజూరు చేయాలన్నారు. సమయాపాలన, నిర్దేశిత కార్యక్రమం లేకుండా నిర్వహించే జూమ్ మీటింగ్‌లను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లోని వివిధ స్థాయిల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వర్క్ అడ్జస్మెంట్ లేదా విద్యా వాలంటీర్లతో భర్తీ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి త్వరలో తెలుగు, ఇంగ్లీష్, బై లాంగ్వేజ్‌లో విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండేలా లైబ్రరీ పుస్తకాలు త్వరలో పాఠశాలలకు అందజేయనున్నట్టు చెప్పారని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను తెలిపారు.

# రాంగ్‌సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్‌పై కఠిన చర్యలు

## సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:** జంట నగరాలలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరగడంతో పాటు అన్యాయంగా వాహనదారులతోపాటు ఇతరులు మరణిస్తుండడంతో ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సిటీ ట్రాఫిక్ విభాగం చీఫ్ ఎ.వి రంగనాథ్ తెలిపారు. ఇది వాహనదారుల మంచి కోసమే ఉద్దేశించి నదని, ఇందులో ఎలాంటి కుట్రలు, కక్ష సాధింపులు లేవని ఆయన వెల్లడించారు. సోమవారం ఆయన తనను కలిసిన మీడియా సిబ్బందితో మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగిన ప్రమాదాలలో 2020లో 15 మంది, 2021లో 21 మంది, ఈ ఏడాది ఇప్పటి వరకు 15 మం ది మరణించారని, ఇదే సమయంలో ట్రిబుల్ రైడింగ్ వల్ల జరిగిన ప్రమాదాలలో 2020లో 24 మంది, 2021లో 15 మంది, ఈ ఏడాది ఇప్పటి వరకు ఎనిమిది మంది మరణించారని తెలిపారు. ఈ తరహా ఘటనల్లో వాహనదారులతో పాటు ఇతరులు కూడా గాయపడడం లేదా మరణిస్తున్న ఉదంతాలు పెరుగుతున్నాయని, వీటి నివారించేందుకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇక ముందు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులకు 1700 రూపాయలు, ట్రిబుల్ రైడింగ్ చేసే వాహనదారులకు 1200 రూపాయలు జరిమానా విధించాలని నిర్ణయించామని, ఈ విషయంలో ఎలాంటి మార్పులు వుండ బోదని ఆయన తేల్చిచెప్పారు. ఈ విషయంలో సోమవారం నుంచి వాహన దారులను చైతన్య పరిచే కార్యక్రమాలు నగర వ్యాప్తంగా మొదలు పెట్టామని, చాలాచోట్ల అడ్డగోలుగా వాహనాలను నడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిపై సోషల్ మీడియాలో అనేక రకాలుగా వస్తున్న వార్తలను ఎవరూ న మ్మవద్దని ఆయన కోరారు. వాస్తవానికి ఈ నిబంధనలు కొత్తవేం కావని, 2013 మోటార్ వెహికల్ చట్టంలోనే ఇవన్నీ వున్నాయని రంగనాథ్ తెలిపారు. రాంగ్ రూట్‌లో వాహనాలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ దాడులను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సర్కారు ఆదాయం పెంచుకునేందుకు ఇదంతా చేస్తున్నామ నే వాదన సరైంది కాదని ఆయన అన్నారు. యు టర్న్‌ల వల్ల ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయంలో వాహనదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ఆపరేషన్ రోప్‌లో భాగంగా దీనిని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



పంజాగుట్టసర్కిల్‌లో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

# పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

## వర్థంతిలోపు విగ్రహం పెట్టకుంటే పెద్దఎత్తున ఉద్యమం

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాలుగా పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేసుంటే.. మరోపక్క రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని ..వచ్చేనెల 6 అంబేద్కర్ వర్థంతి వరకు పంజాగుట్ట చౌరస్తాలోవిగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు సోమవారం చౌరస్తాలోని అంబేద్కర్ చిత్రపటం (కటౌట్)పై దాడి చేసి చించివేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం,మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంజాగుట్ట సర్కిల్‌లో మరో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఆతర్వాత పంజాగుట్ట పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ అంబేదర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము ఇప్పటికే ఉద్యమాలు చేస్తుంటే చిత్రపటాలపై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన విగ్రహం ఏర్పాటు చేయాలని లేకుంటే అంబేద్కర్ యువజనసంఘం, మాలమహానాడుతోపాటు అన్నిసంఘాలను కలుపుకుని పంజాగుట్ట చౌరస్తాలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, గ్రేటర్ హైదరాబాద్ వైస్‌ప్రెసిడెంట్ శశికాంత్, పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షులు ప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారం వినయ్‌కుమార్, పంజాగుట్ట విగ్రహ కమిటీ అడ్వైజర్ రమేష్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని జూనియర్ కాలేజీల జాబితాను బహిర్గతం చేయాలి

## ఇంటర్ బోర్డు అధికారుల తప్పిదాలకు విద్యార్థులను బలిచేయొద్దు: ఎఐఎస్ఎఫ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల లిస్టును బహిర్గతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇంటర్ బోర్డు అధికారులు చేసిన తప్పిదాలకు విద్యార్థులను బలిచేస్తే ఊరుకునేది లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. 2022-23 విద్యా సంవత్సరం ప్రారంభం అయి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అనుమతులు లేకుండా కొనసాగుతున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో తనిఖీలు నిర్వహించి కాలేజీలకు అనుమతులు మంజూరు చేయాల్సిన అధికారులు ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు అమ్ముడుపోయి.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అనుమతులు రాకున్నప్పటికీ కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులను చేర్చుకొని లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు అనుమతి లేని కాలేజీల పేర్లను ఎందుకు ఇంటర్ బోర్డు అధికారులు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్నన కాలేజీలే ఏవో అధికారులకు తెలియదా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనుమతులు లేకున్నప్పటికీ కొనసాగిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు అనుమతి లేని కాలేజీల పేర్లను బయటపెట్టాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# భూములకు పరిష్కారం కోసం రోడ్డెక్కిన రైతులు

- మూడు గంటలపాటు మెదక్-చేగుంట రహదారిపై రాస్తారోకో
- నేటి నుండి ఉమ్మడి సర్వే నిర్వహిస్తాం : అటవీ శాఖ అధికారులు
- అర్హులైన వారికి పట్టాలు : తహసీల్దార్ రాజేశ్వర్‌రావు



మెదక్-చెగుంట రహదారిపై రస్తారోకో చేస్తున్న రైతులు

**చిన్నశంకరంపేట, నవంబరు 21, ప్రభాతవార్త:** వివాదస్పద అటవీ, రెవెన్యూ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తాత ముత్తాతల నుండి ఆ భూములను నమ్ముకొని వ్యవసాయం చెసుకుంటూ బ్రతుకు తున్నా మని ఇప్పుడు అటవీ అధికారులు వచ్చి ఆ భూములు మీకు చెందవని అంటే తమ గోడు ఎవరికి విన్న వించుకోవాలని మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఎస్.కొండాపూర్ రైతులు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వివాదస్పద భూములపై శాశ్వత పరిష్కారం చూపాలని సోమవారం మెదక్-చెగుంట ప్రధాన రహదారిపై రైతన్నలు మూడు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. సర్వే నంబర్ 139,349,351-356లలో 556 ఎకరాల భూమిలో 60 సంవత్సరాలకు పైగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని రైతులు తెలిపారు. ఈ సర్వే నంబరులో గల తమ భూములకు ధరణి పోర్టల్ రాక ముందు పట్టా పాస్ పుస్తకాలున్నాయని, బ్యాంకు ద్వారా రుణాలను పొందామని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సైతం అమర్చుకొని జీవిస్తున్నామని వారు తెలిపారు. దరణి పోర్టల్ వచ్చిన తరువాత ఆ భూములు పార్ట్-బిలో చెరిందని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా జిల్లా పాలనాధికారికి, అటవీ శాఖ అధికారులకు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికి తమకు న్యాయం జరుగలేదని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ, అటవీ అధికారులు ఈ వివాదస్పద భూములపై శాశ్వత పరిష్కారంపై స్పష్టత ఇచ్చేంత వరకు రస్తారోకో విరమించేది లేదని, రోడ్డుపైనే వంటావార్పు చేస్తామని రైతులు తేల్చి చెప్పారు.

**ఉమ్మడి సర్వే చేపడుతాం: మెదక్ సెక్షన్ అధికారి స్రవంతి**

ఎస్.కొండాపూర్‌లో మంగళవారం నుండి అటవీ,రెవెన్యూ అధికారులం ఉమ్మడి సర్వే చేపడుతామని మెదక్ సెక్షన్ అధికారి స్రవంతి తెలిపారు. జాయింటే సర్వే నిర్వహిస్తేనే అటవీ,రెవెన్యూ భూములు ఎక్కడి వరకు ఉన్నాయో తెలుస్తుందని, అటవీ భూములకు బౌండరీని ఎర్పాటు చేశాక రెవెన్యూ అధికారులు ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అటవీ ప్రాంతం లోపల 400 ఎకరాలకు పైగా 200 మంది రైతుల భూమికి సర్వే చేయాల్సి ఉంది. రెండు సంవత్సరాల క్రితం అటవీ,రెవెన్యూ అధికారులు వివాదస్పద భూములపై ఆర్డీవో సాయిరాం ఆధ్వర్యంలో గజగట్లపల్లి, టీ.మాందాపూర్ శివారులో సర్వే నంబరు 85,87,212, ఎస్.కొండాపూర్ గ్రామాలలో ఉమ్మడి సర్వే నిర్వహించారు. కానీ శాశ్వత పరిష్కారం కల్పించలేదు. సర్వే అనంతరం పార్ట్-బి నుండి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలను అందిస్తామని తహసీల్దార్ రాజేశ్వర్‌రావు హామినిచ్చారు. మెదక్-చెగుంట ప్రధాన రహదారిపై ఎస్.కొండాపూర్ గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున రస్తారోకో నిర్వహించడంతో మూడు గంటలపాటు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ప్రతి ఒక్కరికి పట్టాలను అందించేలా చర్యలను తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

# శామీర్‌పేట్‌లో రెండోరోజు బిజెపి శిక్షణా తరగతులు

### నేడు పార్టీ కార్యవర్గ సమావేశం, తీర్మానాలకు ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో రాష్ట్ర బిజెపి శిక్షణా తరగతులు రెండో రోజు కూడా జరిగాయి. రాష్ట్ర నేతలతో పాటు ఇన్‌చార్జులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, డికె ఆరుణ,ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అరవింద్,సోయం బాబూరావు, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హాజరయ్యారు. రెండో రోజు బిజెపి విశిష్ట కార్యపద్ధతి, సంస్థాగత నిర్మాణంలో శ్రేణుల పాత్ర, దేశ నిర్మాణంలో బిజెపి పాత్ర, దేశ రాజకీయాల్లో మార్పులు, పార్టీ శ్రేణుల బాధ్యత, మోడీ ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత భవిష్యత్తు ఫలితాలు, బలహీన వర్గాలకు మోడీ ప్రభుత్వం అర్థిక సంక్షేమ కార్యక్రమాలు,వ్యవసాయ రంగంలో మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు, మన విదేశాంగ విధానం సాధించిన విజయాలు తదితర అంశాలపై చర్చించారు. శిక్షణా తరగతుల చివరి రోజు బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు అంశాలపై తీర్మానం చేయనున్నారు.

# మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపండి

### సద్గురు మాత సుదీక్ష జీ మహారాజ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపడానికి దేవుడిని స్మరించుకోవాలిన సద్గురు మాత సుదీక్ష జీ మహారాజ్ సూచించారు. హర్యానాలోని సమల్ఖా మైదానంలో జరిగిన 75వ నిరంకారి సంత్ సమాగంలో హాజరైన లక్షలాది మంది భక్తులు, దేవుడిని ప్రేమించే ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేవుని కారణంగా వెలుగులో నడిచే వ్యక్తులు జ్ఞానం, తెలివిని ఉపయోగించడం ద్వారా వారి స్థాయిని వాస్తవంగా పెంచుతుందన్నారు. అటువంటి వారు ఆధ్యాత్మికంగా జ్ఞానోదయం పొందిన వారు అజ్ఞానపు చీకటిని పారద్రోలి మొత్తం మానవాళికి ఉపయోగకరంగా ఉంటారని చెప్పారు.



నిరంతరం ఆత్మ పరిశీలన అవ సరాన్ని పునరుద్ఘాటించారు. ప్రతీ క్షణాన్ని సానుకూలంగా ఉత్సాదకంగా గడపడం ముఖ్యమైనదని వివరించారు. కుటుంబం, సమాజం పట్ల మన బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పుడు మనం కూడా ఒకడుగు వేయాలన్నారు. నిరంతరం మెరుగుపరచడానికి మరియు అభివృద్ధి చెందడానికి, నడిపించడానికి స్వీయ ఆత్మ పరిశీలనలో సమయాన్ని వెచ్చించాలని ఉద్బోధించారు. మానవత్వంతో ఆధ్యాత్మికంగా మిళితమైన జీవితం మానవ అవతారం యొక్క నిజమైన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. సత్యం యొక్క సందేశం సంత్ నిరంకారి మిషన్ ద్వారా ప్రచారం చేయబడిందని వెల్లడించారు. కాగా సమాగం యొక్క ముఖ్యాంశాలలో ఒకటి చిరో ప్రాక్టిక్ హీలింగ్ థెరపీ సేవ అని నిరంకారీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా 55 మంది అంకితమైన వైద్యుల బృందంచే ఈ థెరపీ అందించబడుతోంది. కెనడా, యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, స్విట్జర్లాండ్, చైనా, తైవాన్ దేశాలకు చెందిన వైద్యులు గత పదేళ్లుగా నిస్వార్థ సేవకు సహకరిస్తున్నారు. మానవాళి నిస్వార్థ సేవలో భాగంగా రెండేళ్లుగా నరాల సంబంధిత, కండరాల, కీళ్ల వ్యాధులను ఈ వైద్యులు నయం చేస్తున్నారు. కెనడాలో గత రెండు రోజుల్లో దాదాపు 15 వేల మంది రోగులు ఈ సేవ ద్వారా ప్రయోజనం పొందారు. మానవాళికి సేవ చేయాలనే ప్రయత్నంలో భాగంగా సమాగం దాదాపు 250 మంది మరియు 150 సంత్ నిరంకారీ చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు, సేవాదళ్ సభ్యులు వైద్యులకు నిరంతరం సహాయం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఢిల్లీ ట్రేడ్‌ఫెయిర్‌లో ఆకట్టుకున్న 'సుఖాంత్ ఫ్యునరల్స్'!

### రెండువేల కోట్ల టర్నోవర్ దిశగా సంస్థ నిర్వహణ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** దేశరాజధానిలో జరిగిన ఇండియా అంతర్జాతీయ వాణిజ్య జాతరలో ఒక స్టాల్‌ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంత్యక్రియల సేవలు అందించే ఓ సంస్థకు చెందిన ఈస్టాల్ చూపరులను ఎంతో ఆకట్టుకుంది. పంతులు, మంగలితోపాటు అంతిమసంస్కారాలునిర్వహించే సభ్యులను ఈసంస్థ పంపిస్తుంది. మొత్తం కార్యక్రమాలుపూర్తిచేసేందుకు 38 వేలు వసూలుచేస్తోంది. లక్షకుపైగానే ఢిల్లీ పరిసరాల్లో ఖర్చవు తోందని, ఆమొత్తంతో పోలిస్తే ఎంతో తక్కువ అని చూపరులు పేర్కొంటున్నారు. ముంబై కేంద్రంగా ఉన్న సుఖాంత్ ఫ్యునరల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇపుడు రెండువేల కోట్ల టర్నోవర్ లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ టర్నోవర్‌రూపేణా సంస్థ యజమాని 50 లక్షల రూపాయలు లాభాలు గడిస్తున్నాడు. ఏడాదికి రెండువేలకోట్ల టర్నో వర్‌దిశగా వ్యాపారాన్ని విస్తరిస్తానని చెపుతున్నాడు.



ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో ఇతడి బిజినెస్ ఐడియా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంత్యక్రియలు ప్రతి ఇంటికి అవసరమయిన సేవలే. ఈ స్టార్టప్‌పేరు సుఖాంత్ సర్వీసెస్ అని పిలుస్తున్నారు. ఈ ట్రేడ్‌ఫెయిర్‌లో సుఖాంత్ ఫ్యునరల్ మేనేజ్‌మెంట్ సంస్థ ప్రదర్శించిన ఫోటోలు, విడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక పాడె, దానిపై తెల్లని వస్త్రం, అందంగాపరిచిన రోజాపూరేకులు, ఆపక్కనే అందంగా అలంకరించిన శవపేటిక చూడగానే అందరిచూపులు తమవైపు తిప్పేస్తున్నాయి. ఉత్తమప్రదర్శనల్లో ఒకటిగా ఈ సుఖాంత్ ఫ్యునరల్స్ నిలిచింది. ఆర్డరిస్తే సంస్థ ఒక బృందం పంపిస్తుంది. మొత్తం ఆచారాలు, కార్యక్రమాలను బృందసభ్యులునిర్వహిస్తారు. సభ్యులతోపాటు ఒక పంతులు, మంగలి ఉంటారు. శవపేటిక మోసేందుకు ఆనలుగురుకూడా ఉంటారు. మొత్తంసేవలకు సంస్థ 38వేలు వసూలుచేస్తోంది. అదనపు ఛార్జీలతో ఎముకలు, చితాభస్మనిమజ్జనం సేవలుకూడా అందిస్తోంది. ఈసంస్థలు ఇపుడే కొత్తకాదు ప్రముఖులు చనిపోతే ఈసేవలందించేసంస్థలు దేశంలో దశాబ్దాలనుంచే నడుస్తున్నాయి. బెంజ్‌లాంటిప్రముఖ సంస్థలనుంచి ప్రత్యేకంగా అంత్యక్రియల వాహనాలుకూడా అందుతాయి.

# కులవృత్తులు వేరైనా డిఎన్ఏలు, ధ్యేయాలు ఒక్కటే

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 21, ప్రభాతవార్త :** అనాదిగా వస్తున్న అన్ని కులవృత్తులపరంగా వేర్వేరు కులాలుగా విడిపోయినా మనందరి డిఎన్ఏలు, ధ్యేయాలు ఒక్కటేనని, మనమంతా ఐక్యమత్యంతో సంఘటితంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గత పాలకులు కులవృత్తులను, వృత్తిదారులను విచ్ఛిన్నం చేశారని, తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని కులాలను, కులవృత్తులను ఎంతగానో ప్రోత్స హిస్తున్నారని, వారు ఆత్మగౌరవంతో తలెత్తుకుని తిరిగేందుకు ముదిరాజ్‌లతోపాటు నగర నడిబొడ్డున కోట్లాది విలువ కలిగిన ప్రభుత్వ భూములను ఆయా కులాలకు కేటాయించడంతోపాటు అందులో ఆత్మగౌరవ భవనాలను, సముదాయాలను నిర్మించుకోవడానికి కోట్లలో ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారని, నేడు అన్నివర్గాలవారు అన్నిరంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందుతునా న్నరని అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగిస్తూ ముదిరాజ్‌లు కులవృత్తితోపాటు విద్య, రాజకీయ, ఆర్థికంగా అన్నిరంగాలలో ఎదగాలని, తెలంగాణ రాష్ట్రమేర్పడక ముందు బిసిలకు 20కుమించి గురుకులాలు లేవని, ఇప్పుడు అన్ని సౌకర్యాలతో బిసిలకు 350, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరికీ కలిపి మొత్తంగా వెయ్యి గురుకులాలున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. దేశ జనాభాలో సగా నికిపైగా బిసిలున్నా కేంద్ర ప్రభుత్వం బిసిల జనగణన చేయడానికి ముందుకు రాకుండా బిసిలకు తీరని అన్యాయం చేస్తోందని, తద్వారా మన హక్కులను కోల్పోతూ అన్యాయానికి గురవుతున్నామని, అంతేకాక కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కూడా లేదని, వీటన్నింటిపై కేంద్రంపై ఒత్తిడితో తేవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. చివరిగా ముదిరాజ్‌లకు కోకాపేటలో ఆత్మగౌరవ భవనానికి ఉచితం భూమిని, నిధులను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, అందులో అందమైన సకల సౌకర్యాలతో కూడిన ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకుందామని, అక్కడ గౌడ్‌లకు, ముదిరాజ్‌లకు పక్కపక్కనే స్థలాల కేటాయింపు జరిగిందని, మనమంతా కలిసికట్టుగా ఆనందంగా గౌరవంతో జీవిద్దామని శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ మహాత్మా కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపరుస్తున్నారని, తద్వారా రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్రాధ్యక్షుడు, ఎమ్మెల్సీ బండప్రకాష్ ముదిరాజ్, గౌరవాధ్యక్షుడు రొత్తం భూపతి, సలహాదారుడు పిట్టల రవీందర్, టీఎన్జీవోస్ రాష్ట్రాధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ సభ్యురాలు కోట్ల అరుణ, నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రసన్న రామ్మూర్తి,



నిష్ణాతులైన ముదిరాజ్‌లను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మహమూద్‌అలీ, బండ ప్రకాష్ తదితరులు

ముదిరాజ్ అధ్యయన వేదిక ఛైర్మన్ నీలం రాములు, ప్రొఫెసర్ దినేష్ ముదిరాజ్, కార్పొరేటర్ సామల హేమ, రాష్ట్ర యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, జగన్ ముదిరాజ్, గుర్రం మల్లేశం తదితరులు పాల్గొని ముఖ్యఅతిథి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి కనకవ్వ, సుజాతా దీక్షిత్, మొగిలయ్యలతోపాటు వివిధరంగాల్లో నిష్ణాతులైన ముదిరాజ్‌లను ఘనంగా సత్కరించారు.

# 2023-24 వార్షిక బడ్జెట్ కసరత్తు ప్రారంభం

### ఆర్థిక, పారిశ్రామికవేత్తలతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల భేటీ

### నేడు వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రముఖులతో సమావేశం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక అంచనా బడ్జెట్‌పై కసరత్తు ప్రారభమైంది. ఇందులో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సోమవారం వివిధ రంగాల పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య సంఘాలతో సమావేశమయ్యారు. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనలో ప్రాధాన్యతా అంశాలపై చర్చించారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలకు సంబంధిం చిన రంగాలు, పర్యావరణ సంబంధిత అంశాలను గూర్చి ఇందులో ప్రస్తావనకు వచ్చింది. ఉద్యోగాల కల్పనను వేగవంతం చేసే అంశాలపై దృష్టి సారిం చినట్లు ఈ సందర్భంగా మంత్రి నిర్మలా సీతా రామన్ వెల్లడించారు. జీఎస్టీ, ఆదాయపు పన్ను ను హేతు బద్ధీకరించి పారిశ్రామిక రంగం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగాల కల్పన, సామాజిక మౌళిక సదుపాయల పెంపు, పరిశ్రమల సామర్థ్యం పెంపు, భారత ఆర్థిక ప్రగతితో కూడిన ఐదు అంశాల ప్రణాళిను కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలు అంద చేశారు. అలాగే 22వ తేదీన వ్యవసాయ సంబంధిత ప్రముఖులు, నిపుణులు, శాస్త్రవేత్తలలో సమావేశం జరుపుతారు. ఈ నెల 24వ తేదీన వాణిజ్యం, సేవలు, విద్య, వైద్యం, నీరు, పారిశుద్ధ్యం తదితర రంగాల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఈ నెల 28వ తేదీన వాణిజ్య ప్రముఖులు, ఆర్థిక రంగానికి చెందిన నిపుణులతో సమావేశమవుతారు. ఈ ప్రీ బడ్జెట్ సమావేశాలు పూర్తయిన తర్వాత 2023-24 బడ్జెట్ అంచనాలు తాత్కాలికంగా ఖరారు చేయబడతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌కు సంబంధించిన సమావేశాలు అయితే ఈ నెలాఖరు నుండి కొనసాగనున్నాయి. కాగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే అవకాశాలు తో పాటు, సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యం వచ్చే ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడితే దాని ప్రభావం కారణంగా దేశంలో క్రయ విక్రయాలు తగ్గితే కేంద్ర ప్రభుత్వ ఖజానాకు చేరాల్సి న రోజువారీ జీఎస్టీ తదితర రోజువారీ ఆదాయం తగ్గుతుంది. లోటు బడ్జెట్ మరింత పెరుగుతుంది. దీంతో కేంద్రానికి ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కొత్త వార్షిక బడ్జెట్ రూపొందించడం కత్తి మీద సాములా ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. తొలి రోజు జరిగిన సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రులు పంకజ్‌చౌదరి, భగవత్ కిషన్‌రావ్ కరత్, ఆర్థిక శాఖ ముఖ్య సలహాదారు అనంత నాగేశ్వరావ్, జాయింట్ సెక్రటరీ టివి సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రధాని చేతులమీదుగా 71వేల మందికి ఉద్యోగనియామకాలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** రోజ్‌గార్‌మేళాలో భాగంగా సుమారు 71 వేల మంది ఉద్యోగార్థులకు నియామకపత్రాలను ఈనెల 22వ తేదీ స్రపధాన మంత్రి నరేంద్రమోడీ పంపిణీచేయనున్నారు. విడియోకాన్ఫరెన్సింగ్‌మధ్యమం ద్వారా ఉద్యోగార్థులకు ప్రధానిమోడీ పంపిణీచేస్తారు. ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చే క్రమంలోప్రధాన మంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశగా రోజ్‌గార్‌మేళా ఒక ముందడుగువేసిందని, గతంలో అక్టోబరులోజరిగిన రోజ్‌గార్‌మేళాలో కొత్తగా ఉద్యోగాల్లోకి చేర్చుకున్న 75 వేలమందికి నియామకలేఖలను అందచేసినట్లు కేంద్ర వ్యక్తిత్వ వికాసం మానవవనరులు, నియామకాల శాఖ వెల్లడించింది. గుజరాత్; హిమాచల్‌ప్రదేశ్‌లు మినహా మొత్తం అన్ని రాష్ట్రాల వ్యాప్తంగా జరుగుతుందని, మొత్తం 45 కేంద్రాల్లో ఈ నియామకపత్రాల పంపిణీ ఉంటుందని తేలింది. గతంలో భర్తీచేసిన ఉద్యోగ కేటగిరీలకు అదనంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నర్సులు, నర్సింగ్ అధికారులు, వైద్యులు ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్లు, ఇంకా సాంకేతిక పారామెడికల్‌పోస్టులను కూడా భర్తీచేయడం జరుగుతున్నది. మరికొంతమందిని హోంమంత్రిత్వశాఖ ద్వారా కేంద్రీయ సాయుధ పోలీసు బలగాలకు చెందిన వివిధ విభాగాల్లో నియామకం చేస్తున్నట్లు మంత్రిత్వశాఖ వివరించింది. నియామకపత్రాల జారీ ప్రక్రియలోనే ప్రధానిమోడీ కర్మయోగి మాడ్యూల్‌ను కూడా ప్రారంభిస్తున్నారు. కొత్తగా నియమితులయనివారికి ఉద్దేశించిన ఒక ఆన్‌లైన్ ఓరియంటేషన్‌కోర్సుగా ఆ మాడ్యుల్ ఉపకరిస్తుందని అధికారులు చెపుతున్నారు. పనిప్రదేశంలో పాటించాల్సిన నైతిక ప్రమాణాలు నైతిక నియమావళిని నిర్దేశిస్తాయని కేంద్ర ప్రభుత్వశాఖ వెల్లడిస్తోంది. ఇందుకోసం ఐగాట్‌కర్మయోగి డాట్ జిఒవి డాట్ ఇన్ ప్లాట్‌ఫామ్‌లో ఇతర కోర్సులను నేర్చుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ప్రభుత్వ శాఖలు వెల్లడిస్తున్నాయి.

# తొలగిన ఆంక్షలు

≫ చెందిన ఫాం హౌస్‌లో ఈ కుట్ర కేసు వెలుగు చూడడం తెలిసిందే. రోహిత్ రెడ్డితో పాటు గువ్వ బాలరాజు, హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావులను పార్టీ మారేందుకు వీలుగా రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు తెరలేపడం విదితమే. అయితే దీనిపై పోలీసులకు ముందుగానే సమాచారం అందడంతో పక్కాగా వ్యవహరించి ముగ్గురిని అరెస్టు చేసి ఎసిబి కోర్టులో హాజరు పరిచి హైకోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించి అరె స్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. వీరి అరెస్టు తరువాత వీరి వద్ద లభించిన ఫోన్‌లలో వున్న స మాచారం ఆధారంగా కేరళకు చెందిన డాక్టర్ జగ్గుస్వామి, తుషార్, కర్నాటకకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కరీంనగర్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాస్‌లకు సిట్ తాఖీదులు జారీ చేసింది. వీరిని సోమవారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. అయితే సిట్ ఆదేశాలపై స్టే ఇవ్వాలని బిజెపి నాయ కులు హైకోర్టును ఆశ్రయించిన ఫలితం దక్కలేదు. సిట్ విచారణను తాము అడ్డుకోలేమని, అయితే అరెస్టులను నిలువరిస్తామని హామీ ఇచ్చింది. దీంతో సోమవారం నాటి విచారణపై ఉత్కంఠ నెలకొనగా సిట్ నుంచి నోటీసులు అందుకున్న నలుగురిలో కరీంనగర్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాస్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల 17వ అంతస్తులో ఏర్పాటు చేసిన సిట్ కార్యాలయంలో శ్రీనివాస్ ఉదయం 11 గంటల సమయంలో హాజరు కాగా ఆయన ను రాత్రి ఎనిమిది గంటల వరకు విచారించారు. సిట్ సభ్యుడుగా వున్న రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్ నేతృత్వంలోని బృందం ఈ విచారణను నిర్వహించింది. విచా రణలో భా గంగా శ్రీనివాస్‌ను సిట్ బృందం భిన్న కోణాల్లో ప్రశ్నలు సంధించింది. ఈ కేసులో అరెస్టయిన సింహయాజులుకు తిరుపతి నుంచి హైదరాబాద్ వచ్చేందుకు శ్రీనివాస్ విమాన టికెట్ ఇప్పించడం వెనుక గల కారణాలను సిట్ ప్రశ్నించింది. సిట్ అధికారులు ఈ విషయమై అడిగిన ప్రశ్నలకు శ్రీనివాస్ ఔననే సమాధానాలు ఇ చ్చినట్లు తెలిసింది. తాను సింహయాజులుకు తిరుపతి నుంచి హైదరాబాద్ వచ్చేందుకు విమానటికెట్ ఇప్పించిన మాట వాస్తవమేనని, హైదరాబాద్‌లో పూజలు చేసేందుకు కోసం తాను వస్తున్నట్లు చెబితే టికెట్ ఇప్పించానని శ్రీనివాస్ వెల్లడించినట్లు సమాచారం. అయితే ఈ సమాధానాల పట్ల సిట్ అధికారులు సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. సింహయాజులుతో శ్రీనివాస్‌కు వున్న పరిచయాలు ఏమిటీ...? ఎప్పటి నుంచి ఈ పరిచయాలు వున్నాయనే కోణంలోనూ సిట్ విచారించినట్లు సమాచారం. న్యాయవాదిగా వున్న శ్రీనివాస్‌కు కేవలం సింహయాజులుతోనే పరిచయాలు వున్నాయా...? ఇదే కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, నందకుమార్‌లతోనూ సంబం ధాలు వున్నాయా...? అనే కోణంలోనూ సిట్ విచారణ సాగింది. ఇదే సమయంలో నందకుమార్‌తో శ్రీనివాస్ గతంలో మాట్లాడిన విషయాలపై సిట్ అధికారులు ఆరా తీశారని సమాచారం. నందకుమార్‌తో వున్న లావాదేవీల పైనా శ్రీనివాస్‌ను సిట్ అధికారులు గంటకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. నందకుమార్‌తో వున్న ఆర్థిక లా వాదేవీలతో పాటు ఫాం హౌస్ కుట్ర కేసులో మరిన్ని వివరాల కోసం శ్రీనివాస్‌ను సిట్ అధికారులు మరో రెండు గంటలకు పైగా ప్రశ్నించినట్లు సమాచారం. రాత్రి ఎనిమిది గంటల సమయంలో సిట్ విచారణ ముగియగా మంగళవారం మరోదఫా విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు న్యాయవాది శ్రీనివాస్‌ను ఆదేశించారు. మరోవైపు శ్రీనివాస్ వెల్లడించిన సమాచారం ఆధారంగా ఇదే కేసులో బిజెపికి చెందిన కొందరు నేతలకు సిట్ తాఖీదులు ఇవ్వనుందని తెలుస్తోంది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

**సిట్ విచారణకు హాజరు కాని సంతోష్ జగ్గుస్వామి, తుషార్...**

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న బిఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్‌లు గైర్హాజర్ అయ్యారు. వీరు విచారణకు వస్తా రని సిట్ అధికారులు ఎదురు చూశారు. హైకోర్టు కూడా వీరు సిట్ విచారణకు హాజరు కావాల్సిందేనని పేర్కొనడం తెలిసిందే. అయితే వీరిని అరెస్టు చేయరాదని హై కోర్టు ఆదేశించడంతో సిట్ విచారణకు వస్తారని అందరు అనుకున్నారు. అయితే సాయంత్రం వరకు వీరు విచారణకు రాలేదు. వీరి కోసం వేచివున్న సిట్ అధికారులు చి వరగా వీరు రారని నిర్ధారించుకున్న తరువాత ఇదే విషయాన్ని హోం శాఖకు వివరించారు. సిట్ విచారణకు సోమవారం నాడు హాజరు కాని బిఎల్ సంతోష్, జగ్గుస్వా మి, తుషార్‌లు మంగళవారం కూడా రాకుంటే వీరిపై న్యాయపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై సిట్ అధికారులు న్యాయ నిపుణులతో చర్చించసాగారు. వీరికి సిఆర్‌పిసి 41 (ఎ) కింద నోటీసులు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ నోటీసులు వీరికి సాంకేతికంగా నేరుగా అందలేదు. వీరు తమ ఇళ్లలో కానీ కార్యాలయాల్లో కాని లేకపోవడంతో సంబంధీకులకు వీటిని ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించారు. తాము విచారణకు వస్తే సిట్ అధికారులు అరెస్టు చేసే అవకాశం వుందన్న భావన తో ముగ్గురు గైర్హాజర్ అయినట్లు తెలిసింది. తమ అరెస్టు విషయంలో హైకోర్టు ఆదేశాలు వున్నా సిట్ అధికారులు మరేదైనా కేసుల్లో అరెస్టు చేసే వీలుందని వీరు భావి స్తున్నట్లు సమాచారం. ఈ కోణంలోనే వారు విచారణకు రాలేదని తెలుస్తోంది. సిట్ అందించిన నోటీసులను చెల్లబోవని సాంకేతికంగా కోర్టుల్లో సవాల్ చేసేందుకు ము గ్గురు నిర్ణయించినట్లు తెలిసింది. మరోవైపు వీరిపై చర్యలు తీసుకునేందుకు సిట్ సమాయత్తమవుతోంది. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై న్యాయ నిపుణు ల సలహాలను సిట్ తీసుకోసాగింది.

**రామచంద్ర భారతి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు, సిట్‌పై ఆంక్షల తొలగింపు**

కాగా ఇదే కేసులో సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన రామచంద్ర భారతికి చుక్కెదురయ్యింది. ఫాం హౌస్ కేసును కొట్టి వేయాలని, తమ అరెస్టును నిలిపి వేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు డిస్మిస్ చేసింది. సిట్ విచారణలో తాము జోక్యం చేసుకోబోమని పేర్కొంది. సిట్ విచారణను ముగ్గురు నిందితులు ఎ దుర్కోవాల్సిందేనని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇదే కేసు విచారణలో సిట్‌కు హైకోర్టు విధించిన ఆంక్షలను సుప్రీం ధర్మాసనం ఎత్తివేసింది. హైకోర్టు ఆధ్వర్యంలోనే విచారణ సాగుతుందని, అయితే ఈ విషయంలో సిట్ అధికారులపై ఎలాంటి ఆంక్షలు వుండబోవని పేర్కొంది.

# చిరంజీవి విలక్షణమైన నటుడు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్-2022 పురస్కారం లభించడం పట్ల ప్రధాని నరేంద్రమోడీ సంతోషం వ్యక్తం చేశారు. విశిష్ట నటనా చాతుర్యంతో భిన్న రకాల పాత్రలు పోషించి కొన్ని తరాల ప్రేక్షకుల అభిమానాన్ని,ఆదరణను చూరగొన్నారని వివరించారు. తన అద్భుతమైన వ్యక్తిత్వంతో ఆకట్టుకున్నారని కితాబునిచ్చారు. ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ద ఇయర్ పురస్కారం అందుకున్నందుకు చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. కాగా,ప్రధాని మోడీ అభినందనల పట్ల చిరంజీవి బదులిచ్చారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. మీ అభినందనలను ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రశంసాపూర్వకమైన మీ మాటలు సంతోషదాయకం అని పర్కొన్నారు.

# సౌదీలో పది రోజుల్లోనే 12 మందికి మరణశిక్ష!

### మానవ హక్కుల ఖననంపై రిప్రీవ్ సంస్థ ధ్వజం

**దుబాయ్, నవంబరు 21:** సౌదీ అరేబియాలో ఉరిశిక్షలను రహస్యంగా అమలు చేస్తున్నారు. గడచిన పదిరోజుల్లోనే 12 మందికి మరణశిక్షను సౌదీ ప్రభుత్వం అమలుచేసింది. ఈ ఏడాది ఇప్పటికే 132 మందికి మరణశిక్ష విధించారంటే సౌదీలో మరణశిక్షలు మరింత కఠినంగా అమలుచేస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో చాలా వరకూ కత్తితో తలలు నరికినవేనని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అక్కడి మానవహక్కులసంస్థ రిప్రీవ్ లెక్కలప్రకారం సౌదీ అరేబియా రెండేళ్ల విరామం తర్వాత మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి పదిరోజుల్లో 12 మందిని ఉరితీసింది. కత్తితోనే శిరచ్ఛేదంచేస్తున్నారు. 12 మంది మంది ముద్దాయిలు డ్రగ్స్ కేసుల్లో జైలుపాలైనవారే. జైలు శిక్ష పూర్తయిన తర్వాత వీరికి మరణశిక్షలు వజదించారు. నలుగురు సిరియన్లు, ముగ్గురు పాకిస్థానీలు, ఇద్దరు జోర్డానియన్లు, ముగ్గురుసౌదీ వాసులున్నట్లు రిప్రీవ్‌సంస్థ వెల్లడించింది. సౌదీ యువరాజు ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్ ఇలాంటి శిక్షలు తగ్గిస్తానని గతంలోప్రమాణంచేసారుజ. అయినా కూడా ఆదేశంలో రికార్డుస్థాయిలో మరణశిక్షలు అమలవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ 132 మఅలయ్యాయి. హత్య లేదా నరహత్యకు పాల్పడినవారికి మాత్రమే మరణశిక్షలువేస్తామని గతంలో హామీ ఇచ్చిన మహమ్మద్ బిన్‌సల్మాన్ అందుకు విరుద్ధంగా ఇపుడు సౌదీలో మరణశిక్షలు రహస్యంగా అమలువుతున్నఅంశంపై స్పందించడంలేదు. సౌదీ అధికారులు మాదకద్రవ్యాల కేసుల్లోని నేరస్తులను రహస్యంగా మరణశిక్షలు అమలుచేస్తున్నారని రిప్రీవ్‌సంస్థ ఆరోపించింది.

# కాప్ 27 ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం: రిషి సునాక్

**లండన్, నవంబరు 21 :** ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈజిప్ట్‌లో జరిగిన వాతావరణ సదస్సు(కాప్ 27)లో కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ తెలిపారు. అయితే, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు.' కాప్ 27లో సాధించిన పురోగతిని స్వాగతిస్తున్నాను. అయితే, దీంతోనే సంతృప్తి చెందడం సరికాదు. ఇంకా చాలా చేయాల్లి అని రిషి ట్విటర్‌లో పేర్కొన్నారు. భూఉష్ణోగ్రతను 1.5 డిగ్రీలమేర తగ్గించేందుకు అన్ని దేశాలు కృషి చేయాలని కోరారు. సంపన్న దేశాలు విడుదల చేసిన కర్బన ఉద్గారాల ఫలితంగా విపత్తులు, వాతావరణ ప్రతికూలతలు ఎదుర్కొంటున్న పేద దేశాలను ఆదుకునేందుకు' లాస్ అండ్ డేమేజ్ పేరిట విపత్తు నిధిని ఏర్పాటు చేయాలని కాప్ 27 సదస్సులో దేశాల మధ్య అంగీకారం కుదిరింది.

# రాష్ట్రంలో తాజా కేసులు-7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,016 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5560 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,63,954 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,778మంది కోలుకోగా (99.50శాతం) సోమవారం 26 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 127కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 5 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తాగి వాహనం ఢీకొట్టాడని ఐదున్నర లక్షల జరిమానా!

**దుబాయ్, నవంబరు 21:** మద్యం సేవించి కారునడిపిన 39 ఏళ్ల భారత యువకుడికి అక్కడి న్యాయస్థానం 25వేల దిర్‌హమ్‌ల జరిమానా విధించింది. అంటే మనదేశ కరెన్సీలో చూస్తే 5,46,672 రూపాయలన్నమాట. తాగి డ్రైవ్‌చేసిన ఈ యువకుడు అదుపు తప్పి రోడ్డుపక్కన పార్కుచేసిన కారును ఢీకొట్టి పరారయ్యాడు. అయితే పోలీసులు సిసిటివి ఫుటేజిని పరిశీలించారు. ఆ వ్యక్తిని గుర్తించారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే ఆవ్యక్తిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. జరిమానాతోపాటు రెండురోజులపాటు పోలీస్ కస్టడీలో ఉన్నాడు. తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే దుబాయ్‌లో కఠిన చర్యలు తీసుకుంటారు. మద్యంసేవించి వాహనం నడిపితే 20వేల దిర్హమ్‌ల జరిమానాతోపాటు జైలుశిక్షకూడా విధిస్తారు. అలాగే 60 రోజులపాటు వాహనాన్ని కూడా స్వాధీనంచేసుకుంటారు. సరికపోకపోతే మూడునుంచి రెండేళ్లపాటు డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దుచేస్తారు.



## 'పవర్ రేంజర్స్' డేవిడ్ ఫ్రాంక్ ఆత్మహత్య

పవర్ రేంజర్స్ సిరీస్‌లో నటించిన జాసన్ ఫ్రాంక్ తన నటనతో ప్రేక్షకులను ఎంతగానో అలరించారు.. టమీ ఓలివర్ పాత్రలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న డేవిడ్ మృతిచెందారని తెలిసి అయన అభిమానులు షాకయ్యారు.. అమెరికాలోని టెక్సాస్‌లో జాసన్ డేవిడ్ ఫ్రాంక్ ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని అభిమానులు విషాదంలో ఉన్నారు. కాగా 14 ఎపిసోడ్స్‌లో కన్పించిన డేవిడ్ ఆ తర్వాత ఆయన పాపులారిటీతో వైట్ రేంజర్, కమాండర్ పాత్రల్లో కన్పించి మెప్పించారు. డేవిడ్ మృతికి తోటి నటులు సంతాపం వ్యక్తం చేశారు.



## బెంగాలీ యువనటి ఐంద్రిలా శర్మ మృతి

బెంగాలీలో ప్రముఖ యువనటి, పలు చిత్రాల్లో నటించి మెప్పించిన ఐంద్రిలా శర్మ (24) కన్నుమూశారు.. కొన్ని రోజులక్రితం ఆమెకు గుండె నొప్పి వచ్చింది. వెంటిలేటర్ సహాయంతో వైద్యులు ఆమెకు చికిత్స అందించారు. కాగా కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఆమె కన్నుమూశారు. ఈమేరకు ఆమె బాయ్‌ఫ్రెండ్ చౌదరి సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఐంద్రిలాశర్మ మృతిపట్ల పలువురు బెంగాలీ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

## 'సలార్' కోసం హాలీవుడ్ స్టంట్ మాస్టర్స్

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ చేస్తున్న భారీ ప్రాజెక్టుల్లో 'సలార్' కూడ ఉంది.. ఈచిత్రం షూటింగ్‌కు సంబం ధించిన ఒక ఆసక్తికరమైన అంప్‌డేట్ ఇపుడు విన్పిస్తోంది. హాలీవుడ్



నుంచి స్టంట్ మాస్టర్‌ను తీసుకువచ్చారని తెలిసింది. కాగా ఈచిత్రం క్లైమాక్స్‌లో వచ్చే యాక్షన్ సీన్స్ సినిమాకు హైలెట్ కానున్నాయని తెలిసింది. కాగా ఈ పాన్‌ఇండియా మూవీపై భారీ అంచనాలు పెరుగుతున్నాయి..ఈ అంచనాలను అందుకోవటానికి మేకర్స్ భారీగా ప్లాన్‌చేస్తున్నారు. హాలీవుడ్ స్థాయిలో ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు.. కాగా ఈచిత్రంలో ప్రభాస్ సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమెది ట్రాజెడీ క్యారెక్టర్ కానుందని తెలిసింది.

# అన్నయ్య కీర్తికిరీటంలో మరో వజ్రం: పవన్‌కల్యాణ్



టాలీవుడ్ స్టార్‌హీరో మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022కు ఎంపికైన సంగతి విదితమే..దీంతో ఆయనకు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందం వ్యక్తంచేస్తున్నారు. కాగా ఆయన సోదరుడు పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈసందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు చలనచిత్ర సీమలో శిఖర సమానులు, అన్నయ్య చిరంజవి గారిని ఇండియన్ ఫిల్మ్‌పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 పురస్కారం వరించటం ఎంతో సంతోషాన్నికల్గించిందన్నారు. గోవాలో జరుగుతున్న 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భాగంగా భారత ప్రభుత్వం ప్రకటించిన ఈ పురస్కారం అన్నయ్య కీర్తి కిరీటంలో చేరిన మరో వజ్రం అని పేర్కొన్నారు. ఈ ఆనంద సమయంలో నా మార్గదర్శి అన్నయ్య చిరంజీవిగారికి హృదయపూర్వక అభినందలు తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలు పైబడిన అన్నయ్య సినీ ప్రస్థానం,, తనను తాను మలచుకుని ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థానం సంపాదించుకోవటం నాతో సహా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అంతర్జాతీయ చలన చిత్ర వేదికపై అన్నయ్య చిరంజీవి గారికి ఈ గౌరవం దక్కుతున్నందుకు ఎంతో ఆనందిస్తున్నానని పేర్కొన్నారు . పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## 'మెగాస్టార్' కోసం పవర్‌ఫుల్ స్టోరీ

డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తాజాగా మెగాస్టార్ చిరంజీవికోసం ఓ పవర్‌ఫుల్ స్టోరీ రాస్తున్నారని తెలిసింది.. ఆయన తన టీమ్‌తో ప్రస్తుతం స్క్రిప్టు పనులపై



కసరత్తులు చేస్తున్నారని సమాచారం. అప్పట్లో పూరి జగన్నాథ్‌తో మళ్లీ ఓ సినిమా చేస్తానని మెగాస్టార్ ఇటీవల ఓ లైవ్‌చాట్‌లో చెప్పిన సంగతి తెలిసిందే.. ప్రస్తుత తరుణంలో ఈ కాంబినేషన్ సెట్ అయ్యేలా ఉందనే టాక్ విన్పిస్తోంది.. ఆ చిత్రానికి సంబంధించి స్క్రిప్టు విషయానికొస్తే.. తండ్రికొడుకుల మధ్య కథ అని తెలిసింది..తండ్రి పాత్ర పాయింట్ ఆఫ్ వ్యూలో కథ సాగుతుందని సమాచారం.. ఎమోషన్ ఉన్నప్పటికీ మెయిన్ యాక్షన్ బేస్డ్‌గా ఉంటుందని తెలిసింది.

# వినోదంతోపాటు ఎమోషన్..

- 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్



అల్లరి నరేష్ ఎన్నికల అధికారిగా నటిస్తున్న తాజా సోషల్ డ్రామా మూవీ 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. ఈనెల 25న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. హీరో శ్రీవిష్ణు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ,తిరుమల కిశోర్, విఐ ఆనంద్, విజయ్ కనకమేడల, వశిష్ట,రామ్ అబ్బరాజు, నిర్మాతలు సతీష్ వర్మ, అభిషేక్ అగార్వల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడారు. ఈసినిమాతో పరిచయం అవుతున్న నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు మోహన్ ఇద్దరికీ కంగ్రాట్స్ అన్నారు.యూనిట్ మొత్తం సమిష్టి కృషిచేసిందన్నారు. మంచి సినిమాగా ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు.నటీనటులుందరూ చక్కగా తమతమ పాత్రల్లో మెప్పించా రన్నారు. ఆనంది చాలా మంది హీరోయిన్ అన్నా రు. ఆమెతో వర్క్‌చేయటం హ్యాపీగా ఉందన్నారు. ఈచిత్రం 40కామెడీ, 60 శాతం ఎమోషన్ ఉంటుందన్నారు. సిఇమా అద్భుతంగా వచ్చిందని, నా కెరీర్‌లో నాంది లాంటి విభిన్నమైన చిత్రాన్ని ఇచ్చిన నిర్మాత సతీష్‌గారికి, దర్శకుడు విజయ్ గారికి ధన్యవాదాలు అన్నారు. జీ స్టూడి యోస్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 25న థియేటర్లలోకి ఈచిత్రంరాబోతోందని అందరూ ఆశీర్వ దించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు, ఆనంది, చిత్ర దర్శకుడు ఏఆర్ మోహన్, చిత్ర నిర్మాత రాజేష్ దండా, నాంది సతీష్ వర్మ, అభిషేక్ అగర్వాల్, శ్రీచరణ్ పాకాల, తిరుమల కిశోర్, వశిష్ట, ఇంద్రగంటి మోహన్ కృష్ణ, విజయ్ కనకమేడల, విఐ ఆనంద్, అబ్బూరి రవి, చోటాకె.నాయుడు, జెమిని సురేష్, శ్రీతేజ్, అప్పాజీ, రవి, వర్మ,సుబ్బు, బ్రహ్మకడలి,కుమరన్, షానీ, ఖయ్యూం, కాసర్ల శ్యామ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## 'పుష్ప'-2లో మరో కీలకపాత్ర

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో ప్రతిష్టాత్మకంగా వచ్చిన పుష్ప- దిరైజ్ చిత్రం సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే.. అయితే ఈచిత్రానికి సీక్వెల్‌గా ఇపుడు పుష్ప2 మూవీపై బన్నీ, సుకుమార్



తమ ఫుల్‌ఫోకస్ పెడుతున్నారని తెలిసింది. పుష్ప2లో మరో కీలకపాత్ర ఉంటుందని, అంతేకాకుండా ఈచిత్రంలో కేథరిన్ థ్రెస్సా కూడ నటించబోతుందని తెలిసింది.. ఈచిత్రంలో ఆమె పాత్ర నెగిటివ్ పాత్ర అని తెలిసింది. అంతేకాకుండా రెండో భాగంలో సీనియర్ పోలీసు ఆఫీసర్ క్యారెక్టర్ ఉందని, ఆ క్యారెక్టర్ కోసం మనోజ్ బాజ్‌పాయ్ నటిస్తారని తెలిసింది.. ఈచిత్రంపై బన్నీ అభిమానులుఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

## 'రౌడీ హీరో'తో కలిసి మాధవన్!

సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత జంటగా శివ నిర్వాణతో ఓ సినిమా చేయబోతున్న సంగతి విదితమే.. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలోని స్పెషల్ రోల్‌లో కీలకంగా



ఉండే పాత్రకు తమిళ నటుడు మాధవన్ నటించనున్నారని తెలిసింది.. అయితే ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.. ఇదే కనుక నిజమైతే విజయ్‌దేవకొండ, మాధవన్ స్టార్ కలయికతో ఈసినిమా ఉండబోతుండటంతో మంచి బజ్ ఏర్పడింది. స్టోరీ విషయానికొస్తే ఈచిత్రం ఒక మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అని తెలుస్తోంది.. ప్రేమకథలకు మంచి రూపాన్నిచ్చే శివనిర్వాణ దర్శకత్వం అనగానే ఆయన గతచిత్రాల మాదిరిగానే ఈచిత్రం కూడ ఉంటుందనే టాక్ విన్పిస్తోంది. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'

కృతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పైప్రొడన్ నెం1గా 'జాన్ సే' చిత్రం రాబోతోంది. ఈచిత్రానికి కిరణ్‌కుమార్ కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ డ్రామాగా తెరకెక్కుతోంది. యువజంట అంకిత్, తన్వి హీరోహీరోయిన్లుగా



నటిస్తున్నారు. థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీ కూడ కీ రోల్ ప్లే చేసే ఈచిత్రం దాదాపుగా చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈనెలాఖరు వరకు జరిగే షెడ్యూల్‌తో పూర్తి షూటింగ్ పూర్తవుతుంది.. ఇందులో హీరోగా నటిస్తున్న అంకిత్ ఇంతకుముందు జోహార్, తిమ్మరుసు వంటి చిత్రాల్లో నటించారు.. హీరోయిన్ తన్వి గతంలో ఐరావతం సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది.. ఈచిత్రానికి సచిల్ కమల్ సంగీతం అందిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా జరుపుకుంటోంది.. త్వరలోనే విడుదల తేదీని యూనిట్ ప్రకటించనుంది.

## 'మీట్ క్యూట్' ప్లెజంట్ వెబ్‌సిరీస్: నాని

నాచురల్‌స్టార్ నాని సోదరి దీప్తి గంటా దర్శకత్వం వహించిన తొలి వెబ్‌సిరీస్ మీట్ క్యూట.. వాల్ పోస్టర్ సినిమా పతాకంపై నాని ఈసిరీస్‌ను నిర్మించారు.. అయిదు కథల అంథా లజీగా ఆమె తెరకెక్కించిన ఇందులో వర్ష బొల్లమ్మ, శ్రీదివ్య,సమీర్, అశ్విన్ కుమార్, సత్యరాజ్, రుహానీ శర్మ, రాజ్ చెంబోలు తదితరులు నటించారు. ఈ సందర్భంగా దీప్తి, నాని మీడియాతో మాట్లాడారు. దర్శకురాలు దీప్తి గంటా మాట్లాడుతూ, గతంలో షార్ట్ ఫిల్మ్‌చేశానని, మీట్ క్యూట్‌లో ఒక కథ రాసినపుడు నానికి విన్పిస్తూ ఇలాంటివి ఇంకో మూడు నాలుగు కలిపి అంథాలజీ చేయొచ్చు అని సలహా ఇచ్చారు.. నాని అడిగినా కూడా ఏదైనా మంచి ఆలోచన ఇన్‌స్పైర్ చేశాకే స్క్రిప్టు రాశానని అన్నారు. నాని మాట్లాడుతూ మనం సినిమాల్లో ఎంత నాచురల్ స్టోరీ తీసుకున్నా.. దానికి కొంత డ్రామా కలుపుతామని, ఆ సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటామని, కానీ ఇందులో ఆ పాత్రలు తర్వాత ఎలా ముందుకెళ్తాయి ..ఎలా ముగుస్తాయి.. అనే ఆసక్తి కలుగుతుందన్నారు. నాకు ఇందులో నటించే క్యారెక్టర్ లేదని, సిస్టర్ డైరెక్టర్ కాబట్టి నేను కచ్చితంగా అతిథి పాత్రలో నటిస్తానని అంతా ఎక్స్‌పెక్ట్ చేశారన్నారు. కానీ కథలో అవకాశం లేకుండా నటిస్తే పేరుకు కన్పించినట్టు ఉంటుందన్నారు.. అంథాలజీ అంటే ఒక్కో కథను ఒక్కొక్కరు డైరెక్టు చేస్తారని, కానీ ఈకథను తను ఒక్కరే తెరకెక్కించారని అన్నారు. ఈసిరీస్ అంతా ప్లెజెంట్ అన్నారు. ఏదో ఒక మంచి విషయాన్ని మంచి మాటను ఇది చూశాక నేర్చుకుంటామన్నారు.



## 'వరిసు' తమిళ వెర్షన్ హక్కులు

తలపతి విజయ్ తొలిసారిగా తెలుగు దర్శకుడితో 'వరిసు' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఫస్ట్ సింగిల్ రంజితమే హైప్‌కు తగ్గట్టుగా సూపర్ సక్సెస్ అందుకుంది.. తాజా




సమాచారం ప్రకారం సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ ఈ బిగ్గెస్ట్ తమిళనాడు థియేట్రికల్ రైట్స్‌ను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది.. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన వరిసు చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈచిత్రం తెలుగులో 'వారసుడు' పేరుతో విడుదల కానుంది.

## రాహుల్ యాదవ్‌కు దిల్‌రాజు అభినందన

స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకున్న మూడవ చిత్రం 'మసూద'.. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్,శుభలేఖ సుధాకర్ తదితరులు నటించారు. ఈ చిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈచిత్రానికి రాహుల్ యాదవ్ నిర్మాత.. ఈనెల 18న ఈచిత్రం విడుదలై




హిట్‌టాక్ అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ రామానాయుడు స్టూడియోస్‌లో మీడియాతో మాట్లాడింది. ఈసందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్‌ను దిల్‌రాజు కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.. నటి సంగీత మాట్లాడుతూ, ఇలాంటి హారర్ సినిమాలను ఇంట్లో ఉండి చూస్తే థ్రిల్ రాదని, థియేటర్లలోనే ఆ ఎక్స్‌పీరియన్స్‌ను పొందగలరన్నారు. దర్శకుడు వెంకటేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ టీం మొత్తం ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారన్నారు. కార్యక్రమంలో నటుడు ప్రియదర్శి, తీరువీర్, కావ్య కల్యాణ్‌రామ్, బాందనీ శ్రీధర్, సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్.విహారి తదితరులు మాట్లాడారు.

## యూత్‌ఫుల్ మూవీ

ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పణలో యంగ్ హీరో రంజిత్, సౌమ్యమీనన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. చిత్రం లెహరాయి.. ఈప్రాజెక్టును ఎస్ఎల్ఎస్ మూవీస్ ప్రొడక్షన్ నిర్మిస్తోంది. ధర్మపురి పేమ్ గగన్‌విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ కీలకపాత్రల్లో నటించారు. రామకృష్ణ పరమహంస ఈ ప్రాజెక్టుతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. కాలేజీ నేపథ్యంలో యువ జంట కథ అని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. కథ ఎటువంటి మలుపులు తిరిగిందని యూత్‌ను ఆకట్టుకునే విధంగా ఈసినిమాను తెరకెక్కించినట్టు తెలుస్తోంది.. పూర్తి భావోద్వేగాలు, వినోదం, ప్రేమతో నిండిన ఈ యూత్‌ఫుల్ ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. డిసెంబర్ 9న ఈచిత్రం విడుదల కాబోతోంది.



## పాన్‌వరల్డ్ కంటెంట్ చిత్రం

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరో సినిమాలను రూపొందించటానికి ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌ను సృష్టించారు.. తేజ సజ్జా నటిస్తున్న హను-మాన్ మల్టీవర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రం . ప్రశాంత్



వర్మ ఇదివరకే తేజ సజ్జ పాత్రను ఒక గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు. ఇది సినీ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.. తాజాగా ఊహాతీతమైన కంటెంట్‌తో వచ్చారు. ఈ క్రేజీ పాన్ ఇండియా సినిమా టీజర్‌ను విడుదల చేశారు.. ఒక అద్భుతమైన జలపాతాన్ని చూపిస్తూ టీజర్ ప్రారంభమైంది.. జలపాతంక ఆనుకుని చేతిలో గదతో భారీ హనుమాన్ విగ్రహం కూడ దర్శనమిస్తోది. ఈ నేపథ్యంలో శ్రీరామ జపం విన్పించింది.. హీరో తేజ సజ్జ గెటప్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ ప్రతితీ అద్భుతంగా ఉంది.. అమృత అయ్యర్ ఏంజల్‌లా కన్పిస్తోంది.. హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, ఇంత గొప్ప సిఇనమాలో పాత్రకు న్యాయం చేస్తానని నమ్మి అవకాశం ఇచ్చిన దర్శకునికిథాంక్స్ అన్నారు. నాలుగు సినిమాల కష్టం ఈసినిమా కోసం పడ్డానన్నారు. ఈసినిమా రావటం దైవ సంకల్పం అని నమ్ముతున్నానని అన్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, ఇష్టదైవం హనుమంతుని పేరిట ఇంత పెద్ద సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. ఇది కేవలం పాన్‌ఇండియా సినిమా కాదు పాన్ వరల్డ్ సినిమా అన్నారు. అమృత అయ్యర్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## అడివిశేష్ 'హిట్2' తాజా సమాచారం

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం హిట్2.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. కాగా నాచురల్‌స్టార్ నాని సమర్పణలో వాల్



పోస్టర్ సినిమా బ్యానర్‌పై ఈచిత్రం నిర్మితం అవుతోంది.. ప్రశాంతి త్రిపుర నేని, నాని కలిసి నిర్మిస్తున్న ఈచిత్రాన్ని ఈఏడాది డిసెంబరన 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి యూనిట్ సన్నాహాలు చేస్తోంది.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అభిమానుల నుంచి విశేష స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ రిలీజ్‌పై యూనిట్ అప్‌డేట్ ఇచ్చింది. ట్రైలర్‌విడుదలపై మంగళవారం ప్రకటన చేయనున్నామని సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు.



# కురులకు కోవాష్ చేస్తారా ?

అందమైన, ఆరోగ్యకరమైన కురుల కోసం ఎన్నెన్నో చేస్తాం! నూనె, షాంపూ, కండిషనర్.. కుదిరినప్పుడగల్లా హెయిర్ ప్యాక్‌లు. ఇన్ని చేసినా.. చాలామందికి అసంతృప్తే! మాటిమాటికీ షాంపూ చేస్తోంటే కురులేమో నిర్జీవంగా తయారవుతాయి. దీనికి పరిష్కారమే.. 'కో వాష్'. తారలు మెచ్చుతోన్న ఈ విధానమేంటి?

- షాంపూ చేశాక కండిషనర్ రాయడం తెలుసు. కో వాషింగ్‌లో షాంపూ ఊసే ఉండదు. జుట్టు చిక్కుల్లేకుండా చేసి, నీటితో తడిపి, కుదుళ్ల నుంచి వెంట్రుక కొనల వరకు కండిషనర్ పట్టించాలి. అయిదు నిమిషాలు తలంతా మర్దనా చేసి, గోరు వెచ్చని లేదా చల్లటి నీటితో కడిగేయాలంతే! షాంపూ చేసినపుడు దానిలోని రసాయనాలు తల మీది నూనెగ్రంథులపై ప్రభావం చూపడమే కాదు వెంట్రుకలు పొడి బారేలానూ చేస్తాయి. కండిషనర్ తలను శుభ్రం చేయడమే కాదు సీబమ్‌ను కోల్పోకుండా చూస్తుంది. దీంతో జుట్టు పట్టుకుచ్చులా, మెరుస్తూ కనిపిస్తుంది.
- తేలికైన ప్రక్రియే కదూ! అయితే మీ కండిషనర్‌లో ఆల్కహాల్, సిలికాన్స్, సల్ఫేట్స్, పెట్రోలియం, మినరల్స్ లేకుండా చూసుకుంటేనే ప్రయోజనకరం. అలాగే కోవాషింగ్‌కి హెవీ ఆయిల్స్ లేనివి ఎంచుకోవాలి. దీన్ని అన్నిరకాల కురుల వాళ్లూ ప్రయత్నిస్తున్నా.. కర్లీ, సెన్సిటివ్ జుట్టుకి ఎక్కువ అనుకూలం. త్వరగా జిడ్డుగా మారే వెంట్రుకలైతే దీన్ని ప్రయత్నించొద్దు.
- అయితే షాంపూ అవసరం ఒక లేదన్నమాట.. అనుకుంటున్నారా? మీరు పొరబడ్డట్టే! కండిషనర్ షాంపూకి పూర్తిగా ప్రత్యామ్నాయం కాదు. దాని వాడకాన్ని తగ్గించడమే. రోజూ ముఖాన్ని శుభ్రం చేస్తున్నా.. స్క్రబ్ రూపంలో లోతైన శుభ్రం చేస్తుంటాం కదా! అలా షాంపూ లోతైన శుభ్రతకు తప్పనిసరి. ప్రతి రెండుసార్ల కోవాష్‌కు ఓ సారి తప్పక షాంపూ చేసుకుంటే సరిపోతుంది. ❑

# వందల మంది అనాథలకు అమ్మ

**బాల్య వివాహం అంటే చాలు.. క్షణాల్లో అక్కడ వాలిపోతుంది. ఆ పెళ్లిని ఆపే వరకూ ఊరుకోదు. అనాథలు కనిపిస్తే తీసుకెళ్లి ఎక్కడో అక్కడ ఆశ్రయం కల్పిస్తుంది. కరోనాలో అందరూ భయంతో ఇళ్లలో కూర్చుంటే తను ఊళ్లన్నీ తిరుగుతూ.. వలంటీరుగా చేసింది.. ఇవన్నీ 21 ఏళ్ల చంద్రలేఖ గురించి అంటే ఆశ్చర్యపోతారరు. ఇంకా చాలా చేస్తున్న ఈ అమ్మాయి స్ఫూర్తి గాథ చదవండి..**

ఓసారి సుబ్రమణ్యస్వామి ఆలయ ఉత్సవాలు చూడటానికి వెళ్లింది. చంద్రలేఖ. అక్కడ రోడ్డు పక్కగా ఓ వృద్ధురాలు కనిపించింది. ఒళ్లంతా గాయాలు, మురికి దుస్తులతో భిక్షాటన చేస్తున్న ఆమెను చూసి కదిలిపోయింది. ఆహారాన్ని అందించింది. వివరాలు అడగ్గా, తన వాళ్లు గెంటేశారని కన్నీళ్లు పెట్టుకుందా పండు వృద్ధురాలు. వెంటనే పబ్లిక్ టాయ్‌లెట్‌లో ఆమెకు స్నానం చేయించింది. దుస్తులు మార్చింది. పోలీసుల సాయంతో వృద్ధాశ్రమానికి తరలించింది. అప్పటికి చంద్రకళ 'బ్యాచిలర్ ఆఫ్ సోషల్ వర్క్' మొదటి ఏడాది చదువుతోంది.

**సేవ కోసం సంస్థను...** తమిళనాడు, ఉసిలంపట్టి సమీప గ్రామానికి చెందిన రైతు కుటుంబం చంద్రలేఖ వాళ్లది. కూడళ్లు, రైల్వేస్టేషన్, బస్టాండుల్లో అనాథలను చూపినప్పుడు, పోలీసులకు సమాచారాన్ని అందించేది. వారిని పునారావాసానాకి పంపే వరకూ చూసుకునేది. ఇంట్లో ఇచ్చే పాకెట్ మనీతోనే ఇవన్నీ చేసేది. 'నా పనుల్ని చూసి, మా కళాశాల ఆచార్యులు, సిబ్బంది, సహ విద్యార్థులూ చేయూత నిచ్చే వారు. 2020లో మధురైలోని తిరునగర్‌లో 'గుయాస్ (గైడన్స్ ఆఫ్ యూత్ అండ్ అడో లెసెన్స్)' సంస్థను ప్రారంభించా. ఇప్పటి దాకా వందల అనాథలను వృద్ధాశ్రమాలను తరలించగలిగా. కొందరిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాం. కుంగుబాటుకు గురై, కుటుంబీకుల వివరాలను చెప్పలేని వారికి ఆశ్రమాల్లోనే సంరక్షిస్తున్నాం. తీవ్ర అనారోగ్యా నికి గురైనవారిని ఆసుపత్రుల్లో చేరుస్తున్నాం. శిశు భ్రూణ హత్యలు జరుగుతున్న ప్రాం తాల్లో అవగాహన కలిగిస్తున్నాం. కొన్నిసార్లు నవజాత శిశువును చెత్త కుప్పల్లో పడేస్తుంటారు. మా ఫోన్ నెంబరు తెలిసిన వారు సమాచారా న్నిస్తే, ఆ శిశువును రక్షించి పోలీసులకు అప్పగిస్తున్నాం. భిక్షాటన చేస్తున్న చిన్న పిల్లలను హోంలకు తరలిస్తున్నాం. బాల్య వివాహం సమాచారం రాగానే అక్కడకు వెళతాను. దాన్ని నిరోధించ డానికి పోలీసుల సాయాన్ని తీసు కుంటా. ఆ తల్లిదండ్రులతో అమ్మాయి లకు చదువెంత ముఖ్యమో అవగాహన కలిగిస్తాను. అలా ఎన్నో బాల్య వివాహా లను ఆపగలిగాం. కొన్ని సార్లు వారి బంధువులు మమ్మల్ని బెదిరిస్తుంటారు. దాడులూ చేశారు. వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొంటూ మా పని మేం చేస్తుంటాం. బాలికా విద్య ప్రాముఖ్యత గురించి చెప్పడానికి పాఠశాలలు, కాలేజీల్లో కార్యక్రమాలు చేపడుతున్నాం. పర్యావరణ కాలుష్యాన్ని నిరోధించడం కోసం, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం' అంటున్న చంద్రలేఖ సేవలు ఇప్పుడు మదురై సహా శివగంగ, తేని జిల్లాల్లోనూ విస్తరించాయి.

**కొవిడ్‌లో...** మదురైలో కొవిడ్ విజృంభించినప్పుడు వలంటీరుగా సేవలందించింది. చుట్టుపక్కల గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి స్థానికులకు మాస్కులు, శానిటైజర్ ఇతరత్రా సాయమూ అందించింది చంద్రలేఖ. చిన్నప్పటి నుంచి స్వామి వివేకానంద, అబ్దుల్‌కలాం రచనలు నాకు స్ఫూర్తి. నా వల్ల ఇతరులకు అందిన సహాయాన్ని గుర్తుకు తెచ్చుకొని ఆ రోజు తృప్తిగా నిద్రపోతుంటా.. ఏ రోజైనా చేయలేకపోతే నాకు నిద్రపట్టదు' అనే చంద్రకళ స్ఫూర్తిదాయకం కదూ. ❑



# పరధ్యానం పెరుగుతోంటే...

**ఆఫీస్ మీటింగ్.. ఆలోచనలేమో ఎక్కడికో వెళ్లిపోతుంటాయి. కూరమాడిందన్న సంగతి వాసన వచ్చేవరకూ తెలియలేదు. ఏమీ ఆలోచించట్లేదు.. అయినా ఎందుకిలా? అంటే.. పెరిగిన ఒత్తిడే కారణమంటున్నారు నిపుణులు. తరచూ ఇలా జరుగుతోంటే తగిన జాగ్రత్తలూ తీసుకోవాలంటున్నారు.**

- పనిపై శ్రద్ధ పెట్టలేకపోవడం, పరధ్యానంగా ఆలోచనలు చుట్టుముట్టడం. దీనికి బాధలే కారణం కాకపోవచ్చు. ఒత్తిడి, మానసిక అలసటా ఈ స్థితికి దారితీస్తాయి. కాబట్టి మీ మెదడు సరిగా రీఛార్జ్ అవుతోందో లేదో చెక్ చేసుకోండి. నిద్ర శరీరాన్ని మరమ్మతు చేసే గొప్ప సాధనం. అది ఏమాత్రం తగ్గినా మానసిక అలసటకు దారితీస్తుంది. కాబట్టి ఒకే సమయానికి నిద్ర, కనీసం 7 గంటలుండేలా జాగ్రత్తపడండి.
- ఆకలి ఇబ్బంది పెడుతోంటే మనసు మాత్రం ఏం పనిచేస్తుంది? పనుల్లో పడి మనమేమో దాన్ని అశ్రద్ధ చేస్తుంటాం. అప్పటికప్పుడు దాన్నుంచి తప్పించుకోవడానికి చిరుతిళ్లను ఆశ్రయిస్తుంటాం. పిల్లలకే కాదు.. మనకీ పోషకాలు అవసరమే. నట్స్, పండ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలకు ప్రాధాన్యం ఇవ్వండి. వేళలకి తినడం అలవాటు చేసుకోండి.
- వ్యాయామం శరీరానికే కాదు మనసుకి ఆరోగ్యానిస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపక శక్తికి సాయపడుతుంది. యోగా, నడక, డ్యాన్స్, మెట్లు, ఎక్కి, దిగడం.. నచ్చిందేదైనా 20 నిమిషాలు రోజూ తప్పనిసరిగా చేయండి.
- మీ ఉదయాన్ని ధ్యానంతో మొదలుపెట్టండి. ప్రశాంతంగా కళ్లు మూసుకొని శ్వాసపై దృష్టి పెడితే సరి. ఆ రోజుకు ఉల్లాసంగా సిద్ధమైపోతారు. కుదరలేదనుకోండి. కోపం, చిరాకుగా అనిపించినా, కాస్త సమయం దొరికినట్లు అనిపించినా చేసేయండి. మార్పు మీరే గమనిస్తారు.
- చిరాకుగా అనిపించినా, ఆలోచనలు వేధిస్తున్నా పుస్తకం పట్టేసుకోండి. మామూలు సమయంలో కంటే చదివేప్పుడు ఎక్కువ శ్రద్ధ పెడుతుంటామట. కాబట్టి, రోజూ వార్తాపత్రిక, పుస్తకం ఏదో ఒకటి చదివేయండి. రోజూ దీనికి సమయాన్ని కేటాయించుకోండి. ఈ విషయంలోనూ ఫోన్ మీద ఆధారపడొద్దు. పుస్తకానికే ప్రాధాన్యమివ్వండి. ❑



# తీపి ఎక్కువ తింటే..

**బరువు పెరగడం ఒక్కటే కాదు.. తీపితోమరికొన్ని సమస్యలూ ఉన్నాయి...**

- మొటిమలు, యాక్నె పెరగటానికి కారణం తీపి ఎక్కువగా తినడమే అంటున్నాయి అధ్యయనాలు. ఇందుకోసం సంప్రదాయ వంటకాలు ఎక్కువగా తినే గ్రామీణులపైనా, శుద్ధి చేసిన తీపి పదార్థాలు ఎక్కువగా తినే పట్టణ యువతపైనా అధ్యయనం చేసినప్పుడు.. యాక్నె సమస్య పట్టణ ప్రాంతపు టీనేజర్లలోనే ఎక్కువగా కనిపించింది.
- మనసు బాగోలేనప్పుడు తీయగా ఉండే కేకులు, పేస్ట్రీలు, చాక్లెట్లు తింటాం కదా! కానీ అవి దీర్ఘకాలంలో డిప్రెషన్‌లోకి నెట్టేస్తాయట.
- ముఖంలో వయసు ఛాయలు కనిపిస్తున్నా, చర్మం సాగిపోయి ముడతలు పడుతున్నా ప్రధాన కారణం చక్కెరలే. ఇవి చర్మం సాగే గుణాన్ని కోల్పోయేలా చేస్తాయి.
- వాపులు తలెత్తడానికీ, దంతాల ఆరోగ్యం పాడవడానికీ, అజీర్తి సమస్యలకి కూడా ఎక్కువగా తీపి తినడమే కారణం. అందుకే శుద్ధి చేసిన చక్కెర్లు అంటే పంచదార ఉండే స్వీట్లకి దూరంగా ఉండాలి. ❑



# పిల్లలకు ఆధ్యాత్మికత అవసరం !



**పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం.** కానీ, నేటి తరం పిల్లలు గ్రేడ్‌లు, ర్యాంకుల హడావిడిలో పడి ఎక్కువ సమయం చదువు కోవడానికే కేటాయిస్తున్నారు. ఫలితంగా వారికి ఆధ్యాతిక విషయాల గురించి తెలుసుకునే అవకాశం లభించడం లేదు. కానీ, పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను అలవరచాలంటున్నారు నిపుణులు. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాలు తెలుస్తాయంటున్నారు. ఈక్రమంలో తల్లిదండ్రులుగా పిల్లల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా...

**ముందుగా తెలుసుకోవాలి..** కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆచారాలు ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోగలుగుతారు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది.

**కథలు చెప్పాలి......** వివిధ మత గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి? ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి ఎన్నో జీవన పాఠాలను చిన్నచిన్న ఉదాహరణల రూపంలో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

**చేసి చూపించాలి....** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. చాలామంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడుతుంటారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు, మోసం చేయకూడదు. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సిన సమయం వచ్చినప్పుడు మాత్రం చాలామంది వెనకడుగు వేస్తుంటారు. పిల్లల విషయంలో మీరూ ఈ తప్పులు చేయద్దంటున్నారు నిపుణులు. మంచి అలాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చేయాలంటున్నారు. అప్పుడే ఆధ్యాత్మికతకు అసలైన అర్థం ఉంటుందంటున్నారు.

**ధ్యానం...** ఏ మతంలోనైనా ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కోవిధంగా ధ్యానం చేస్తుంటారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి మీ పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించండి. దీనిద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా చదువులోనూ రాణించగలుగుతారు. ఫిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మికత చింతనను కూడా అలరిస్తే వారు మంచి విజయాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆధ్యాత్మికతను అలవాటు చేసే క్రమంలో వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలి. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు సెలవు రోజుల్లోనే సాధన చేయడం మంచిది తద్వారా వారి చదువుకి ఎలాంటి ఆటంకం కలగదు. ❑

# నామదేవుడు

**అన్న పానాలు మాని** ఏండ్ల తరబడి ఘోర తపస్సు చేసిన మహర్షులకే కోపం పోలేదు. ఇక కోపంలేని వారు ఎవరుంటారు? అనిప్రశ్నిస్తుంటారు. నామదేవుడు చారిత్రక పురుషుడు. కోప, క్రోధాలపై విజయాన్ని సాధించిన దిట్ట చుట్టూవున్న విప్రులకంతా అతని కీర్తిచే కన్నుకుట్టింది. అతనికి ఎలాగైనా కోపాన్ని తెప్పించి ఆ గ్రామానికి ఒక పేద బ్రాహ్మణుడు వచ్చి తన తనయుని ఉపనయనం కొరకు ఇంటింటికి వెళ్లి చందా ఇవ్వవలసిందిగా కోరాడు. ఒక బ్రాహ్మణుడు అతనితో, 'నీవు ఇలా ఇంటింటికి వెళ్ళి ఎన్ని రోజులు తిరిగినా నీకు తగినంత సొమ్ము రాదు. ఈ ఊళ్ళోని నామదేవునికి కోపం వచ్చేట్టు ఏమన్నా చెయ్యి. నీకు కావలసిన డబ్బును వసూలు చేసి నీకు ఇస్తాను', అన్నాడు 'ఔనా! అదెంతపని, ఆ నామదేవుని ఇల్లు చూపండి,' అన్నాడావ్యక్తి. నామదేవుని ఇంటికి వెళ్లాడు. నేరుగా నామదేవుని పూజామందిరంలోకి దూరాడు. దేవుని విగ్రహాలనన్నిటిని తీసి చిందర వందగా పారేశాడు. పూజకై పెట్టివున్న పుష్పాలను బయట పారేశాడు. కానీ నామదేవుడు చిరునవ్వులు చిందించాడు గానీ కోపపడలేదు. భోజన సమయం అయింది. నాకు దేవుని భార్య గిరిజాబాయి అన్నం వడ్డిస్తుంటే ఆ వచ్చినవాడు చంగున ఎగిరి ఆమె వీపు మీద కూర్చున్నాడు. చూసిన నామదేవుడు భార్యతో 'గిరిజా! హుషారుగా ఉండు. పిల్లవాడు క్రిందపడేను', అన్నాడు. అంత ఆమె పరవాలేదులెండి. మన అబ్బాయి ఇలాంటి చేష్టలు చేస్తుంటాడు. క్రింద పడకుండా చూసుకొంటాను', అనింది. కిటికీలనుండి చూస్తున్న విప్రులు, వచ్చిన వాడు ఆశ్చర్యంతో నోటమాటరాని వారయ్యారు. ఆ బీద బ్రాహ్మణుడు నాకు దేవుని కాళ్లపై పడి క్షమించమని కోరుతూ తాను అలా ఎందుకు చేశాడో చెప్పాడు. నామదేవుడు అతనితో 'అయ్యో విప్రా! ఎంత పని చేశావు! నీకు డబ్బు వస్తుందని. ముందే చెప్పింటే కొంత కోపాన్ని నటించేవాడిని కదా!' అన్నాడు ప్రసంగాలు పారాయణం లక్ష్మీకాంతశర్మ రాయదుర్గం ఆధ్యాత్మ ప్రచార సేవాశ్రమం.

**-రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

## చెలి చిట్కా



క్యాబేజీ ఉడికేటప్పుడు వచ్చే వాసన నచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑

# మిద్దె తోట ప్రయత్నిస్తున్నారా ?

**ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆకట్టుకునేలా తీర్చిదిద్దడం.. కారణమేదైతేనేం టెర్రస్ గార్డెరింగ్‌కి ఆదరణ పెరుగోతుంది. మీకూ ప్రయత్నించాలనుందా? ముందు వీటి గురించి తెలుసుకోండి.**

- ఏం పెంచాలనుకుంటున్నారు? ముందు ఆలోచించాల్సిన విషయమిది. చిన్న వేర్లున్న మొక్కలు, పొదలు, కూరగాయల మొక్కలు వంటివి ఎంచుకోవడం మేలు. అప్పుడే టెర్రస్ బీటలు వారడం లాంటి సమస్యలుండవు.
- మట్టి నాణ్యమైనదైతేనే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి. ఈ తోటలకు ఎర్రమట్టి మంచి ఎంపిక. దీనిలో పోషకాలు మెండుగా ఉంటాయి. నాణ్యమైన కంపోస్ట్‌ను ఎంచుకుంటే మంచి ఫలితం పొందొచ్చు. అయితే మొక్కలు ఈ పోషకాలను త్వరగా తీసేసుకుంటుంటాయి. కాబట్టి, తరచూ కంపోస్ట్‌ను జోడించాలి. అది మీ దగ్గర్లో ఎక్కడ లభిస్తుందో వాకబు చేసుకోవాలి. లేదూ ఇంట్లోనే చేసుకునే వీలుందేమో చూసుకోండి. ఇంటికి మూలన చిన్న గుంట తీసో, ఓ డబ్బాలోనో దీన్ని తయారు చేసుకోవచ్చు. కింది భాగాన్ని చెత్తతో నింపి దానిపై వంటగది వ్యర్థాలను వేయాలి. పైన మట్టితో కప్పేయాలి. డబ్బా నిండేంత వరకూ ఇలా చేస్తూ వెళ్లాలి. మధ్యమధ్య కలియబెడుతూ ఉంటే సరి. వారం పదిరోజుల య్యాక కుండీల్లో మట్టికి కంపోస్టులా చేరిస్తే సరిపోతుంది.
- పొలంలోలా మడుల్లా చేసి మొక్కల్ని పెంచుకుంటూ పోతే ఏం బాగుంటుంది అక్కడక్కడా కుండీలను చేరిస్తేనే అందం. మిద్దె ఎంత పెద్దదైనా కుండీలకూ చోటివ్వండి. చిన్నదనుకోండి. స్టాండ్లనూ ఏర్పాటు చేసుకుంటే చూడ్డానికి బాగుంటాయి. అయితే తేలికగా శుభ్రం చేసుకునేలా, ఎక్కువైన నీరు కారిపోయేలా ఉండేవాటిని ఎంచుకోవడం మర్చిపోవద్దు.



- మొక్కలన్నాక నీరు సరిపోకపోవడం లేదా ఎక్కువవడంతో చనిపోతుంటాయి. కీటకాల బెడద సరేసరి. వీటి గురించీ తెలుసుకోవాలి. తక్కువ నిర్వహణ అవసరమైనవి ఎంచుకుంటే ఇంకా మచిది. వాడాల్సిన పురుగుల మందుల విషయంలోనూ సేంద్రియమైనవి ఎంచుకుంటే అదనపు ఆరోగ్యం. ఈ విషయంలో సలహాలిచ్చే యూట్యూబ్ ఛానెళ్లూ బోలెడు.. అనుసరించేయండి. ❑

# తొలిమ్యాచ్‌లోనే ఆతిథ్య దేశం ఖతార్ ఓటమి



## ఈక్వెడార్ 2:0తో గెలుపు

**అల్‌ఖోర్:** ఖతార్‌లో నిర్వహిస్తున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ప్రేక్షకులు వింతవిత డిమాండ్లు పెడుతున్నారు. ప్రపంచ స్థాయి ఆర్టిస్టులతోపాటు అరబ్ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆరంభ వేడుకలు అదిరిపోయాయి. ఖతార్, ఈక్వెడార్‌మధ్య జరిగిన మ్యాచ్‌తో ఫిఫా పోటీలుప్రారంభం అయ్యాయి. ఖతార్‌పై ఈక్వెడార్ 2:0తేడాతో విజయం సాధించింది. ఆతిథ్య దేశం తొలిమ్యాచ్‌లో ఓడిపోవడం ఇదే ప్రథమం. సుమారు 70వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఆల్‌బయత్ స్టేడియంలో ఎక్కువమంది ఖతార్ అభిమానులే ఉన్నారు. అయినా ఈక్వెడార్‌పై విజయం సాధించలేకపోయింది. మ్యాచ్ ముగిసేదశకు వచ్చేసరికి ఖతార్ అభిమానులు సీట్లను వదిలి వెళ్లిపోయారు. ఈక్వెడార్ అద్భుత విజయంతో జట్టు ఫాన్స్ సంబరాలు అంబరం తాకాయి. వీవాంట్ బీర్ అంటూ ఆదేశ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. తొలిమ్యాచ్‌లోనే మాదేశం జట్టు విజయం సాధించిందని అందుకే బీరుకావాలని ఫాన్స్ డిమాండ్‌చేసారు. అయితే మద్యం ఉత్పత్తుల విక్రయాలపై ఫిఫా నిర్వాహకులు ఆంక్షలు విధించారు. ఫిఫా ఫ్యాన్‌పెస్టివల్ ప్రాంతాల్లో మాత్రమే ప్రేక్షకులు ఆల్కహాల్ సేవించేందుకు అనుమతులిచ్చింది. ఖతార్‌లో ఎక్కడపడితే అక్కడమద్యం సేవించనీయరు. చట్టరీత్యానేరం. లైసెన్సు ఉన్న హోటళ్లు, బార్లలోమాత్రమే మద్యం లభిస్తుంది. ఈమ్యాచ్‌లో ఈక్వెడార్ కెప్టెన్ ఎన్నెర్ వాలెన్షియా రెండుగోల్స్‌తో తమ జట్టును గెలిపించుకున్నాడు. దీనితో ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. ప్రపంచకప్‌ల్లో ఒక దక్షిణ అమెరికాదేశం తరపున వరుసగా ఐదుగోల్స్‌చేసిన ఆటగాడిగా ఎన్నెర్‌రికార్డుసాధించాడు.



## జాతీయ గీతం ఆలపించని ఇరాన్ ఫుట్‌బాల్ టీమ్!

### ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు మద్దతుగా నిర్ణయం

**దోహా:** ప్రంపచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో పాల్గొన్న జట్టు సోమవారం ఇంగ్లండ్‌పై జరిగే మ్యాచ్‌కుముందు గ్రౌండ్‌లో తమ దేశ జాతీయ గీతం అలపించకుండ ఆమైనం వహించింది. ఆదేశంలో మహిళల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశచర్యలకు నిరసన ప్రకటిస్తూ జాతీయ గీతం అలపించలేదు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన కారులకు మద్దతుప్రకటించారు. కెప్టెన్ ఆలీరెజా జహాన్‌బక్ష్ మాట్లాడుతూ మా టీమ్ సమిష్టిగా ఈనిర్ణయం తీసుకున్నామని, ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనకారులకు మద్దతుగా జాతీయ గీతం ఆలపించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇరాన్ క్రీడాకారులు తీవ్రస్థాయి ముఖాలతో మౌనంగా నిలుచుంటే జాతీయ గీతం మాత్రం స్టేడియంలో నిర్వాహకులు వినిపించారు. ఖలీఫా ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

కొందరు ఇరాన్ క్రీడాకారులు జాతీయ గీతాన్ని ఆలపించడం కానీ, వారి విజయాలను వేడుకగా చేసుకోకూడదని కూడా నిర్ణయించారు. స్టేడియంలో 11 మంది ఇరాన్ ప్లేయర్లు ఒకే క్యూలో నిలుచుని మౌనంగా ఉన్నారు. రెండునెలలుగా ఇరాన్‌లో ప్రభుత్వ చర్యలపై నిరసనలు కొనసాగుతున్నాయి. 22 ఏళ్ల మహ్సా అమినీ మోరాలిటీపోలీస్ కస్టడీలో మృతిచెందిన సంఘటన దేశం మొత్తం నిరసనలతో రేగిపోతున్న సంగతి తెలిసిందే.

## ఎప్పటికీ నాకెప్టెన్ మిస్టర్‌కూల్ ధోనీయే!

### ఇన్‌స్టా స్టోరీలో విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్లు ధోనీ, కోహ్లీలమధ్య అనుబంధం విడదీయలేని బంధం. ధోనీని ఎప్పటికీ కెప్టెన్‌గానే భావించే కోహ్లీ టైమ్ వస్తేచాలు మహీపై తన అభిమానం చాటుకుంటాడు. ఒత్తిడిలో ఉన్న దశలోనూ మిస్టర్‌కూల్‌ను గుర్తుచేస్తూ సోషల్‌మీడియాలోపోస్టులుచేసే కోహ్లీ టి20 ప్రపంచకప్ సమయంలోనూ ధోనీతో తన అనుబంధంగురించి ఐసిసితో పంచుకు న్నాడు. ధోనీతో తన స్నేహం, బంధాన్ని మాటల్లో వర్ణించడం కష్టమని కోహ్లీ చెపుతాడు. కెరీర్ తొలిరోజుల్లో ధోనీ తనకెంతో అండగా నిలిచాడని చెప్పే కోహ్లీ 2011 ప్రపంచకప్ తర్వాత మరింతగా బలపడిందని చెప్పాడు. ధోనీపై తనభావాలుపంచుకున్న కోహ్లీ పాకిస్థాన్‌తోజరిగిన టి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో విరాట్ ఒంటిచేత్తో టీమిండియాను గెలిపించినసంగతి తెలిసిందే. ఆసియాకప్ సమయంలోకూడాదోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ ఆఫ్ఘన్‌పై శతకంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. తాను టెస్టుకెప్టెన్సీని వదిలేసినపుడు ధోనీ ఒక్కటే తనతో మాట్లాడినట్లు కోహ్లీ వివరించాడు. తన ఇన్‌స్టా స్టోరీతో ఇద్దరి అనుబంధంపై స్టోరీ రాసాడు. ఓవాటర్‌బాటిల్‌ఫోటోను షేర్‌చేసిన విరాట్‌ప్రతిచోటా తనే వాటర్‌బాటిల్ మీదకూడా ఉన్నాడు అంటూ మహీని ఇన్‌స్టాలో ట్యాగ్‌చేసాడు. కోహ్లీ షేర్‌చేసిన ప్లాస్టిక్ బాటిల్‌పైనే కాకుండా 600 మిల్లీలీటర్ల అల్యూమినియం స్పోర్ట్స్ వాటర్‌సిప్పర్ బాటిల్‌పైనా ధోనీ ఫోటో ఉంది. ఈ బాటిళ్లు అమెజాన్‌లో విక్రయిస్తున్నారు.



## నేనేమీ క్రిమినల్ కాదు

### ఇంకెంతకాలం నాపై బ్యాన్.. డేవిడ్ వార్నర్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌సందర్భంగా ఆస్ట్రేలియా క్రికెటర్లు డేవిడ్ వర్నర్, స్టీవ్‌స్మిత్ బాన్ క్రాఫ్ట్ బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే.

శాండ్‌గేట్ వ్యవహారంలో దోషులుగా తేలి క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్, వార్నర్‌లపై ఏడాదిపాటు, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిదినెలలు నిషేధం విదించింది. అప్పటికి కెప్టెన్‌గాఉన్న స్మిత్, వైస్‌గా ఉన్న వార్నర్ జీవితంలో ఎప్పటికీ ఆసీస్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టకుండా క్రికెట్‌ఆస్ట్రేలియా బోర్డు ఆంక్షలు విధించింది. తనపై విదించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధం సమీక్షించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంతకాలం తీసుకుంటుందని ప్రశ్నించాడు. ఈప్రక్రియ జాప్యం కావడం తనను ఎంతో బాధిస్తోందని, నిరాశకు గురిచేస్తోందన్నాడు. నేనేమీ క్రిమినల్‌ను కాదని వార్నర్ వాపోయాడు. ఒదశలో అప్పీలుచేసుకునే హక్కుకల్పించాలని, నాపై నిషేధం అర్థంచేసుకోగలనని, కానీ జీవిత కాలం నిషేధం అనేది కఠిన నిర్ణయం అని స్టార్‌క్రికెటర్ అన్నాడు. ఆటగాళ్లు సహాయక సిబ్బంది తమపై విధించిన దీర్ఘకాలిక ఆంక్షలు మార్చుకోడానికి దరఖాస్తుచేసుకునే నిబంధనలను క్రికెట్‌ఆస్ట్రేలియా సడలించింది. వార్నర్ తనపై విదించిన కెప్టెన్సీ బ్యాన్ తొలగించాలని రివ్యూప్యానెల్‌కు దరఖాస్తు చేసు కుంటే నిషేధం తర్వాత ఆతడి ప్రవర్తనను పరిగణనలోనికి తీసుకోడంతోపాటు ఎంతకాలం నిషేధం అమలులో ఉందనే అంశంపరిశీలించి తుదినిర్ణయంతీసుకుంటారు. ఈఏడాదే ఆరోన్‌ఫించ్ వన్డేలనుంచి రిటైర్‌కాగా, టెస్ట్‌కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు వన్డే పగ్గాలిచ్చారు. వార్నర్‌ను మాత్రం నిషేధంసాకుతో కెప్టెన్సీ ఇవ్వలేదు. ఈ ఆంక్షలను సమీక్షించాలన్న హక్కు క్రికెటర్‌కు వచ్చింది. దీనితో 2024 టి20 ప్రపంచకప్‌వరకూ తను ఆడాలని ఉందని వార్నర్‌ప్రకటించిననేపథ్యంలో కెప్టెన్సీ బ్యాన్ ఎత్తివేస్తే టి20ల్లో ఆతడికే కెప్టెన్సీ అప్పగిస్తారని అంచనా.

## ప్రపంచ ఫుట్‌బాల్‌టోర్నీ ఆడిన దిగ్గజ క్రికెటర్



**న్యూఢిల్లీ:** క్రీడా ప్రపంచంలో క్రికెట్ తర్వాత ఫుట్‌బాల్‌కు ప్రేక్షకులు ఎంతో విలువనిస్తారు. అలాగే క్రికెట్‌లో మకుటంలేని మహారాజుల్లా ఎదిగిన క్రికెటర్లు కూడా ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న సందర్భాలున్నాయి. టెన్నిస్‌ప్లేయర్లు కూడా క్రికెట్ ఆడారు. అయితే ఒక క్రికెట్ దిగ్గజం ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఆడినట్లు చాలామందికి తెలియదు. ఆతడే వెస్టిండీస్ దిగ్గజం వివియన్‌రిచర్డ్స్.1970, 80 దశకాల్లో క్రికెట్‌ను శాసించిన రిచర్డ్స్ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కూడా ఆడాడు. క్రికెట్‌కంటేముందే ఆయన ఫుట్‌బాల్‌లోప్రావీణ్యం సాధించాడు. క్రికెట్‌లోకి రిచర్డ్స్ 1974లో ఎంట్రీ ఇస్తే అదే ఏడాదినిర్వహించిన ఫుట్‌బాల్ ప్రపంచకప్ బరిలోకి దిగాడు. కరీబియన్‌దీవుల్లోని ఆంటిగ్వా తరపున ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడాడు. కానీ ఆ టోర్నీలో ఆంటిగ్వా రాణించలేదు. 1975, 1979, 1983 వన్డేప్రపంచకప్‌ల్లో తర్వాత పాల్గొన్నాడు. క్రికెట్ ఆడుతూనే ఫిఫా వరల్డ్‌కప్ ఆడినవారు లేకపోయినా కొందరు ఉన్నారు. ఇయాన్‌బోథమ్, ఛార్లెస్ బర్గెస్‌ఫ్రై, డెనిస్ కాంప్టన్, ఆస్ట్రేలియా మహిళాక్రికెటర్ ఎల్లీస్ పెర్రీ కూడా క్లబ్స్ తరపున ఫుట్‌బాల్ ఆడింది. భారత ఆటగాళ్లలోకూడా చాలా మందికి ఫుట్‌బాల్‌లో ప్రావీణ్యం ఉంది. మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కూడా ముందు ఫుట్‌బాల్‌నే కెరీర్‌గా ఎంచుకని తర్వాతక్రికెట్‌లోకి అరంగేట్రంచేసాడు.

## రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా మృతి

**న్యూఢిల్లీ, నవంబరు 21:** భారత సాఫ్ట్ డ్రింక్ వ్యాపారంలో ఒకప్పుడు ప్రపంచ బ్రాండ్లను కూడా వెనక్కి నెట్టిన రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా ఖంబట్టా (85) మృతి చెందినట్లు సోమవారం కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. బెనివలెంట్ ట్రస్ట్, రస్నా ఫౌండేషన్ ఛైర్మన్‌గానే కాకుండా ప్రపంచ పార్సి ఇరానీ జొరాస్టిస్ మాజీ ఛైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వహించిన ఆయన శనివారం కన్నుమూసినట్లు కంపెనీ పేర్కొంది. అనేక దిగ్గజ సాఫ్ట్‌డ్రింక్ కంపెనీల హవా ఉన్నప్పటికీ చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రస్నా బ్రాండుతో అరీజ్ ఫిరోజ్‌షా వినియోగదారులకు చేరువయ్యారు. అనేక గ్లోబల్ కంపెనీలకు పోటీగా 'ఐ లవ్ యు రస్నా' పేరుతో బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంతో ఆయన విజయం సాధించారు. రస్నా ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద కూల్‌డ్రింక్ తయారీ సంస్థగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల్లో ఈ బ్రాండ్ విక్రయిస్తుండగా, అనేక కంపెనీలను వెనక్కి నెట్టి రస్నా సాఫ్ట్‌డ్రింక్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. మొదటగా అరీజ్ ఫిరోజ్‌షా 1970లలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్న సమయంలో రస్నాను చిన్న ప్యాక్‌ల ద్వారా ఈ విభాగంలో ఆయన సంచలనం సృష్టించారు. ముఖ్యంగా కేవలం రూ.5 రస్నా ప్యాక్ నుంచి 32 గ్లాసుల డ్రింక్‌ను చేసుకునేలా, అంటే ఒక్కో గ్లాసుకు కేవలం 15 పైసలు మాత్రమే ఖర్చయ్యేలా దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. మరణించే వరకు ఫిరోజ్‌షా కంపెనీ ఛైర్మన్‌గానే ఉన్నారు.



## భారత్ వృద్ధిరేటు తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్ !

**న్యూఢిల్లీ, నవంబరు 21:** గత ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ముందు వరుసలో ఉన్న భారత్ రానున్న రోజుల్లో నెమ్మదించవచ్చని ఓ నివేదిక అభిప్రాయపడింది. 2023లో భారత ఆర్థిక వ్యవస్థ అధిక రుణ వ్యయం, కొవిడ్ మహమ్మారి తర్వాత తగ్గుతున్న ప్రయోజనాల కారణంగా వృద్ధి వేగాన్ని కోల్పోయే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు గోల్డ్‌మన్ శాక్స్ తాజా నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే యేడాది భారత ఆర్థిక వృద్ధి అంచనాలను గోల్డ్‌మన్ శాక్స్ తగ్గించింది. అధిక రుణ వ్యయం, కరోనా క్షీణిస్తున్న ప్రయోజనాల వల్ల వినియోగదారు డిమాండ్ దెబ్బతింటోంది. కాబట్టి భారత వృద్ధి ఈ యేడాది 6.9శాతం నుంచి 2023లో 5.9 శాతానికి తగ్గుతుందని గోల్డ్‌మన్ శాక్స్ ఆర్థికవేత్తలు అంచనా వేశారు. వచ్చే యేడాదిలో మొదటి సగంలో వృద్ధి నెమ్మదిస్తుందని, సెంట్రల్ బ్యాంకు కఠిన పాలసీ నిర్ణయాల వల్ల దేశీయ డిమాండ్‌పై ప్రభావం ఉంటుందని వారు తెలిపారు. ద్వితీయార్థంలో ప్రపంచ వృద్ధి పుంజుకోవడం, ఎగుమతుల మెరుగు పడడం, పెట్టుబడులు పుంజుకోవడం ద్వారా వృద్ధి మళ్లీ వేగవంతంగా మారే అవకాశం ఉందని ఆర్థికవేత్తను పేర్కొన్నారు.





## 23.4 లక్షల టన్నుల ఎరువుల దిగుమతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** అక్టోబరులో భారత్ యూరియా, డిఏపితో పాటు మొత్తం 23.4 లక్షల టన్నుల ఎరువులను దిగుమతి చేసుకుంది. అత్యధికంగా డిఏపి 14.70 లక్షల టన్నులు, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ 2.36 లక్షల టన్నులు, ఇతర కాంపెక్స్‌లు 1.70లక్షల టన్నులు దిగుమతి అయినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు గత నెలలో దేశీయంగా 36.19 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి అయ్యాయి. వాస్తవానికి ప్రభుత్వం 41.54 లక్షల టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించింది. అక్టోబరులో 71.74 లక్షల టన్నుల ఎరువురు అవసరమవుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో 64.28 లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉంచగలిగింది. వీటిలో మొత్తం 53.34 లక్షల టన్నుల ఎరువులు అమ్ముడయ్యాయి. యూరియా, అమ్మోనియా తప్ప క్రితం యేడాదితో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్లో డిఎపి, ఇతర ఎరువుల ధరలు పెరిగాయి. భారత్‌లో ప్రభుత్వం అత్యధికంగా టన్ను యూరియాపై రూ.5,360 రాయితీ కల్పిస్తోంది. రైతులకు అందుబాటు ధరలో ఎరువుల్ని అందించాలనే లక్ష్యంతో ఇతర ఎరువులపైనా ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చైనాలో మరోసారి కరోనా కేసులు నమోదు కావడం, కట్టడి కోసం ఆంక్షల విధింపు నేపథ్యంలో మార్కెట్ల సెంటిమెంటు దెబ్బతిన్నది. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 518 పాయింట్లు క్షీణించి 61,144.84 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 147.70 పాయింట్లు క్షీణించి 18,159.95 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్



బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగియి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టపోయాయి.

## ఫీచర్ ఫోన్లలోనూ యుపిఐతో నగదు బదలీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఒకప్పుడు జేబులో నోటు ఉండాలి. కానీ ఈ రోజుల్లో జేబులో ఫోన్ ఉంటే చాలు. పేటిఎం, ఫోన్ పే, గూగుల్ పే ఇలాంటి యాప్స్‌తో ఎక్కడైనా సరే యుపిఐ పేమెంట్ చేసుకునే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా, ఈ యాప్‌ల సాయంతో త్వరలోనే ఎటిఎంల నుంచి నగదును కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. అంతటి కీలకమైన యుపిఐ యాప్స్‌కు మొబైల్ ఫోన్‌లో నెట్ ఉండడం ఎంతో అవసరం. లేదంటే లావాదేవీలకు అవాంతరం ఏర్పడుతుంది. నెట్‌వర్క్ సమస్యలు ఏర్పడినా ఇంతే. అసలు నెట్ అవసరం లేకుండా యుపిఐ పేమెంట్ చేసే వెసులుబాటు కూడా ఉంది. దీన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ అందిస్తోంది. ఆఫ్‌లైన్ యుపిఐ విధానం కూడా ఒకటి ఉంది. మన మొబైల్ ఫోన్ డయల్ ప్యాడ్‌పై యుఎస్ఎస్‌డి కోడ్ అయిన స్టార్ 99




హ్యాష్ టైప్ చేయాలి. అప్పుడు ఫోన్‌ప మెనూ ఓపెన్ అవుతుంది. బ్యాంకులో నమోదైన మొబైల్ నంబర్ పైనే దీన్ని డయల్ చేయాల్సి ఉంటుంది. అప్పుడు తెరుచుకునే మెనూలో కొన్ని ఆప్షన్లు కనిపిస్తాయి. సెండ్ మనీ, రిక్వెస్ట్ మనీ, చెక్ బ్యాలన్స్, మై ప్రొఫైల్, పెండింగ్ రిక్వెస్ట్, ట్రాన్సక్షన్స్, యుపిఐ పిన్ కనిపిస్తాయి. నగదు పంపాలనుకుంటే సెండ్ మనీ ఆప్షన్ ముందున్న నంబర్‌ను టైప్ చేసి సెండ్ చేయాలి. అప్పుడు ఏ ఖాతాకు నగదు పంపించాలని అడుగుతుంది. అప్పుడు నగదు స్వీకరించాల్సిన వ్యక్తి మొబైల్ నంబర్ లేదా యుపిఐ ఐడి ఇవ్వాలి. తర్వాత నగదు ఎంతన్నది టైప్ చేయాలి. ట్రాన్సాక్షన్ రిమార్క్ కావాలంటే నమోదు చేయవచ్చు. ఆ తర్వాత యుపిఐ పిన్ టైప్ చేస్తే లావాదేవీ ప్రాసెస్ అవుతుంది.

# వాణిజ్యం

## జొమాటో షేర్లు పతనం

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సహ వ్యవస్థాపకుడు మోహిత్ గుప్తా కంపెనీకి రాజీనామా చేసినట్లు ప్రకటించడంతో జొమాటో షేర్లు సోమవారం 4శాతానికిపైగా క్షీణించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి, లాభదాయకంగా మారడానికి కంపెనీ తన వర్క్ ఫోర్స్‌లో 4శాతం మందిని తొలగించాలని యోచిస్తోందన్న నివేదికల మధ్య స్టాక్‌పై సెంటిమెంట్ కూడా బలహీనపడింది. బిఎస్ఇలో జొమాటో షేరు 4.31 శాతం క్షీణించి రూ.64.25కి చేరుకుంది. జొమాటో షేర్లు 20 రోజులు, 50 రోజులు, 100 రోజుల మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి. అయితే 5 రోజులు, 200 రోజుల చలన సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఈ షేరు ఒక సంవత్సరంలో 57.84 శాతం నష్ట పోయింది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి 52.56 శాతం పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.55,115 కోట్లకు దిగివచ్చింది. మరోవైపు బిఎస్ఇలో మొత్తం 31.18 లక్షల జొమాటో షేర్లు రూ.2.33 కోట్లకు చేతులు మారాయి.



## 5 శాతం క్షీణించిన ఫైవ్‌స్టార్

**ముంబై, నవంబరు 21:** సోమవారం స్టాక్ మార్కెట్లో లిస్టయిన ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.474తో పోలిస్తే 5శాతం క్షీణితతో రూ.449.95 వద్ద స్టాక్ ఎక్చేంజీలో నమోదయ్యాయి. ఐపిఓ నిబంధనల ప్రకారం కనీసం రూ.14,694 ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు ఒక్కో లాట్‌పై రూ.745.55 నష్టం రావడం విశేషం. దక్షిణ భారత్‌లో ఫైవ్ స్టార్ బిజినెస్‌కు బలమైన నెట్‌వర్క్ ఉంది. ప్రధానంగా ఆస్తుల్ని తనఖా పెట్టుకొని ఇది రుణాలనుఅందిస్తుంటుంది. కన్స్యూమర్, వాహన రుణాలే లక్ష్యంగా ఈ సంస్థ 1984లో కార్యకలాపాల్ని ప్రారంభించింది. 2005లో చిన్న వ్యాపారాలకు రుణాలివ్వాలని నిర్ణయించింది. ముఖ్యంగా పట్టణ, సెమీ-అర్బన్ ప్రాంతాలపై ఇది దృష్టిసారించింది. కంపెనీ వ్యాపారంలో 85శాతం వాటా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఉంది. 8 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 150 జిల్లాల్లో 311 శాఖలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.